అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం 13-12-2024

సంపుటి : 10 సంచిక : 297 | Published from Karimnagar Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50



18 ఏండ్ల కుర్రాడు గుకేశ్ దొమ్మరాజు చదరంగంలో చరిత్ర సృష్టించాడు. 11 ఏండ్ల క్రితం భారత్ చేజారిన ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ కిరీటాన్ని తిరిగి స్వదేశానికి తీసుకొచ్చాడు. చెస్ మాంత్రికుడు, చైనా గ్రాండ్‌మాస్టర్ డింగ్ లిరెన్‌పై గుకేశ్ దొమ్మరాజు చారిత్రక విజయం సాధించాడు.

చదరంగ రారాజు గుకేశ్ దొమ్మరాజు

18 ఏండ్లకే వరల్డ్ చెస్ కిరీటం సొంతం

డింగ్ లిరెన్‌పై గుకేశ్ చారిత్రక విజయం

ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ 2025

వివరాలు 12లో

జమిలీకి క్యాబినెట్ ఆమోదం



ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు

రాజ్యాంగ విరుద్ధమంటున్న ప్రతిపక్షాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'ఒకే దేశం...ఒకే ఎన్నిక'కు సంబంధించిన ముసాయిదా బిల్లుకు కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపింది. గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గం సమావేశమైంది. ఈ ముసాయిదా బిల్లును ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఆ తరువాత సంబంధిత పార్లమెంటరీ కమిటీకి పంపే అవకాశం ఉంది. ఈ కమిటీ ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభల స్పీకర్లను ...11లో



ప్రార్థనా స్థలాలపై సర్వేలు ఆపండి

కొత్త వ్యాజ్యాలు స్వీకరించొద్దు

మధ్యంతర ఆదేశాలు వద్దు : దిగువ కోర్టులకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల యాజమాన్యం, హక్కులను సవాలు చేస్తూ దాఖలయ్యే పిటిషన్లను స్వీకరించవద్దని సుప్రీంకోర్టు గురువారం దేశంలోని న్యాయస్థానాలన్నింటినీ ఆదేశించింది. 'తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ కొత్తగా వ్యాజ్యాలు నమోదు చేయవద్దు. ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దు. ఇప్పటికే పెండింగులో ఉన్న పిటిషన్లకు సంబంధించి మధ్యంతర ఉత్తర్వులు లేదా తుది ఆదేశాలు ఇవ్వకూడదు. సర్వేలు జరపాల్సిందిగా ఆదేశించకూడదు' అని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ఆదేశాలు వారణాసిలోని జ్ఞానవాపి వివాదం, మధురలోని కృష్ణ జన్మభూమి వివాదం సహా పలు ప్రార్థనా స్థలాలకు కూడా ...11లో

రైతుకు బేడీలు

పోలీసుల తీరుపై సీఎం సీరియస్

సంగారెడ్డి సెంట్రల్ జైల్లో లగచర్ల అన్నదాతకు గుండెపోటు

గతంలోనే గాంధీలో వైద్య పరీక్షలు చేయించిన జైలు సిబ్బంది

ఇంటి వద్ద ఉన్నపుడే అనారోగ్యం

బేడీలతో ఆస్పత్రికి తరలించిన పోలీసులు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి, సంగారెడ్డి

ఫార్మా సిటీ భూ సేకరణ కోసం వెళ్లిన కలెక్టర్‌పై జరిగిన దాడి కేసులో అరెస్టయి సంగారెడ్డి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న లగచర్ల రైతుకు గుండెపోటు వచ్చింది. రైతు హీర్యా నాయక్ జైల్లో అనారోగ్యం పాలవడంతో వైద్య పరీక్షలు చేస్తుండగా గుండెపోటు వచ్చిందన్న విషయం గుర్తించారు. దాంతో జైలు సిబ్బంది బుధవారం రాత్రి హుటాహుటిన సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే మూడు రోజుల ముందే ఛాతీలో నొప్పిగా ఉందని చెప్పడంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లిన జైలు సిబ్బంది వైద్య పరీక్షలు చేయించి తీసుకువచ్చారు. మళ్లీ బుధవారం రాత్రి ఛాతీలో నొప్పి వస్తుందని చెప్పడంతో సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లడంతో వైద్యులు ...11లో

అంత అవసరమేంటీ!

కరుడుగట్టిన నేరస్తుని మాదిరి సంకెళ్లా...?

తక్షణమే విచారణ చేసి నివేదిక ఇవ్వండి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



రిమాండ్ ఖైదీ లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు గుండెపోటు వస్తే అతనికి ఖైదీకి వేసిన మాదిరిగా బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఈ విషయం మీడియాలో రావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఘటనపై అధికారుల ద్వారా సమాచారం తెలుసుకొని జైలు అధికారులపై సీరియస్ అయ్యారు. రిమాండ్ ఖైదీకి బేడీలు వేయాల్సిన అవసరం ఏముందని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. నిందితునికి గుండెపోటు వచ్చి చావు బతుకుల మధ్య ఉంటే కనీసం రైతు అని కూడా చూడకుండా, కరుడుగట్టిన నేరస్తుని మాదిరి సంకెళ్లు వేయడం పట్ల విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. జైలు సిబ్బంది తీరు పట్ల సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఘటనపై విచారణ జరిపి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని ఈ సందర్భంగా హెచ్చరించారు.

అన్యాయం

లగచర్ల దాడి కేసులో సంగారెడ్డి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతుకు ఛాతీనొప్పి వస్తే కనీస మానవత్వం లేకుండా బేడీలు వేసి తీసుకెళ్లడం దారుణం. రైతు హీర్యా నాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలి. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

- గొల్లపల్లి జయరాజు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

సీఎం క్రూర మనస్తత్వానికి నిదర్శనం

రైతులకు బేడీలు వేసిన ఘటనపై కేటీఆర్

హైకోర్టు సుమోటోగా స్వీకరించాలి 11లో..



దండకారణ్యంలో మళ్లీ పేలిన తూటా

అబూజ్‌మడ్‌లో 12 మంది మావోయిస్టుల మృతి

నారాయణపూర్-బీజాపూర్ జిల్లాల సరిహద్దులో ఘటన



నవతెలంగాణ-చర్ల

సరిహద్దు ఛత్తీస్‌గఢ్ అబూజ్‌మడ్ అడవుల్లో మళ్లీ తూటా పేలింది. అటు దంతేవాడ జిల్లా ఇటు బీజాపూర్ జిల్లా సరిహద్దులోని అబూజ్‌మడ్ దండకారణ్యం రేఖ వాయ గ్రామ సమీపంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు దంతేవాడ ఎస్పీ గౌరవరై తెలిపారు. అయితే 15న కేంద్రహోం శాఖమంత్రి అమిత్‌షా బస్తర్ పర్యటనకు ముందే ఈ కాల్పులు జరగటం చర్చనీయాంశంగా మారింది.

ఎస్పీ గురువారం మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున నారాయణపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో ఇంద్రావతి ఏరియా కమిటీకి చెందిన 40 నుంచి 50 మంది పెద్ద క్యాడర్ మావోయిస్టుల ఉనికి ఉన్నట్టు సమాచారం అందింది. దీంతో దంతెవాడ, నారాయణ పూర్, కొండగావ్, బస్తర్ జిల్లాలకు చెందిన సైనికులు, డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు అడవిని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరంగా ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 12మంది మావోయిస్టులు మృతి చెందినట్టు ఎస్పీ ధ్రువీకరించారు. కాంగ్రెస్ హయాంలో మరణించిన మావోయిస్టుల సంఖ్య కంటే, బీజేపీ ప్రభుత్వ హయాంలో కేవలం ఒక ఏడాదిలోనే 220 మంది మావోయిస్టులు హతమయ్యారు.

అమిత్‌షా పర్యటనకు ముందు ఎదురు కాల్పులు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా 15న బస్తర్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా భద్రతా బలగాలను దింపారు. అయితే మాడ్ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వేయి మందికి పైగా సైనికులను ఆపరేషన్ కోసం రప్పించారు. మావోయిస్టులు సమావేశమైన ప్రాంతాన్ని చుట్టుముట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురు కాల్పు లతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైందని స్థానికులు తెలిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం మంత్రి విజయ్ శర్మ మాట్లాడుతూ మావోయిస్టులను నియంత్రించే చర్యలు కొనసాగుతాయని చెప్పారు.



దేశాన్ని అమ్మనీయం

పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాల ఆందోళన

అదానీ ముడుపుల వ్యవహారంపై జేపీసీకి పట్టు

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రివిలేజ్ నోటీస్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

'దేశాన్ని అమ్మనీయం'(దేశ్ బిక్నే నహి దేంగే) అంటూ ప్రతిపక్ష పార్టీల ఎంపీల నినాదాలతో పార్లమెంట్ ఆవరణ దద్దరిల్లింది. అదానీ ముడుపుల వ్యవహారంపై చర్చకు పట్టుబడుతూ ఇండియా బ్లాక్ పార్టీలు గురువారం కూడా వినూత్నంగా ఆందోళన చేపట్టాయి. 'దేశ్ బిక్నే నహి దేంగే' అని హిందీలో ఒక్కో అక్షరంతో రాసి ఉన్న ఒక్కో ప్లకార్డు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. సభకు వెళ్లే ప్రధాన గేటు మకర ద్వారం, సంసద్ భవన్ (ఓల్డ్ పార్లమెంట్ భవనం) ముందు ప్రతిపక్ష ఎంపీలంతా మానవహారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడీ, అదానీకి వ్యతిరేకంగా నినాదాలు హోరెత్తించారు. ఈ ఆందోళనలో కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, శివసేన, డీఎంకే, ఎన్‌సీపీ, ఆప్, కేరళ కాంగ్రెస్, జేఎంఎం, ఐయూఎంఎల్ తదితర పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదానీ ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంట్ కమిటీ (జేపీసీ)తో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు సుముఖంగా లేని కేంద్ర ప్రభుత్వం, ప్రజల దృష్టి మరల్చేలా వ్యవహరిస్తోందని, ఉభయ సభలను ఉద్దేశపూర్వకంగానే వాయిదా వేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉభయ సభలు వాయిదా

పార్లమెంట్ ఉభయ సభలు గురువారంనాడూ వాయిదాల పర్వం తొక్కాయి. సభలు ప్రారంభమైన క్షణం నుంచి అధికార, ప్రతిపక్ష ఎంపీల ఆందోళనలతో గందరగోళం నెలకొంది. దీంతో లోక్‌సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తరువాత మరోసారి మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్టు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినాదాలతో సభ హోరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తరువాత, జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. కాంగ్రెస్ ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులున్నట్టు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని స్పీకర్ చైర్‌లో ఉన్న ...11లో


రహదారుల అభివృద్ధికి సహకరించండి

ట్రిబుల్ ఆర్‌కు సాంకేతిక, ఆర్థిక అనుమతులివ్వండి

హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ మంజూరు చేయండి

హైదరాబాద్-విజయవాడ ఆరు వరుసల విస్తరణకు డీపీఆర్ ఆమోదించండి :

జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి (159 కిలో మీటర్ల) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులను వెంటనే ఇవ్వాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి గురువారం రాత్రి సమావేశమయ్యారు. 2017లోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని 161 ఏఏ జాతీయ రహదారిగా ప్రకటించారని సీఎం గుర్తు చేశారు. ఇప్పటికే ఈ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని కేంద్ర మంత్రి దష్టికి తీసుకెళ్లారు. దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్‌తో అనుసంధానించే ఎన్‌హెచ్-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని తెలిపారు. అటవీ, పర్యావరణ శాఖ నిబంధనల ఫలితంగా ఆ మేరకు రహదారి అభివద్ధికి ఆటంకంగా ఉందని, కేవలం పగటి వేళలో మాత్రమే రాకపోకలు సాగించాల్సి వస్తోందని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, ఇందుకు 2024-25 బడ్జెట్లో నిధులు మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిని ఆరు వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ రహదారి విస్తరణ పనులు పూర్తయితే ప్రమాదాలకు అడ్డుకట్ట వేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన వారమవుతామని చెప్పారు. తెలంగాణలోని రెండో పెద్ద నగరమైన వరంగల్ దక్షిణ భాగం బైపాస్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని సీఎం కోరారు. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్‌ను అనుసంధానించే ఎన్‌హెచ్-63 (16) వరంగల్, హన్మకొండ నగరాల మధ్యగా వెళుతోందని ఈ రహదారిని నగరం వెలుపల నుంచి నాలుగు చోట్ల కలుపుతూ బైపాస్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పర్వత్ మాల ప్రాజెక్ట్‌లో యాదాద్రి ...12లో

అసెంబ్లీ సమావేశాల్లోనే వేతనాల పెంపు ప్రకటించాలి

24 రోజుల సమ్మె కాలం బకాయిలు చెల్లించాలి

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సునీత, జయలక్ష్మి

ధర్నాచౌక్‌లో అంగన్వాడీల భారీ ధర్నా

నవతెలంగాణ-ముషీరాబాద్

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ వేతనాలను రూ.18 వేలకు పెంచుతున్నట్టు శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.సునీత, జయలక్ష్మి అన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద అంగన్వాడీలు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. ఆరోగ్యలక్ష్మి మెనూ చార్జీలను పిల్లలకు రూ.1.15 పైసల నుంచి ...11లో



వికారాబాద్‌లో మాజీ మహిళా మంత్రుల అరెస్టు

ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థినుల పరామర్శకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు

చంగముల్ పీఎస్‌కు సబితాఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్

పోలీస్ స్టేషన్‌లోకి మీడియాను అనుమతించని పోలీసులు

నవాబుపేట పీఎస్‌కు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

అవసరమైతే మీడియాను కూడా అరెస్ట్ చేస్తారేమో..? ఎమ్మెల్యే సబిత

10లో..



ప్రపంచవ్యాప్తంగా 54 మంది జర్నలిస్టులు మృతి

ఈ ఏడాదిలో మరణాలపై రిపోర్టర్స్ విత్‌అవుట్ బోర్డర్స్ నివేదిక



పారిస్: ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాదిలో 54 మంది జర్నలిస్టులు తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు లేదా వారి వృత్తి కారణంగా మృతి చెందారు. వారిలో మూడో వంతు ఇజ్రాయిల్ సైన్యం చేత చంపబడ్డారని గురువారం రిపోర్టర్స్ విత్‌అవుట్ బోర్డర్స్ (ఆరెస్ఎఫ్) ప్రచురించిన వార్షిక నివేదికలో పేర్కొంది. పత్రికా స్వేచ్ఛ, ఎన్జీఓల సమాచారం ప్రకారం ఈ సంవత్సరంలో 18 మంది జర్నలిస్టుల మరణాలకు ఇజ్రాయిల్ సాయుధ దళాలు కారణమ ...11లో

కొట్టినందుకు చింతిస్తున్నా..

మీ ఇంట్లో ఎవరైనా దూరితే అంగీకరిస్తారా

ఆడియోలో నటుడు మోహన్ బాబు

జర్నలిస్టుపై దాడి ఘటనలో హత్యాయత్నం కేసు



నవతెలంగాణ-సిటీబ్యూరో/ బడంగ్‌పేట్

జర్నలిస్టును కొట్టిన మాట నిజమే.. కానీ ఏ సందర్భంలో కొట్టానో ఆలోచించాలని, అయినప్పటికీ అలా కొట్టినందుకు చింతిస్తున్నానని సినీ నటుడు మోహన్‌బాబు అన్నారు. గురువారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత ఆయన 11 నిమిషాల ఆడియో విడుదల చేశారు. అందులో ఆయన మాట్లాడుతూ.. "జర్నలిస్టును కొట్టాలని తాను దైవసాక్షిగా అనుకోలేదు. ఫ్యామిలీ విషయాల్లో ఇతరులు ఎవరైనా జోక్యం చేసుకోవచ్చా..? ఈ విషయాన్ని గురించి ప్రజలు, రాజకీయ ...10లో

పైపైకి గుడ్డు ధర

మధ్యాహ్న భోజనంలో గుడ్డు బంద్ !

- ప్రభుత్వమిచ్చేది రూ.5.. మార్కెట్లో ధర రూ.7
- ఏడు నెలలుగా బిల్లులు రాని పరిస్థితి
- నిరసనగా నార్కట్‌పల్లి మండలంలో గుడ్డు బంద్ చేసిన నిర్వాహకులు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేస్తూ, విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడంతోపాటు బడి బయట పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చేయడం మధ్యాహ్న భోజన పథకం లక్ష్యం. విద్యార్థులకు విద్యతోపాటు మధ్యాహ్నం నాణ్యమైన పౌష్టికాహార భోజనం అందించాలని ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించింది. అయితే, నానాటికీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆ భోజన ఖర్చుకు సంబంధించి మెనూ మాత్రం పెంచడం లేదు. మధ్యాహ్న భోజనంలో వారానికి మూడ్రోజులు విద్యార్థులకు గుడ్లు పెట్టాల్సి ఉంది. ప్రస్తుతం కూరగాయలు, గుడ్ల ధరలు పెద్దఎత్తున పెరిగాయి. గుడ్డు రూ.7కు చేరింది. ప్రభుత్వం గుడ్డుకు కట్టిచ్చేది మాత్రం రూ.5. అంటే, అదనంగా నిర్వాహకులపై రూ.2 భారం పడుతోంది. ఆ బిల్లు కూడా ఏడు నెలలుగా ఇవ్వకపోవడంతో భోజనంలో గుడ్డు బంద్ అయ్యింది.





ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 3143 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో లక్ష 76,659 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. నల్లగొండ జిల్లాలో మొత్తం 1483 పాఠశాలల్లో.. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 229, ప్రాథమికోన్నత పాఠశాలలు 126, ప్రాథమిక పాఠశాలలు 1128 ఉన్నాయి. 70 వేల 18 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. సూర్యా పేట జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 700, ప్రాథమికోన్నత పాఠశాలలు 81, ఉన్నత పాఠశాలలు 217 ఉన్నాయి. విద్యార్థులు 66,999 మంది ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం పాఠశాలలు 662 ఉండగా అందులో 39642 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ విద్యార్థులందరికీ వారానికి మూడ్రోజులు మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం కోసం గుడ్డును అందిస్తున్నారు.

పెరుగుతున్న గుడ్డు ధర

గుడ్డు ధర రోజు రోజుకూ పెరిగిపోతోంది. పౌల్ట్రీ ఫారమ్స్‌లో గుడ్డు రూ.6.50 పైసలు ఉండగా, బహిరంగ మార్కెట్లో రూ.7కు అమ్ముతున్నారు. ప్రతిరోజూ పౌల్ట్రీ ఫామ్స్‌లోనే రూ.10 నుంచి 20 పైసలు పెరుగుతోంది. మార్కెట్లో రిటైల్‌గా కిరణా షాపుల్లో రూ.8కి కూడా అమ్ముతున్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు వారానికి మూడుసార్లు గుడ్డు పెట్టేందుకు ప్రభుత్వం ఒక్కో గుడ్డుకు రూ.5 ఇస్తోంది. కానీ మార్కెట్లో గుడ్డు ధర రూ.7 నుంచి 8 రూపాయలుంది. దీంతో నిర్వాహకులు అదనంగా రెండ్రూపాయలు కలిపి గుడ్డు పెట్టాల్సి వస్తోంది.



ఏడు నెలలుగా ఆగిన బిల్లులు

కూరగాయల బిల్లుతోపాటు కోడిగుడ్ల బిల్లును ప్రభుత్వం ప్రత్యేకంగా అందిస్తోంది. అయితే, ఏడు మాసాలుగా మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు కోడిగుడ్ల బిల్లు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. మధ్యాహ్న కార్మికుల ఆర్థిక పరిస్థితి కూడా అంతంత మాత్రమే కావడంతో.. అప్పులు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం పెడుతున్నారు. కిరాణా షాపుల్లో ఉద్దెర ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే బిల్లు ఇవ్వకపోగా.. ప్రస్తుతం ధర కూడా భారీగా పెరగడంతో దాదాపు పది రోజులుగా నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో గుడ్డు బంద్ చేశారు.

బిల్లులు చెల్లించకపోతే.. ఎలా పెట్టాలి
బత్తిని సరిత, మధ్యాహ్న భోజన కార్మికురాలు

ప్రతి విద్యార్థికీ మధ్యాహ్న భోజనంలో వారానికి మూడుసార్లు గుడ్లను వడ్డించాల్సి ఉంది. ప్రభుత్వం మార్కెట్ ధర ప్రకారం గుడ్డు ధరను ఏజెన్సీలకు చెల్లించడం లేదు. ప్రభుత్వం ఇచ్చేదానికి అదనంగా ప్రతి విద్యార్థికీ రెండు రూపాయలు మధ్యాహ్న భోజన కార్మికులు భరించాల్సి వస్తోంది. నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 266 మంది విద్యార్థులు ఉన్నారు. వీరి కోసం ప్రభుత్వం చెల్లించే బిల్లుకు అదనంగా ప్రతి రోజూ 660 రూపాయలు మేము భరిస్తున్నాం. ఒకవైపు ప్రభుత్వం సకాలంలో బిల్లు చెల్లించకపోవడం, మరోవైపు రోజురోజుకూ పెరుగుతున్న గుడ్ల ధరతో అప్పుల పాలయ్యాం. దీంతో ప్రభుత్వానికి నిరసన తెలియజేసేందుకు పది రోజుల నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనంలో గుడ్డు పెట్టడం బంద్ చేశాం. ఇకనైనా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో, మార్కెట్ ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించాలి.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ

- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి హర్షం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సీఎం ప్రజావాణి ప్రత్యేక చొరవతో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం త్రి సభ్య కమిటీ ఏర్పాటు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్నచిన్న తప్పుల(స్టాప్‌లో బస్సు ఆపలేదు..సెల్‌ఫోన్ మాట్లాడటం)ను చూసి ఆర్టీసీ యాజమాన్యం వారిని సర్వీస్ నుంచి తొలగించడంపై కార్మికులు సీఎం ప్రజావాణి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వివరించగా..రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీని నియమించిందని తెలిపారు. ఆ కమిటీకి చైర్మెన్‌గా కార్మిక, ఉపాధి, శిక్షణ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్ కుమార్, మెంబర్ కన్వీనర్‌గా ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, సభ్యులుగా సెర్ప్ సీఈఓ దివ్య ఉంటారని తెలుపుతూ రాష్ట్ర రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. కమిటీ వేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఏసీబీ కస్టడీలో ఏఈఈ నిఖేశ్ కుమార్

- కోట్లాది రూపాయల అక్రమార్జనపై ఆరా

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కోట్లాది రూపాయల ఆదాయానికి మించి ఆర్జించిన నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నిఖేశ్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు గురువారం కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇటీవలనే ఆదాయానికి మించి ఆస్తుల కేసులో నిఖేశ్‌కుమార్ ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆ సమయంలో నిఖేశ్‌కుమార్ ఆస్తుల సోదాల్లో బయటపడ్డ స్థిర, చరాస్తుల విలువను 17 కోట్ల 76 లక్షల రూపాయలుగా చూపారు. అయితే, దీని ప్రస్తుత మార్కెట్ విలువ వందల కోట్ల రూపాయల్లో ఉంటుందని అధి కారులు అంచనా వేస్తున్నారు. అయితే, కోట్లాది రూపాయల అక్ర మాస్తులను నిఖేశ్ గడించిన తీరును బయటపెట్టడానికి గానూ అతన్ని తమ కస్టడీకి ఇవ్వాలంటూ ఏసీబీ కోర్టును దర్యాప్తు అధికారులు అర్జించారు. దీనిపై స్పందించిన కోర్టు నాలుగు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు చంచల్‌గూడ జైలు నుంచి నిఖేశ్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకుని బంజా రాహిల్స్‌లోని తమ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఏఈఈ హోదాలో వందల కోట్ల రూపా యలను ఏవిధంగా గడించారనే విషయంపై అధికారులు దృష్టిని సారించి ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా నిఖేశ్ అక్రమార్జన వెనుక నీటి ఓపారుదల శాఖకు చెందిన కొందరు ఉన్నతాధికారుల హస్తం కూడా ఉన్నట్టు, వారికి కూడా ఈ అక్రమార్జనలో భాగం ఉన్నట్టు ఏసీబీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు ఆ కోణంలో కూడా నిఖేశ్ కుమార్‌పై ప్రశ్నలు సంధిస్తున్నట్టు తెలుస్తున్నది.

అదానీ వ్యవహారంపై మోడీ సమాధానం చెప్పాలి

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-పెద్దపల్లి టౌన్

అదానీ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారపాయన సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానంద అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై అమెరికా చేసిన ఆరోపణలకు ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని, ఈ విషయమై కనీసం పార్లమెంటులో ప్రతిపక్షాలు చర్చకు పట్టుబట్టినా బీజేపీ ప్రభుత్వం దాటవేసే ధోరణి అవలంబిస్తోందని అన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ఈనెల 26 నుంచి రాష్ట్రంలో నిర్వహించనున్న సీపీఐ 100 సంవత్సరాల ఉత్సవాలను జిల్లా కేంద్రంతోపాటు మండలాలు, గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గోశిక మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు గౌతమ్ గోవర్ధన్, నాయకులు కె.కనకరాజ్, తాళ్లపల్లి మల్లయ్య, ఓదెమ్మ, చంద్రగిరి ఉదయకుమార్, ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మనస్ కుమార్, సూర్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రీతం పాల్గొన్నారు.

ఒకరికి బదులు మరొకరు రాసిన పరీక్ష

- ఇద్దరికీ కలిసి రూ.10,000 జరిమానా

నవతెలంగాణ-ఆర్మూర్

ఓపెన్ 10వ తరగతి పరీక్షల్లో ఒకరికి బదులు మరొకరు పరీక్ష రాయడంతో రూ.10వేలు జరిమానా విధించినట్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి.రామకృష్ణ గురువారం తీర్పునిచ్చారు. 2017 ఏప్రిల్ 17వ తేదీ టీఎస్ మోడల్ స్కూల్‌లో ఎండీ ఫయాజుద్దీన్‌కు బదులు ఎండీ ముమీత్ పరీక్ష రాస్తున్నట్టు డ్యూటీ సూపరింటెండెంట్‌కు తెలియగా.. ఎస్‌హెచ్‌వోకు ఫిర్యాదు చేశారు. ఆ పరీక్ష ప్రతులను ఓపెన్ స్కూల్ హైదరాబాద్ డైరెక్టర్‌కు సైతం పంపారు. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కేసు నమోదు కాగా విచారణలో భాగంగా ఇద్దరికీ జరిమానా విధించినట్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీర్పు వెల్లడించారు.

గంజాయి చాక్లెట్స్ విక్రయదారుని అరెస్ట్

- 4.957 చాక్లెట్ల పట్టివేత



నవతెలంగాణ-బోడుప్పల్

బీహార్ నుంచి గంజాయి చాక్లెట్లు తీసుకొచ్చి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్‌లో విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్టీఎఫ్ సీఐ సుభాష్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం.. బీహార్‌కు చెందిన పండరీ అక్కడి నుంచి గంజాయి చాక్లెట్‌లు తీసుకొచ్చాడు. వాటిని బోడుప్పల్ గౌతంనగర్‌లోని పలు కంపెనీల్లో పనిచేసే వారికి విక్రయిస్తున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు అతన్ని పట్టుకుని విచారించగా సుమారు 4,957 గంజాయి చాక్లెట్‌లు లభించాయి. బీహార్ నుంచి ఎవరికీ అనుమానం రాకుండా చాక్లెట్ల రూపంలో తీసుకొచ్చి ఇక్కడ విక్రయిస్తున్నట్టు ఒప్పుకున్నాడు. అనంతరం అతన్ని ఘటకేసర్ అబ్కారీ పోలీసులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు అఖిల్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ సుధాకర్, రవి, కిషన్‌రావు, సుధీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి డాన్ అంగూర్ బాయి అరెస్టు

- పది కేసుల్లో నిందితురాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధూల్‌పేట్‌లో గంజాయి డాన్‌గా పిలువబడుతున్న అంగూర్ బాయ్‌ని కార్వాన్ ప్రాంతంలో ఎస్టీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. గంజాయి అమ్మకాల్లో రూ. కోట్లకు పడగెత్తిన అంగూర్ బాయ్‌పై ధూల్‌పేట్‌లో 3, మంగల్‌హాట్‌లో 4, ఆసిఫ్‌నగర్, గౌరారం ఎక్సైజ్, పోలీస్ స్టేషన్లలో పది కేసుల్లో ముద్దయిగా ఉంది. ఎక్సైజ్, పోలీసులు ఎన్నిమార్లు నిఘా పెట్టిన అంగూర్ బాయ్ తప్పించుకొని తిరుగుతొంది. ఇప్పటికే 13 కేసుల్లో నిందితురాలుగా జైలుకు వెళ్లి వచ్చింది. ఆమె కుటుంబానికి చెందిన 15 మందిపై పదుల సంఖ్యలో కేసులున్నాయి. ధూల్‌పేట్‌లో గంజాయి హెూల్‌సేల్, రిటేల్ అమ్మకాల్లో ఆమె అరితేరారు. అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా అంగూర్ బాయ్‌ని అరెస్ట్ చేసిన ఎస్టీఎఫ్, ఎక్సైజ్ పోలీసులను ఆబ్కారి శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

రుణమాఫీ పూర్తి చేసే వరకూ పోరాడాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-తల్లాడ

రుణమాఫీ పూర్తి చేసే వరకు పోరాడాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ముందుగా సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ధర్నా అనంతరం కార్యాలయంలోని యూడీసీ స్టాలిన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతల రుణమాఫీలో 50 శాతం కూడా జిల్లాలో రైతుల రుణాలు మాఫీ చేయలేదన్నారు. జిల్లాలో లక్ష మంది రైతులకు పైగా రుణమాఫీ కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ ప్రక్రియ పూర్తైనట్టుగా ప్రకటన చేయడం హాస్యాస్పదమ న్నారు. ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అనుసంధానంతో జరిగిన తప్పులు, ఇంటి పేర్లు, రైతుల పేర్లు, ఆధార్ కార్డులో ఉన్న పేరు సరిపోల్చలేదని టెక్నికల్ సమస్యల పేరుతో వేలాది మంది రైతుల రుణమాఫీ చేయలేదని ఆరోపిం చారు. బ్యాంకులో రుణం పొందినప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం కలిగి, ప్రస్తుతం పట్టాదారు పాస్ పుస్తకం లేని రైతులకూ రుణమాఫీ చేయలేదని తెలిపారు.



రైతు మరణించి ఉంటే అలాంటి వారికి కూడా రుణమాఫీ వర్తించలేదన్నారు. రుణమాఫీలో సమస్యలకు బ్యాంక్ అధికారులు, వ్యవసాయ అధికారుల తప్పిదంగా ప్రభుత్వం వారిపై మోపి సమస్య నుంచి తప్పుకోవాలని చూస్తుందని ఆరోపించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి ఇంటి బాట పట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో వెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, నాయకులు శీలం పకీరమ్మ, పులి వెంకట నరసయ్య, కళ్యాణం కృష్ణయ్య, నల్లమోతు మోహన్‌రావు, మొన్నేపల్లి అర్జున్‌రావు, పులి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర క్యాబినెట్‌లో మాదిగలకు చోటు కల్పించాలి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ - బంజారా హిల్స్

రాష్ట్రంలో మంత్రివర్గంలో మాదిగలకు అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ సాక్షిగా ఈనెల 27న హైదరాబాద్ సచివాలయం దగ్గర ఉన్న అంబేద్కర్ భారీ విగ్రహం వద్ద వర్గీకరణను వ్యతిరేకిస్తున్న వారి సావు డప్పును మోగిస్తామన్నారు. ఎన్నో ఏండ్లుగా వివక్షను ఎదుర్కొంటున్న మాదిగ జాతికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మాట్లాడే పెద్ద దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు పదవులు ఇవ్వాలని కోరారు.

కళాకారులను గుర్తించి వారి సేవలను కొనియాడి కోటి రూపాయలు, 300 గజాలు ఇవ్వడంలో తమకేమీ అభ్యంతరం లేదన్నారు. అయితే, తెలంగాణ ఉద్యమంలో పాత్ర పోషించిన మాదిగలు ఎందరో ఉన్నారని.. తెలంగాణ అమరుల శిల్పాన్ని చెక్కిన యాదగిరి ఇంకా బయటే ఉన్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు.

పోరాటయోధుల రూపంలో తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలి

తెలంగాణ తల్లి విగ్రహం పోరాటయోధుల రూపంలో ఉండాలని మందకృష్ణ అన్నారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు మార్చుకుంటూ పోవడం అధికార దుర్వినియోగ మవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాగాయకులు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్‌వై.అశోక్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, కళాకారులు గిద్దె రాంనరసయ్య, నలిగంటి శరత్ చమర్, రామంచ భరత్, మల్లేపక అనిల్, గజ్జల అశోక్, డప్పు రమేష్, డప్పు రామస్వామి, మహాజన సురేష్, డప్పు స్వామి, కేశపాక రామచందర్ మాదిగ, బచ్చలకూర స్వామి మాదిగ, రామ్ చందర్ మాదిగ, పరమేష్ మాదిగ పాల్గొన్నారు.

ధరణి సేవలు తాత్కాలికంగా నిలిపివేత

- 16 నుంచి తిరిగి ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డేటాబేస్ వెర్షన్ అప్‌డేట్ కారణంగా ధరణి పోర్టల్ సేవలు తాత్కాలికంగా ఆగిపోయాయి. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి ఈ పోర్టల్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసింది. నాలుగు రోజుల అనంతరం ఈ నెల 16 నుంచి తిరిగి ధరణి ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రానున్నట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా. రీజనల్ ఆఫీసు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, టి19 టవర్స్, కర్బాల మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003. www.hindujahousingfinance.com

అనుబంధం-4-ఎ(రూల్ 8(6)కు నియమాలను చూడండి) ఇ-వేలం మరియు అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం-4-ఎ) (రూల్ 8(6))

[illegible]

[illegible]	24.11.2022	10.01.2025	15-05-2023	RS.56,95,239	15-01-2025
LAN - AP/WGL/KRNR/A000000013					

[illegible]

తేది: 12 డిసెంబర్, 2024, ప్రదేశం: కరీంనగర్

PUBLIC NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : HUZURABAD
S.O.P No. 04 Of 2024

Between:
Kazipeta Sathyanarayana & others .... Petitioner
AND
Kazipeta Nimisha & others .... Respondents

To,
1. Kazipeta Nimisha, D/o Late Phanindra, aged about 9 years, minor R/by her natural mother namely Sriperumbudur Ravali @ Kazipeta Ravali, Occ: Doctor, H-No. 2-4- 633/1, Ramnagar, Hanmakonda.
2. The Tahasildar, Huzurabad.
3. Bajaj Allianz life insurance company private Limited. Office at Bajaj Allianz house, Airport road, Yerawada, Pune-411006.
4. To whom so it may concern.

TO WHOMSOEVER IT MAY CONCERN

Whereas the above named petitioners have filed the above petition for issuance a succession certificate to the petitioners and the respondent No. 1 enabling them to get death benefits of Late Kazipeta Phanindra from the Bajaj Allianz life insurance private Limited company from under policy No. 0346129283 and that where as the notice to the respondent No. 4 is to be served through public notice.

Take notice that the above case stands posted on **20.12.2024** at 10.30 a.m. before the Hon'ble Senior Civil Judge Court, Huzurabad for your appearance and counter if any. In default of your appearance on the said date, at the said time, the matter will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-
Mukkera Rajamouly (Raju), Advocate - Huzurabad, 9440545576

IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY
O.S No.554 of 2007

Between:
R. Venugopal and others ....Petitioners/Plaintiff's No.391, 36,103,148,389
AND
1.Smt.K.Prabavathi, and other ...Respondents/Defendants 1 to 13
2.Allwyn Voltas Employees Co-operative Housing Society Rep. by its President & Secretary G.Lakshmi Narayana And E.Kameswar and others ...Respondents 14 to 457/ Plaintiffs No. 1 to 35, 37 to 102, 104 to 147, 149 to 388, 390, and 392 to 448

To,
Defendants 1 to 13 .
1.Smt.K.Prabavathi, W/o. Prabhakar Rao, Age 78 years, Occupation: Household, Plot No. 38, Monavikas Nagar,Bowenpally, Secunderabad.
2.Smt.D.Seetha, W/o.D.Sadanand Rao, Age 68 years, Occupation: Household, Plot No.38,Monavikas Nagar,Bowenpally, Secunderabad
3.Sri BalliBikshapathi, S/o. B.Sathaiah, Age 59yrs, Occupation: Agriculture, Plot No. 38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
4.Sri BalliPentaiah, S/o. B.Sathaiah, Age 57 years, Occupation: Agriculture, Plot No. 38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
5.Smt.V.Shusheela,W/o. V.Pochaiah Age 60yrs,Occupation :Household Plot No.38 Monavikas Nagar,Bowenpally, Secunderabad
6.Sri Ahmed Khan, S/o.Noor Khan Age80yrs,Occupation: Agriculture, Plot No.38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
7.Sri K.Madhava Reddy, S/o. K.Gal Reddy, Age 71yrs, Occupation: Business, R/o.Plot No.38, Parkview Enclave, Monavikas Nagar, Bowenpally, Secunderabad
8.Sri M.Krishna Raju, S/o. M.Narayana Raju, Age 66 years, Occupation:Agriculture,Plot No.38 Monavikas Nagar, Bowenpally, Secunderabad.
9.Smt.M.Varalakshmi, W/o. M.Krishanam Raju, Age 58 years, Occupation:Household Plot No.38 Monavikas Nagar, Bowenpally Secunderabad.
10.Sri P.V.Rama Raju, S/o. P.S.N.Raju, Age 56yrs, Occupation: Business,Plot No.38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
11.Sri P. Rama Krishana Raju, S/o.P.S.N. Raju, Age 52 years, Occupation:Agriculture Plot No.38, Monavikas Nagar, Bowenpally, Secunderabad.
12.M/s.K.M.R.Estates & Builders Pvt. Ltd., Office situated at Plot No.38, Parkview Enclave, Manovikas Nagar, Bowenpally, Secunderabad Rep by its Managing Director Sri.K.Madhava Reddy. S/o K. Gal Reddy
13.WINCON Housing Pvt. Ltd., Office situated at Plot No.38, Parkview Enclave, Manovikas Nagar, Bowenpally,Secunderabad Rep by its Managing Director Sri.K.Madhava Reddy.
....Defendant No.1 to 13

Please take notice that the Plaintiff, R.Venugopal and others has filed IA's to condon the delay and restoration of the suit in O.S. No. 554 of 2007 against you for Spesific Performance before the court mentioned above. You all are hereby called upon to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit and IA or who shall be accompanied by some person able to answer all questions on the 27thday of December, 2024 at 10-30 O' clocks in the forenoon to answer the claim, and further you are hereby called upon to file on that day counter of your defence and to produce on the said day all document in your possession or power upon which you base your defence.

TAKE notice that in default of your appearance on the day before mentioned the IA will be heard and determined in your absence.

C.P.VENU GOPAL
Advocate

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధిశాఖ

ఖమ్మం జిల్లా, సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, కల్లూరు పరిధిలో ఓ & ఎం పనులకు సంబంధించిన టెండర్ నోటీసు నెంబర్ 19/2024-25., తేది : 10.12.2024లో అంచనా విలువ మొత్తం రూ. 30,37,448.00 లకు టెండర్లు ఆహ్వానించడమైనది. టెండర్లు తేది : 12.12.2024 ఉ.11.00 గం.ల నుండి 21.12.2024 ఉ.11.00 గం.ల వరకు లభించును. గమనిక : మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ సైట్ www.tender.telangana.gov.in లో చూడగలరు.

సం./-జి. వాసంతి, ఎం.ఇ., ఎం.ఐ.ఇ., సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇరిగేషన్ సర్కిల్, కల్లూరు.

DIPR R.O.No.7802-PP/CL/ADVT/1/2024-25, Dt: 12-12-2024



లేబర్ కోడ్‌లు పెట్టుబడిదారుల కోసమే

రద్దు కోసం కార్మిక వర్గం పోరాడాలి
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్

సంగారెడ్డిలో సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా "లేబర్ కోడ్‌లు–కార్మిక వర్గ కర్తవ్యం"పై సెమినార్

నవతెలంగాణ–పటాన్ చెరు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు పెట్టుబడిదారుల కోసమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ అన్నారు. జనవరిలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను పురస్కరించుకొని గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలోని ఐలాభవన్‌లో "లేబర్ కోడ్‌లు– కార్మిక వర్గ కర్తవ్యం" అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాలన్నింటినీ రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం వెనుక కార్పొరేట్లు, పెట్టుబడిదారుల లాభాలు దాగున్నాయని, వాటిని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌ల వల్ల భవిష్యత్తులో కార్మికులు తమ హక్కులను కోల్పోతారని, పరిశ్రమలను ఎప్పుడైనా మూసుకోవచ్చని, కార్మికులను ఇష్టానుసారంగా తొలగించవచ్చని, కార్మిక హక్కులపై ఎటువంటి పర్యవేక్షణ చేసే అధికారులు, సిబ్బంది ఉండరని తెలిపారు. అలాగే పీఎఫ్, ఈఎస్ఐ, సంక్షేమ పథకాలు కూడా వర్తించవని విమర్శించారు. వీటివల్ల కార్మికవర్గం తీవ్రంగా నష్టపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రోజుకు రూ.174 ఉండాలని మోడీ ప్రతిపాదించారని, దీంతో కుటుంబ జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కార్మికులకు నష్టాన్ని చేకూర్చే లేబర్ కోడ్‌లను తిప్పికొడితేనే భవిష్యత్తు అని, దానికోసం కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రైతాంగ పోరాటం స్ఫూర్తితో కార్మికులూ లేబర్ కోడ్‌లపై ఉద్యమించాలని తెలిపారు. అనంతరం సీపీఐ(ఎం) మహాసభల ఆహ్వాన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, ఉపాధ్యక్షులు కె.రాజయ్య, సీపీఐ(ఎం) నాయకులు పాండురంగారెడ్డి మాట్లాడారు. ఈ సెమినార్‌లో సీపీఐ(ఎం) నాయకులు నాగేశ్వరరావు, శాంత కుమార్, అనంత రావు, వాజిద్ అలీ, సంతోష్ కుమార్ గౌడ్, శ్రీకాంత్, మనోహర్, మురళి, శేషగిరి, శ్రీధర్, తిరుపతి, హరినాథ్, సురేష్, రామకృష్ణ, రాఘవేంద్ర, మల్లేష్, బంగారు రాజు తదితరులు పాల్గొన్నారు.

టెట్ షెడ్యూల్ విడుదల చేయాలి

డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) రాతపరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వచ్చేనెల ఒకటి నుంచి 20 వరకు టెట్ పరీక్షలను నిర్వస్తామని నోటిఫికేషన్‌లో విద్యాశాఖ ప్రకటించిందని తెలిపారు. అందుకు తగ్గట్టుగా పేపర్–1, పేపర్–2 రాతపరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తిస్థాయి షెడ్యూల్‌ను విడుదల చేయాలని కోరారు. అభ్యర్థులకు పూర్తిగా సన్నద్ధం కావడానికి వీలవుతుందని పేర్కొన్నారు. టెట్ పరీక్షల నిర్వహణ సమయంలో ఇతర పరీక్షలు ఉంటే ఆ తేదీలను మినహాయించి షెడ్యూల్‌ను విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కేరళ, తమిళనాడు పరస్పర సహకారం

కేరళ సీఎం పినరయి విజయన్

తమిళనాడు, కేరళ రాష్ట్రాలు సహకార సమాఖ్య విధానానికి నిజమైన ఉదాహరణగా నిలుస్తున్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు. వైకోమ్ బీచ్‌లో గురువారం జరిగిన తంతై పెరియార్ మెమోరియల్, పెరియార్ లైబ్రరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విజయన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకారం అనేది మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ కొనసాగుతోందని అన్నారు. ఆర్థిక స్వయంప్రతిపత్తితో సహా రాష్ట్రాల హక్కులపై నిరంతరం ఆక్రమణలు జరుగుతున్న ఈ దశలో మిగతా రాష్ట్రాల మధ్య కూడా ఇలాంటి సహకారం విస్తరించాలని విజయన్ అన్నారు. వైకోమ్ సత్యాగ్రహంలో సరిహద్దులు దాటి సహజీవనం, సహకారాన్ని చూశాం. కేరళ, తమిళనాడులు ఆ సహజీవనాన్ని, సహకారాన్ని కొనసాగిస్తున్నాయని అన్నారు.



వైకోమ్ : వ్యక్తుల ఆత్మగౌరవం కోసం పెరియార్ నిలబడితే, రాష్ట్రాలు.. వారి ఆత్మగౌరవం కోసం నిలబడాలని కాలం కోరుతోంది. కాలం కోరుకునే విధంగా కేరళ, తమిళనాడులు పరస్పర సహకారాన్ని ముందుకు తీసుకుపోతాయనడంలో సందేహం లేదు అని ఆయన అన్నారు. పెరియార్ స్మారక పునరుద్ధరణలో కూడా అదే స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపిస్తుందని, రానున్న కాలంలో రెండు రాష్ట్రాలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

పెరియార్ అలియాస్ ఈవి రామస్వామి నాయక్కర్ భారతదేశమంతటా సంఘ సంస్కర్తలలో ముందంజలో ఉన్నారు. శ్రీ నారాయణుడిని కేరళీయులందరూ గురువుగా పిలుచుకున్నట్టే, ఈవీఆర్‌ని తమిళులందరూ గౌరవంగా పెరియార్ అని పిలుస్తారు. వైకోమ్ మహాదేవ దేవాలయం చుట్టుపక్కల ఉన్న మార్గాల్లో నడవడానికి అవర్ణ హక్కు కోసం జరిగిన సత్యాగ్రహంలో పెరియార్ కీలకపాత్ర పోషించారు. పెరియార్, ఇతర నాయకులు ఉద్యమ స్వేచ్ఛను నిరాకరించడాన్ని మలయాళీలకే కాదు, దేశ ప్రజల సమస్యగా భావించారు. ఏప్రిల్ 13, 1924న పెరియార్ వైకోమ్ సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. దాంతో వైకోంలో జనసముద్రం పోటెత్తింది. ట్రావెన్‌కోర్ పరిపాలన సూచనల మేరకు అతన్ని అరెస్టు చేసి ఆరుకుట్టి జైలులో ఉంచారు. విషయం తెలిసిన వెంటనే భార్య నాగమ్మ వైకోంకు వచ్చింది. మహిళల భాగస్వామ్యంతో సత్యాగ్రహం ప్రాముఖ్యతపై పెద్దఎత్తున ప్రచారం చేశారు. స్త్రీల వివాహ వయస్సును పెంచడం, భర్తను ఎంపిక చేసుకునేందుకు, విడాకులు తీసుకోవడానికి అనుమతించడం వంటివి పెరియార్ జోక్యంతో సాధించిన చారిత్రాత్మక విజయాలు. పెరియార్ యొక్క అన్ని నిశ్చితార్థాలలో నాగమ్మ సమానంగా పాల్గొనేవారు. ఆరుకుట్టి జైలు నుంచి విడుదలైన పెరియార్ మళ్లీ సత్యాగ్రహంలో చురుకుగా పాల్గొనడంతో ప్రభుత్వం ఆయనను బహిష్కరించింది. పెరియార్ ట్రావెన్‌కోర్ పాలకుల ఆజ్ఞను ఉల్లంఘించడంతో ఆయనను మళ్లీ జైలులో పెట్టారు. ఆ తర్వాత రాజు వర్ధంతి సందర్భంగా పెరియార్ ఇతర సత్యాగ్రహులు విడుదలయ్యారు. ఈ విధంగా వైకోమ్ సత్యాగ్రహానికి పెరియార్ నిస్వార్థ నాయకత్వాన్ని అందించారని విజయన్ వివరించారు.

పెరియార్ లైబ్రరీ జాతికి అంకితం

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం. స్టాలిన్ వైకోమ్ తంతై పెరియార్ మెమోరియల్. పెరియార్ లైబ్రరీని జాతికి అంకితం చేశారు. ఇరు రాష్ట్రాల మంత్రులతో సహా నాయకులు, సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైకోమ్ అవార్డు గ్రహీత కన్నడ రచయిత దేవనూర మహదేవన్ ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సత్కరించారు. ముఖ్య అతిథిగా ద్రవిడ కజక అధ్యక్షుడు కె.వీరమణి హాజర య్యారు. కేరళ, తమిళనాడు రాష్ట్రాల మంత్రులు, నాయకులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, వైకోమ్ సత్యాగ్రహ నాయకుడు తంతై పెరియార్ జ్ఞాపకార్థం తమిళనాడు ప్రభుత్వం వైకోంలోని తంతై పెరియార్ మెమోరియల్ లైబ్రరీని స్థాపించింది. వైకోమ్ సత్యాగ్రహ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా, గత ఏడాది వైకోమ్‌లో పర్యటించిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, వైకోమ్ నగరంలోని తంతై పెరియార్ మెమోరియల్, లైబ్రరీ పునరుద్ధ రణకు రూ.8.14 కోట్లు మంజూరు చేశారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం.. మనుధర్మాన్ని వ్యతిరేకిద్దాం

ఆహార భద్రత కల్పన నుంచి తప్పించుకోజూస్తున్న కేంద్రం

- కేరళ వామపక్ష ప్రభుత్వానికి అండగా నిలుద్దాం: అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్



రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..మనుధర్మాన్ని వ్యతిరేకిద్దామంటూ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య అధ్యక్షతన జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజ్యాంగం అమలుల్లోకొచ్చి 75 ఏండ్లు నిండిన సందర్భంగా రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనుధర్మాన్ని వ్యతిరేకిద్దాం నినాదంతో దేశవ్యాప్తంగా దళిత, గిరిజన వాడల్లో విస్తృతంగా సదస్సులు సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బీజేపీ కేంద్రంలో మూడోసారి అధికారంలోకొచ్చిన తర్వాత ఆహార భద్రత చట్టాన్ని, గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసే చర్యలను వేగవంతం చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆధార్ కార్డు లింక్ పేరుతో ఉపాధి జాబ్ కార్డులను ఏడు లక్షలు, తెల్ల రేషన్ కార్డులు ఐదు లక్షల 80 వేలు తొలగించారని చెప్పారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు, సామాజిక న్యాయం అమలకు ప్రమాదం ఏర్పడిందన్నారు. ప్రయివేట్ రంగంలోని ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్, షీస్ వర్కర్స్ వంటి రిక్రూట్ మెంట్‌లో రిజర్వేషన్ల అమలకు సిద్ధపడటం లేదని చెప్పారు. ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేస్తున్న వామపక్ష కేరళ ప్రభుత్వానికి ఆర్థిక సహకారాన్ని నిరాకరించడం ద్వారా దెబ్బతీయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. ఇది రాష్ట్రాల ఫెడరల్ హక్కులను హరించడమేనన్నారు. కేరళ వామపక్ష ప్రభుత్వ రాజ్యాంగ హక్కుల రక్షణ కోసం అండగా నిలబడడానికి దేశవ్యాప్తంగా సంఘీభావ కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ప్రసాద్, బొప్పని పద్మ, పొన్నం వెంకటేశ్వరరావు, అల్వాల వీరన్న, ములకలపల్లి రాములు, జగన్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు పెద్ది వెంకట్రాములు, రాళ్ల బండి శశిధర్, ఎం. ఆంజనేయులు, గోపాల్ సమ్మయ్య, సాంబశివ, లంక రాఘవులు, రమేష్ పాల్గొన్నారు.

29న కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణం

- జనవరి 19 నుంచి మార్చి 23 వరకు మల్లన్న జాతర
- ఆలయ అభివృద్ధి పనులు, ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ సమీక్ష

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణాన్ని ఈ నెల 29 వైభవంగా నిర్వహించాలని అధికారులకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. జనవరి 19 నుంచి మార్చి 23 వరకు(పదివారాలు) జాతర నిర్వహించనున్నట్టు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డిని స్వయంగా కలిసి కల్యాణానికి ఆహ్వానిస్తామని తెలిపారు. గురువారం సచివాలయం నుంచి దేవాదాయ, సిద్దిపేట అధికారులతో కొమురవెల్లి మల్లన్న దేవాలయ అభివృద్ధి పనులు, కల్యాణం, జాతరలకు జరుగుతున్న ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆమె వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రూ. 46 కోట్ల ఎస్డీఎఫ్, దేవాదాయ శాఖ నిధులతో జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులపై ఆరా తీశారు. దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్, ఆర్డీఓ, కొమురవెల్లి ఆలయ ఏఈఓ శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయాలని పోలీస్, విద్యుత్, వైద్యారోగ్యం, ఆర్టీసీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు. దేవాలయ అభివృద్ధి పనులు, అమ్మవార్లు బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మలకు కిరీటాల తయారీ పనులపై ఆరా తీశారు. దేవాలయంలో రోజువారీగా వాడే పూలను తదనంతరం పడేయకుండా అగర్ బత్తీలు తయారుచేసే సాంకేతికతను వాడుకుని దేవాలయ అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. చలువ పందిళ్లు, నడిచే మార్గాల్లో మ్యాట్లు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు బ్యాటరీ వాహనాలు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నిషేధించాలని ఆదేశించారు. ప్రసాదం తయారీలో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. జాతర సమయంలో ఒగ్గుకథ, ఇతర జానపద కళారూపాలను ప్రదర్శించేలా సాంస్కృతిక శాఖకు ఆదేశాలివ్వాలని కలెక్టర్‌కు సూచించారు



కనీస వేతనాల సలహా మండలిలో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

కనీస వేతనాల సలహా మండలిలో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీఐటీయూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. అందులో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీకే ప్రాతినిధ్యం కల్పించడాన్ని తప్పుబట్టింది. గురువారం ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మిక సంఘాల తరపున ఐదుగురు, యాజమాన్యాల తరుపున ఐదుగురు, ఇద్దరు స్వతంత్రులతో కార్మిక శాఖ కమిటీ వేసిందనీ, ఆ బోర్డులో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీలకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించడం సరిగాదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్‌మెంట్స్‌లో కనీస వేతనాల సవరణ కోసం సీఐటీయూ పోరాటం చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడు దఫాలుగా వేసిన సలహామండలిలో సీఐటీయూ ప్రాతి నిధ్యం ఉండేదని తెలిపారు. కనీస వేతనాల సమస్య పట్ల గత ప్రభుత్వమైనా, ప్రస్తుత ప్రభుత్వమైనా యాజ మాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని విమర్శిం చారు. అందులో భాగంగానే కనీస వేతనాల సలహా మండ లిలో సీఐటీయూకి ప్రాతినిధ్యం లేకుండా చేసిందని పేర్కొ న్నారు. కార్మికుల సమస్యలపై నికరంగా పోరాడుతున్న వారిని ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం శోచనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పున:పరిశీలించి అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు.

అవినీతి చెడ

గత సంవత్సరపు అవినీతి సూచికలో మన దేశం ఏకంగా 17 స్థానాలు కోల్పోయింది. దేశాన్ని, రాష్ట్రాలను పాలించిన ప్రతి పార్టీ తాను అవినీతిని చాలా వరకూ నిర్మూలించానని గొప్పలు చెప్పుకుంటుంది. అయితే అవినీతి సూచికలో భారత్ ర్యాంక్ భారీగా పతనమవడాన్ని గమనిస్తే అనేక ప్రశ్నలు ఉదయిస్తాయి. అవినీతికి వ్యతిరేకంగా దేశంలో 2012లో ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు అదే ప్రధానాంశంగా నిలిచింది. పరిపాలనలో పెచ్చరిల్లిన అవినీతి జాడ్యంపై చర్చోపచర్చలు సాగాయి. మరి గడచిన పుష్కర కాలంలో దేశంలో అవినీతి తగ్గిపోయిందా అంటే లేదనే చెప్పాల్సి ఉంటుంది. పొరుగు దేశాలైన చైనా, భూటాన్, సింగపూర్, మలేసియా ఈ సమస్యను ఎదుర్కోవడంలో మంచి విజయాలు సాధిస్తే మనం ఎందుకు విఫలమవుతున్నాము?

దిగజారుతున్న భారత్ పరిస్థితి | పొరుగు దేశాల కంటే దారుణం

అరికట్టడంలో వైఫల్యం



భారత్‌లో అవినీతిపై గత సంవత్సరం టీఐ సంస్థ ఓ అధ్యయనం నిర్వహించింది. ఇందుగలడందు లేడన్నట్లు దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలు...పోలీస్, రెవెన్యూ,దిగువ స్థాయిలోని న్యాయ వ్యవస్థ, విద్య, ఇంజినీరింగ్... ఇలా అన్ని శాఖలూ అవినీతి నిలయాలుగా మారాయని టీఐ స్పష్టం చేసింది. దేశంలో ఆర్థిక వ్యవస్థ విస్తరించ బడుతుంటే జాతీయ రహదారులు, విద్యుత్ ప్లాంట్లు, విమానాశ్రయాల ఆధునీకరణ, కొత్త ఓడరేవులు, భారీ గృహనిర్మాణ పథకాలు, పట్టణీకరణ ప్రాజెక్టులు...ఇలా అనేక మౌలిక సదుపాయాలు చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. అయితే ఈ ప్రాజెక్టులలో భారీగా అవినీతి చోటుచేసుకుంటోంది.

ఏ దేశ చరిత్ర చూసినా...

న్యూఢిల్లీ : సంపన్న దేశాలతో పాటు వర్ధమాన దేశాలు కూడా అవినీతి సమస్యను ఎదుర్కొంటూనే ఉన్నాయి. అమెరికాలోని పలు రైల్‌రోడ్డు ప్రాజెక్టుల్లో అవినీతి చోటుచేసుకుంది. నిషిద్ధ కాలంలో అమెరికా పోలీసు వ్యవస్థకు అవినీతి చెద పట్టింది. 1970వ దశకంలో హాంగ్‌కాంగ్‌లో 'టీ మనీ' ముడుపుల వ్యవస్థ ఉండేది. సొమ్ము ముట్టజెబితేనే ప్రాథమిక సేవలు అందుబాటులోకి వచ్చేవి. టెలిఫోన్లను ఒక చోటు నుండి మరో చోటికి మార్చడంతో మొదలుకొని అగ్నిప్రమాదం జరిగినప్పుడు సిబ్బంది రావడం వరకూ... ప్రతి సేవకూ అధికారులకు ఆమ్యామ్యాలు సమర్పించాల్సిందే. ఇక జపాన్‌లో లాక్‌హెడ్ విమాన కాంట్రాక్టులు పొందేందుకు భారీగా డబ్బు ముట్టజెప్పారు. ఈ కుంభకోణం అప్పటి ప్రధాని కాకీ తనాకా అరెస్టుకు దారితీసింది. ఆయన నాలుగు సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. జర్మనీ రక్షణ మంత్రి పైన, నెదర్లాండ్స్ రాకుమారుడి పైన వచ్చిన అవినీతి ఆరోపణలు వారి రాజకీయ జీవితాన్ని బాగా దెబ్బతీశాయి. అప్పటి నుండి చాలా దేశాలు రక్షణ చర్యలు చేపట్టి తమ సమాజాలకు అవినీతి చీడ అంటకుండా జాగ్రత్త పడ్డాయి.

దిగజారుడే

వివిధ దేశాల్లో అవినీతి ఏ మేరకు ఉన్నదనే విషయాన్ని గుర్తించేందుకు ప్రామాణికమైన పద్ధతి అంటూ ఏదీ లేదు. అయితే ప్రపంచంలో ప్రధానంగా రెండు సంస్థలు అవినీతిపై సమాచారాన్ని ప్రచురిస్తున్నాయి. అవే ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ (టీఐ), ప్రపంచబ్యాంక్. ప్రపంచబ్యాంక్ తన పరిపాలనా సూచికలో భాగంగా అవినీతి సమాచారాన్ని అందిస్తోంది. 2023లో అవినీతి సూచికలో భారత్ స్థానం 93 (మొత్తం దేశాలు 180). 2018లో ఈ ర్యాంక్ 85గా ఉండేది. 2016లో మన దేశం 79వ ర్యాంకులో ఉంది. అంటే ప్రతి సంవత్సరం అవినీతిలో భారత్ ర్యాంక్ దిగజారుతోందే తప్ప మెరుగుపడుతోంది లేదు. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమిటంటే గత కొన్ని సంవత్సరాల కాలంలో దేశంలో అవినీతి పెరగడమో లేదా ఇతర దేశాలు తమ పరిస్థితిని మెరుగుపరచుకోవడమో జరిగింది.

వైఫల్యానికి కారణమేమిటి?

అవినీతిని అరికట్టడంలో భారత్ ఎందుకు విఫలమవుతోంది? ఎన్నికలు వచ్చాయంటే రాజకీయ పార్టీలు కోట్లాది రూపాయలు ఖర్చు పెడతాయి. రాజకీయ పార్టీలకు ప్రైవేటు రంగం విరాళాలు అందిస్తుంది. ఇక్కడే క్విడ్ ప్రోకో మొదలవుతుంది. తమకు భారీగా విరాళాలు ముట్టజెప్పే కంపెనీలు, సంస్థలకు పాలకులు వివిధ కాంట్రాక్టులు కట్టబెడుతుంటారు. సెంటర్ ఆఫ్ మీడియా స్టడీస్ అంచనా ప్రకారం 2019 లోక్‌సభ ఎన్నికల్లో వివిధ పార్టీలు కలిసి రూ.50,000 కోట్లు ఖర్చు చేశాయి. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ఈ వ్యయం లక్ష కోట్లకు చేరిందని అంచనా. ఇదంతా రాజకీయ నాయకులు సంపాదించిన అవినీతి సొమ్మే. సామాన్యులు తమ అవసరాల కోసం అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి లంచాలు, చిన్న చిన్న బహుమతులు సమర్పించుకోవడం సర్వసాధారణమై పోయింది. ఈ జాబితాలో ఏసీలు, మొబైల్స్ వంటి ఎలక్ట్రానిక్ వినియోగ వస్తువులు ఉంటున్నాయి. బడా బాబులు కాంట్రాక్టులు పొందేందుకు అధికార గణానికి భారీగానే సొమ్ము ముట్టజెబుతుంటారు. అందుకే అధికారుల దృష్టంతా కాంట్రాక్టులు, ప్రాజెక్టుల పైనే ఉంటుంది. పెద్ద ఎత్తున లంచాలు అందుకునే అవకాశం వాటిలోనే ఉంటుంది మరి. పైగా పట్టుబడే అవకాశాలు పెద్దగా ఉండవు. అభివృద్ధికి ప్రైవేటు పెట్టుబడులు అవసరమే. అయితే ఈ తరహా పెట్టుబడులు అవినీతిని ప్రోత్సహిస్తాయి. ఈ పరిణామాలన్నీ అవినీతిని పెంచి పోషిస్తున్నాయి.

ఫలితమివ్వని ఉద్యమం

అవినీతిని అదుపు చేయడంలో వైఫల్యం చెందడం మరో కోణం నుండి కూడా ఆందోళన కలిగిస్తోంది. 2012–13లో అవినీతిపై పెద్ద ఎత్తున ఉద్యమం జరిగింది. ప్రజా బాహుళ్యం కలిగిన శక్తివంతులైన నేతలు అందులో భాగస్వాములయ్యారు. రాజకీయాలలో సమూల మార్పులు చేపట్టాల్సిన అవసరాన్ని ప్రజలకు నొక్కి చెప్పారు. అవినీతి కేసుల విచారణ కోసం లోకాయుక్తతో పాటు లోక్‌పాల్ తరహా వ్యవస్థ ఉండాలన్న చర్చ జరిగింది. అయితే అది కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కర్నాటకలో మినహా మరెక్కడా లోకాయుక్త లేదు.



కాటేస్తున్న వాయు కాలుష్యం

ఏటా 15 లక్షల మంది బలి

న్యూఢిల్లీ : వాయు కాలుష్యం... ప్రజానీకాన్ని ఊపిరాడకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఏటా లక్షలాది మంది ప్రాణాలను హరిస్తోంది. మరెంత మందినో ఆస్పత్రుల పాలు చేస్తోంది. 2009–2019 మధ్య కాలంలో ఏటా పదిహేను లక్షల మందిని వాయు కాలుష్యం కాటేసిందని లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్ జరిపిన అధ్యయనం తెలిపింది. హర్యానాలోని అశోకా యూనివర్సిటీ, న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ పరిశోధకులు ఈ అధ్యయనంలో భాగస్వాములయ్యారు. దేశంలోని మొత్తం 140 కోట్ల జనాభా అత్యంత ప్రమాదకరమైన పీఎం2.5 కాలుష్య స్థాయి కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని వారు స్పష్టం చేశారు. ఈ స్థాయిలో ఉన్న గాలిని పీలిస్తే తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. గుండె జబ్బులు, ఆస్తమా, తక్కువ బరువుతో జన్మించడం వంటి ఇబ్బందులు కలుగుతాయి. కంటిచూపు కూడా దెబ్బతినవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన కాలుష్య స్థాయి కంటే ఇది అధికం.

దేశ జనాభాలో సుమారు 82 శాతం మంది వార్షిక సగటు పీఎం2.5 స్థాయిలు కలిగిన ప్రాంతాలలోనే నివసిస్తున్నారని, ఇది ఇండియన్ నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ (క్యూబిక్ మీటరుకు 40 మైక్రాన్లు) చేసిన సిఫార్సు కంటే ఎక్కువని పరిశోధక బృందం తెలిపింది. క్యూబిక్ మీటరుకు పది మైక్రాన్ల పీఎం2.5 కాలుష్యంలో వార్షిక పెరుగుదల ఉన్నట్లయితే ఏటా మృత్యువాత పడే వారి సంఖ్య 8.6 శాతం పెరుగుతుందని కూడా పరిశోధకులు చెప్పారు.

కాలుష్యం కారణంగా దీర్ఘకాల ఇబ్బందులు తప్పవు : పరిశోధక బృందం

వాయు కాలుష్యం కారణంగా దీర్ఘ కాల ఇబ్బందులు తప్పవని, దేశంలో సంభవిస్తున్న మరణాలు భయాందోళనలు కలిగిస్తున్నాయని పరిశోధక బృందం తెలిపింది. దేశంలోని అనేక ప్రాంతాలలో ప్రజలు పీఎం2.5 కాలుష్యానికి గురవుతున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో అత్యల్ప వార్షిక స్థాయి (2019లో క్యూబిక్ మీటరుకు 11.2 మైక్రాన్లు), అత్యధిక వార్షిక స్థాయి (2016లో ఉత్తం ప్రదేశ్‌లోని ఘజియా బాద్‌లోనూ, రాజధాని న్యూఢిల్లీలోనూ క్యూబిక్ మీటరుకు 119 మైక్రాన్లు) నమోదైందని పరిశోధకులు వివరించారు.

నవతెలంగాణ

మనిషిని నిజమైన మనిషిగా
రూపుదిద్దేదే విద్య - స్వామి వివేకానంద

శుక్రవారం 13 డిసెంబరు 2024
www.navatelangana.com

సిరియాలో అనిశ్చితి!



డిసెంబరు ఎనిమిదో తేదీన అధ్యక్షుడు అసాద్ పదవి నుంచి తప్పుకొని రష్యాలో ఆశ్రయం పొందటం, టర్కీ మద్దతు ఉన్న హయత్ తహ్రరిర్ అల్ షామ్(హెచ్‌టిఎస్) సాయుధ బృందం అధికారాన్ని చేపట్టడంతో దశాబ్దాలుగా అంతర్యుద్ధంలో ఉన్న సిరియాలో మరో అధ్యాయం మొదలైంది.ఇప్పటికే చింపిన విస్తరిలా తలా ఒక ప్రాంతాన్ని అదుపులో ఉంచుకున్న శక్తుల పాత్ర ఏమిటో స్పష్టంగాక ముందే ఇజ్రాయిల్ మరోసారి దాడులకు తెగబడింది. అక్కడ అసలేం జరుగుతోందో వివరాలు బయటి ప్రపంచానికి తెలియటం లేదు. రకరకాల వ్యాఖ్యానాలు, వార్తలు వెలువడుతూ గందరగోళంలోకి నెడుతు న్నాయి. పొంతన లేని ఈ సమాచారంలో ఏది నిజమో, ఏది కాదో వెంటనే నిర్ధారించటం కష్టం. కొత్తగా ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వాన్ని నాలుగు రోజులు గడిచిన తరువాత కూడా ఏ దేశమూ గుర్తించ లేదు. పశ్చిమాసియా, మధ్య ప్రాచ్యంలో భాగమైన సిరియాతో సరిహద్దులు కలిగి ఉన్న టర్కీ, ఆర్మీనియా, ఇరాన్, ఇరాక్, సిరియాలలో కర్దులు అనే తెగ నివసించే ప్రాంతాలతో కలిపి మధ్యలో కర్దిస్తాన్ ఏర్పాటు చేయాలన్నది అమెరికా దీర్ఘకాలిక ఎత్తుగడ. దాన్ని కేంద్రంగా చేసుకొని ఆ ప్రాంతం మీద పూర్తి అదుపు కలిగి ఉండాలని చూస్తున్నది. కర్దుల ప్రాంతాలలో కొన్ని న్యాయమైన సమస్యలున్న మాట నిజం. వాటికి స్వయంపాలిత ప్రాంతాల ఏర్పాటుతో సహా ఆయా దేశాల పరిధిలో పరిష్కారం చూడాలన్నది ఒక అభిప్రాయం. ఎట్టి పరిస్థితుల్లో ప్రత్యేక దేశ ఏర్పాటు కాకూడదని ఆయా దేశాలు, ఏది ఏమైనా తమకు ఒక మాతృభూమి ఉండాలని కర్దులు దశాబ్దాల తరబడి సాయుధ పోరాటం చేస్తున్నారు, అణచివేతకు గురవుతున్నారు.

సిరియాలో తన పథకాన్ని అమలుచేసేందుకు కర్దులతో పాటు ఐఎస్, ఆల్‌ఖైదా వంటి తీవ్రవాద సంస్థలను అమెరికా ప్రోత్సహిస్తున్నది, వందల కోట్ల డాలర్లు, ఆయుధాలను కుమ్మరిస్తున్నది. ఆక్రమంలోనే సిరియాలో చమురు, గ్యాస్ నిల్వలు, పంటలు పండే ప్రాంతాలను ఫ్రీ సిరియన్ ఆర్మీ సాయుధుల పేరుతో అమెరికా ఆక్రమించటమే గాక అక్కడ మిలిటరీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసింది. తాజాగా అధికారంలోకి వచ్చిన హెటిఎస్ సాయుధులు టర్కీ మద్దతుతో ఎప్పటి నుంచో కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకున్నారు. మరోవైపు గోలన్ గుట్టల ప్రాంతాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించుకుంది. ఇటీవలి వరకు అధికారంలో ఉన్న అసద్ ప్రభుత్వ మిలిటరీ, మద్దతు ఇచ్చే సాయుధ బృందాల ఆధీనంలో రాజధాని డెమాస్కస్, తదితర ప్రాంతాలు ఉన్నాయి. అసద్‌కు రష్యా, ఇరాన్ దేశాలతో పాటు హిజబుల్లా సాయుధ సంస్థ మద్దతు ఉన్న సంగతి తెలిసిందే. హెచ్‌టిఎస్‌ను ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది, దాని నేత జొలానీని గతంలో అరెస్టు చేసి జైల్లో పెట్టింది. అతను గతంలో ఆల్‌ఖైదాలో ఉన్నమాట ఎంత నిజమో తరువాత దానితో విబేధించింది కూడా అంతే నిజం. అనేక ఛాందసవాద బృందాలను అంతమొందించినట్లు కూడా చెబుతారు. అమెరికా మద్దతు ఉన్న కర్దు తిరుగుబాటుదార్లు, ఐఎస్ తీవ్రవాదులను టర్కీ వ్యతిరేకిస్తున్నది. సిరియాలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు ప్రకటన తప్ప ఇంకా అది కుదురుకోలేదు. ఇప్పటి వరకు అసద్ ప్రభుత్వాన్ని కూలదోయాలనే ఏకైక అజెండాతో పని చేసిన సంస్థలు ఇప్పుడు అధికారం కోసం కుమ్ములాడు కుంటాయా? పాలన సజావుగా సాగేందుకు అవకాశమిస్తాయా అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న. లిబియాలో తమను వ్యతిరేకించిన గడాఫీ సర్కార్‌ను కూలదోసేందుకు నాటో కూటమి అనేక సంస్థలను ప్రోత్సహించింది. ఇప్పుడవి తమలో తాము కుమ్ములాడు కుంటున్నాయి. సిరియాలో కూడా అదే జరుగుతుందా ?

అసద్ రాజీనామా చేసి ప్రవాసం వెళ్లటం వెనుక ఒక అవగాహన ఉందంటూ కొందరు చెబుతున్నారు. ఆ కారణంగానే మిలిటరీ ఎలాంటి ప్రతిఘటన లేకుండా రాజధాని డమాస్కస్‌ను స్వాధీనం చేసుకొనేందుకు వీలు కల్పించిందని అంటున్నారు. తాము మద్దతిస్తున్న సాయుధ సంస్థలకు సిరియాను స్వాధీనం చేసుకొనే సత్తాలేనందున అమెరికా కూడా చూసీచూడనట్లు ఉందనేది మరొక అభిప్రాయం. అయితే అదే వాస్తవమైతే తాజాగా సిరియా మీద వందలాది వైమానిక దాడులు జరుపుతున్న ఇజ్రాయిల్ చర్య వెనుక అమెరికా హస్తం లేకుండా ఉంటుందా? సిరియాలో విజయం సాధించింది టర్కీ అని, రానున్న రోజుల్లో దాని పలుకుబడి అక్కడ కొనసాగుతుందంటు న్నారు. ఈ పరిణామాన్ని అమెరికా అంగీకరిస్తుందా ? టర్కీతో రష్యాకు కొన్ని సమస్యలున్నప్పటికీ అమెరికా ఆంక్షలను ధిక్కరించి ఎస్ 400 క్షిపణి రక్షణ వ్యవస్థలను టర్కీ కొనుగోలు చేసింది.ఇప్పటి వరకు సిరియా ద్వారా హిజబుల్లా మిలిటెంట్లకు ఇరాన్ అందిస్తున్న ఆయుధసాయం కొనసాగుతుందా? వీటన్నింటినీ చూసినపుడు రానున్న రోజుల్లో సిరియాలో ఏం జరగనుందన్నది పెద్ద ప్రశ్న.

సంపాదకీయం

> సిరియాలో తన పథకాన్ని అమలుచేసేందుకు కర్దులతో పాటు ఐఎస్, ఆల్‌ఖైదా వంటి తీవ్రవాద సంస్థలను అమెరికా ప్రోత్సహిస్తున్నది, వందల కోట్ల డాలర్లు, ఆయుధాలను కుమ్మరిస్తున్నది. ఆక్రమంలోనే సిరియాలో చమురు, గ్యాస్ నిల్వలు, పంటలు పండే ప్రాంతాలను ఫ్రీ సిరియన్ ఆర్మీ సాయుధుల పేరుతో అమెరికా ఆక్రమించటమే గాక అక్కడ మిలిటరీ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసింది. తాజాగా అధికారంలోకి వచ్చిన హెటిఎస్ సాయుధులు టర్కీ మద్దతుతో ఎప్పటి నుంచో కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకున్నారు.


సీఎం గారూ.. ఆ ఉద్యోగుల్ని ఆదుకోండి...

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలోని వివిధ విభాగాల్లో గత పదిహేనేండ్లుగా సుమారు ఇరవైవేల మంది వివిధ హోదాల్లో పని చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబాన్ని కూడా పోషించుకోలేక పస్తులుంటున్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనమివ్వాలని ఎన్ని వినతిపత్రాలిచ్చినా గత సర్కార్ పట్టించుకోలేదు. అప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పీసీసీ అధ్యక్షుడు, రేవంత్‌రెడ్డి 'మేం అధికారంలో వచ్చాక మీ సమస్యలు పరిష్కరిస్తాం' అని హామీనిచ్చారు. కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయింది. కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నది. కానీ ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల బతుకుల్లో మాత్రం వెలుగులు నింపడం లేదు. అందుకే వారు ఆవేదనతో మళ్లీ పోరుబాట పట్టారు. క్లస్టర్ రిసోర్స్, యం.ఐ.యస్ కో ఆర్డినేటర్‌లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఐ.ఈ.ఆర్. పిలు, జిల్లా స్థాయిలో ఏ.పి.ఓలు సిస్టమ్ అనలిస్టులు, టెక్నికల్ పర్సన్లు, డి.ల్.ఎం.టి మెసెంజర్లు, పాఠశాల స్థాయిలో ఆర్ట్, క్రాఫ్ట్, వర్క్ ఎడ్యుకేషన్ పార్టు టైం ఇన్‌స్ట్రక్టర్, కేజీబీవీ యు.ఆర్.ఎస్‌లలో స్పెషల్ ఆఫీసర్, సి.ఆర్.టి లు, స్కావెంజర్స్ మెసెంజర్‌లు ఎంతోకాలంగా ప్రభుత్వానికి వారి హోదాలతో నిమిత్తం లేకుండా అన్ని పనులు చేసుకుంటూ వస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు సీఆర్పీలను స్కూల్ అసిస్టెంట్లకు సమానమైన విద్యార్హతతో నియమించారు. డిగ్రీ , బిఈడి, బిటెక్, పూర్తిచేసిన వారు సీఆర్పీలుగా విధుల్లో వున్నారు. వీరికి నెలకు వేతనం రూ.19,350 మాత్రమే. అదే విధంగా కేజీబీవీ, యంఆర్సీలో టీచింగ్, నాన్ టీచింగ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంఐఎస్ సమన్వయకర్తలు ఐఆర్పీలు, ఎంఆర్సీ మెసెంజర్లకు తదితరులు కూడా పనిచేస్తున్నారు. వీరిలో యం.ఐ.యస్ కో ఆర్డినేటర్‌ది సూపరింటెండెంట్ హోదాతో సమానం. వీరంతా తక్కువ వేతనాలతో ప్రభుత్వానికి ఎక్కువ సేవలంది స్తున్నారు. వీరు కూడా తమను క్రమబద్ధీకరిం చాలని ఎంతోకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యా శాఖ నిర్వహించే పనులతో పాటు ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాలకు కూడా వీరు సేవలందిస్తున్నారు. కొంత మందిని స్పెషలాఫీసర్లుగా నియమించారు. వీరు టీచర్లకు మండల విద్యా వనరుల కేంద్రానికి, జిల్లా విద్యాధికారి కార్యాలయానికి సమాచారం చేరవేస్తారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ఆధీనంలో వీరు పని చేస్తున్నారు.

అన్ని జిల్లాల్లో వీరు క్లస్టర్ పరిధిలోని విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని నమోదు చేసి అధికారులకు నివేదికలు అందజేయడం, ప్రతిరోజు ఒక పాఠశాలను సందర్శించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉపాధ్యాయుల విద్యార్థులు హాజరుతో పాటు మధ్యాహ్న భోజన వివరాలను పరిశీలించడం ప్రదానంగా చేస్తారు.అలాగే బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించడం, పాఠశాల నుంచి విద్యార్థుల వివరాలను సేకరించి యుడైస్ ప్లస్‌లో నమోదు చేయడం సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు పాఠశాలల్లో అమలయ్యేలా చేయడం, ఏకోపాధ్యాయ పాఠశాలలో ఉపాధ్యాయుడు సెలవుపై వెళ్తే ఆ క్లస్టర్ పరిధిలోని సీఆర్పీ ఆ పాఠశాలను నడిపించడం, ప్రతినెలా పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం ఏర్పాటు చేసేలా చూడటం, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో వీరిది కీలకపాత్ర. కానీ వీరికి ఉద్యోగ భద్రత లేదు, సమాన పనికి సమాన వేతనమూ లేదు. ఉపాధ్యాయులకు కావలసిన అన్ని అర్హతలున్నా పట్టించుకోవడం లేదు. సీఎం గారూ..ఇప్పటికైనా వీరు ప్రభుత్వానికి అందిస్తున్న సేవలు, వీరి కుటుంబాల పరిస్థితిని చూసి ఇప్పటికైనా వీరికి ఉద్యోగ భద్రత కల్పించి, సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరుతున్నారు.

- కామిడి సతీష్‌రెడ్డి, 9848445134

బ్రాహ్మణిజాన్ని తగ్గించిన బ్రిటీషు చట్టాలు



డాక్టర్ దేవరాజు మహారాజు

భారతదేశంలో ఒకనాటి సమాజ జీవనం ఎంత దుర్భరంగా ఉండేదో తెలుసుకుంటే వళ్లు గగుర్పొడుస్తుంది. నాటి సమాజంలో మార్పులు తీసుకురావడానికి అనాటి బ్రిటీషు ప్రభుత్వం చేసిన చట్టాలు ఎంతవరకు ఉపయోగ పడ్డాయి? భయంకరంగా వేళ్లూనుకుని ఉన్న మనువాద భావజాలాన్ని అవి ఎలా తగ్గించగలిగాయి? ఒకసారి అవలోకనం చేసుకోవడానికి నేనిక్కడ కొన్ని ముఖ్యమైన విషయాలు పొందుపరుస్తున్నాను - 'సతీ సహగమనం' అనే దురాచారాన్ని పాటించడం నాటి సమాజంలో తప్పనిసరిగా ఉండేది. భర్త చనిపోతే, భర్త చితిపై భార్యను తోసి సజీవంగా కాల్చేసేవారు. భార్య వయసులో ఎంత చిన్నదయినా పట్టించుకునేవారు కాదు. వయసు మళ్లిన పురుషులకు (ముసలి వాళ్లకు) చిన్నవయసు ఆడపిల్లల్ని ఇచ్చి పెండ్లి చేయడం వాడుకలో ఉండేది. ఆ వృద్ధుడు గనక చనిపోతే, భార్య అయినందువల్ల ఎంత చిన్న పిల్లయినా, యువతి అయినా సతీసహగమనం చేయాల్సిందే : మంటల్లో కాలుతున్న ఆడపిల్ల (భార్య) పెడబొబ్బలు పెడుతూ బయటికి రావడానికి ప్రయత్నిస్తే, పెద్ద పెద్ద కర్రలతో ఆమెను నిర్దాక్షిణ్యంగా మంటల్లోకి - కాలి బూడిదయ్యే దాకా మళ్లీ మళ్లీ తోసేసేవారు. దీన్ని సనాతన ధర్మంగా గొప్పగా చెప్పుకునేవారు మనుషులుగా సిగ్గుపడాలి కదా?

నాటి ఈ దురాచారాన్ని అడ్డుకోవడానికి నాటి బ్రిటీష్ ప్రభుత్వం సతీసహగమన నిషేధ చట్టం (1829) అమలు చేసింది. అలాగే హిందూ వివాహ వయసు చట్టం (1891) తెచ్చింది. వీటి వల్ల సతీ సహగమనం అగినా, బాల్యంలోనే బాలబాలికలకు వివాహాలు చేయడమనే దురాచారం కొనసాగుతూ వచ్చింది. కాబట్టి, ఒక వంద సంవత్సరాల తర్వాత, వారు మళ్లీ బాల్యవివాహాల చట్టం (1929) కూడా తేవాల్సి వచ్చింది. వాటి ఫలితంగా సమాజంలో చాలా వరకు మార్పు వచ్చింది. యుక్తవయసు వచ్చిన తర్వాతే వివాహాలు జరగడం ప్రారంభమైంది.

తొలి సంతానాన్ని గంగకు అర్పించే ఆచారం నాటి సమాజంలో ఉండేది. పసికూనల్ని గంగ (నీళ్లలో వేసి చంపడం అధర్మమవుతుందే తప్ప, ఎలా ధర్మమవుతుందీ? నీటి (గంగ)లో కొట్టుకుపోతున్న పసిపాపల్ని తెచ్చి పెంచుకోవడం హిందూపురాణాల్లో చూస్తుంటాం. భారతంలో కుంతీపుత్రుడు గంగపాలయిన వాడేకదా? ఈ దురా చారాన్ని రూపుమాపడానికి బ్రిటీషు ప్రభుత్వం-శిశు హత్యానిషేధ చట్టం(1804) తీసుకొచ్చింది. దీన్నే ఆడపిల్లను గంగలో పడేసే ఆచార నిషేధ చట్టం అని కూడా అన్నారు. సత్యస్థాపన కోసం క్రైస్తవ మత న్యాయస్థానాలు విధించిన శిక్షలు అనుభవించి ప్రాణత్యాగాలు చేసిన వైజ్ఞానికులు యూరోప్ దేశాలలో కొంతమంది ఉన్నారు. వాళ్లు వేళ్ల మీద లెక్కించగలిగిన కొద్దిమందే- అయినా, వారి త్యాగానికి అర్థం ఉంది. మరి ఇక్కడ? ఈ బ్రాహ్మణిజ ఆధిపత్యపు వికృతానందం కోసం ఏండ్లకేండ్లు లక్షల మంది మహిళలు సజీవంగా అగ్నికి ఆహుతై దగ్ధమయ్యారు. ఏ సత్యమూ ఇక్కడ ఆవిష్కరింపబడలేదు. పైగా ఆ మహిళల త్యాగానికి విలువ కూడా లేకుండాపోయింది.



పెండ్లయిన ప్రతి శూద్రవధువు బ్రాహ్మణుడితో మొదటిమూడు రాత్రులు గడపాలనడం ఆనాడు బ్రాహ్మ ణిజం అమలుపరిచిన దుర్మార్గమైన ఆచారం. బ్రాహ్మణుల అహంకారం, ఆధిపత్యం ఇలా ప్రతివిషయంలోనూ కని పించేది. దీన్ని అడ్డుకోవడానికి నాటి బ్రిటీషు ప్రభుత్వం ఒక చట్టం తెచ్చింది. శూద్ర వధువు బ్రాహ్మణుడితో మొదటి మూడురాత్రులు గడిపే ఆచార నిషేధ చట్టం (1819)తో పరిస్థితులు మారుతూ వచ్చాయి. శూద్ర మహిళలు తమ ఆత్మగౌరవం నిలుపుకోగలిగారు. లైంగిక సంబంధాల్లో నీతి బలపడింది.

పెద్ద పెద్ద కట్టడాల పునాదుల్లో 'చరక పూజ' పేరుతో అక్కడ... ఒక శూద్రుడిని సజీవంగా కాల్చేయడం ఉండేది. అలా ఒక్కొక్కటిగా 1837- 1852 సంవత్సరాల మధ్య కాలంలో- అనేక సందర్భాల్లో జరిపే నర బలుల్ని బ్రిటీషు ప్రభుత్వం చట్టాలు చేసి అడ్డుకుంది. నరబలులు తగ్గాయి కానీ, జంతుబలులు కొనసాగుతూ వచ్చాయి. ఇప్పటికీ కొన్నిప్రాంతాల్లో, కొన్ని సందర్భాలో ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. యజ్ఞం, యాగాల పేరుతో పశువుల్ని బలివ్వడమనేది పూర్వం సనాతన హిందూ ధర్మకర్తలు ప్రారంభించారు. దానికి 'బలి' అని ఒక గొప్పపేరు పెట్టుకున్నారు గానీ, జంతువుల్ని చంపుకు తినడమే అక్కడ జరిగింది. ఇంద్రుడు, వరుణుడు అంటూ లేని దేవుళ్ల పేరు చెప్పి, తిని మదిర తాగి తందనాలాడడమే యజ్ఞాలు చేయడమంటే-పైగా ఆ యజ్ఞయాగాలతో రాజ్యంలో శాంతి స్థాపించబడుతుందనీ, వాతావరణం శుభ్రపడుతుందనీ, కోరుకున్న కోర్కెలు తీరతాయనీ, సమాజం ఉద్ధరించబడుతుందని సనాతనవాదులు అబద్ధాలు ప్రచారం చేశారు.

శూద్రులకు, విద్యాహక్కు, సంపద హక్కు వంటివి ఏవీ బ్రాహ్మణవాద ఆధిపత్య సమాజంలో ఉండేవి కావు. పొరపాటున ఏ శూద్రుడైనా వేద పఠనం చదువుకోవటానికి ప్రయత్నిస్తే నాలుక కోసేవారు. చాటుగా ఏ శూద్రుడైనా వింటే అతని చెవిలో సీసం పోసేవారు. కష్టపడి శూద్రులు ధనార్జన చేసినా, వాటి మీద హక్కు బ్రాహ్మణుడికే ఉండేది. ఈ పద్ధతిని మార్చడానికి నాటి బ్రిటీష్ ప్రభుత్వం బానిస నిషేధ చట్టం తెచ్చింది (1813) శూద్రులకు వారి సంపద మీద వారికి హక్కునిస్తూ అస్తిహక్కు చట్టం (1875) తెచ్చింది. మనుధర్మ శాస్త్ర ప్రకారం - ఎస్సీ,ఎస్టీ, బీసీ రెడ్డి, వెలమ, కమ్మ, కాపు, మిగతా అన్ని కులాల వారు బ్రాహ్మణుడికి బానిసలే!

ఇకపోతే స్త్రీలందరూ శూద్రుల కిందే లెక్క! బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య స్త్రీలకు మినహాయింపు ఏమీ లేదు. వారు కూడా శూద్రులే. శూద్రులకు విద్యాహక్కు, ఆస్తిహక్కు లేనట్లుగానే, స్త్రీలకు కూడా విద్యాహక్కు ఆస్తిహక్కూ లేదు. బ్రిటీషు వారి చట్టాలు అమలులోకి వచ్చిన తర్వాతనే, అన్ని వర్గాల్లోని మహిళలకు, శూద్రులకు, దళితులకు, ఆదివాసీలకు ఈ విషయాల్లో కొంత స్వేచ్ఛ లభించింది. సమాజంలో అతి కొద్ది శాతంగా ఉన్న పురుష బాహ్మణులకు మాత్రమే విద్యకు అర్హత ఉండేది. క్షత్రియ, వైశ్య వర్గాలు బ్రాహ్మణుల వద్దనే విద్యను అభ్యసించాల్సి వచ్చేది. ఆ విధంగా తమ ఆధిపత్యం కొనసాగించుకున్నారు. బ్రిటీషు ప్రభుత్వం హిందూ స్త్రీ ఆస్తి హక్కు చట్టం (1837) తెచ్చింది. దానితో స్త్రీలు-పురుషుడి ఆస్తిలో భాగం కాదు, ఆత్మగౌరవం గల వ్యక్తులుగా సమాజంలో భాగమని చెప్పినట్లయ్యింది. ఆంగ్ల విద్యా పద్ధతి చట్టం (1835) అందరికీ ప్రభుత్వ ఉద్యోగ చట్టం (1833) వంటివి రావడం (సమాజ స్వరూపం త్వరితగతిన మారుతూ వచ్చింది.

ఇక నేరాల విషయానికి వస్తే, చేసిన నేరాలు ఒకటే అయినా, మనుషుల కులాల్ని వర్గాల్ని బట్టి శిక్ష లుండేవి. మనుస్మతి రాసుకుంది బ్రాహ్మణార్యులే కాబట్టి, వారికి వారు తీవ్రమైనా శిక్షలు రాసుకోలేరుకదా? అందువల్ల బ్రాహ్మణులకు శిక్షలుండేవి కావు. ఉన్నా అతి తేలికపాటి శిక్షలు మాత్రమే ఉండేవి. శూద్రులకు, దళితులకు, ఆదివాసీలకు కఠినమైన శిక్షలుండేవి. ఈ పరిస్థితి మార్చడానికి బ్రిటీషు ప్రభుత్వం సమాన శిక్ష చట్టం (1817) అమలు చేసింది. అప్పటి నుండి నేరస్థుల పట్ల వివక్ష లేకుండా ఒకే రకం నేరానికి - ఒకే రకం శిక్ష విధించడం జరుగుతూ వచ్చింది. అంతకు ముందు బ్రాహ్మణుడు ఏ తప్పు చేసినా ఏ శిక్షా ఉండేది కాదు. సమాన శిక్ష చట్టం - మనుషులంతా సమానులే అని చెప్పినట్లయ్యింది. నిమ్న కులాలతో సహా అందరికీ విద్యాహక్కు చట్టం (1813) రావడంతో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి.

బ్రాహ్మణారులు ప్రచారం చేసి, పాటించిన మరొక దురాచారం అస్పృశ్యత! దీనితో వారు మనుషుల్ని బాగా విభజించగలిగారు. మనుషుల ఆకారాలు ఒకటే. శరీర ధర్మరీత్యా మనుషుల లక్షణాలన్నీ ఒకటే. పుట్టుక చావూ ఒకటే బ్రాహ్మణులకు, బహుజనులకూ మధ్య తేడాలున్నట్లు- ఏ వైజ్ఞానిక శాస్త్రం చెప్పలేదు. అందరిదీ ఒకే జాతి-హోమోసేపియన్స్'నే చెప్పింది... ఈ కృత్రిమ విభజనను చెరిపేయడానికి బ్రిటీష్ ప్రభుత్వం - బానిస నిషేధ చట్టం (1813) తీసుకొచ్చింది. సమానశిక్ష చట్టం (1817) తీసుకొచ్చింది. ఆధిపత్యం కోసం బ్రాహ్మణవాదం చేసిన గిమిక్కును తిప్పికొట్టింది. ఎవరి ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా బ్రాహ్మణ పురోహితుడిని ఆహ్వానించి, అతనికి శక్తికి మించి దక్షిణలివ్వడం ఇష్టమున్నా లేకపోయినా పూజలో భాగంగా అతడి కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకోవడం- వగైరా ఇప్పటికీ జరుగుతోంది. అన్ని మూఢనమ్మకాల వలె ఇది ఒక మూఢనమ్మకమే-ఇలా చేయాలని ఎవరు ప్రచారం చేశారూ? తమ స్వలాభం కోసం, తమ అధిపత్యం కోసం బ్రాహ్మణులే విధివిధానాలు రూపొందించి, బల వంతంగా బహుజనులతో చేయిస్తున్నారు. దేవుడే ఒక అబద్ధమయితే.... ఆ అబద్ధాన్ని ఒక బూచిగా చూపిస్తూ పూట గడుపుకుంటున్నదెవరో ఆలోచిస్తే నిజం తెలుస్తుంది. బ్రాహ్మణిజపు ఉక్కు పిడికిలిలోంచి బయటపడినవారికే జీవితంలో ప్రశాంతత లభిస్తుంది. నేటి యువతరం ఆ పనిలోనే ఉన్నారు.

అన్యమతస్థులకు ఆస్తిహక్కు చట్టం (1856) చేసిన నాటి బ్రిటీషు ప్రభుత్వం 1830-37 సంవత్సరాల మధ్యకాలంలో థగ్గులను అణచివేసే చట్టాలు కూడా చేసింది. మనమిక్కడ బ్రాహ్మణవాదానికి సంబంధించి చర్చిస్తున్నాం కాబట్టి - చెరువు నీళ్లు తాగినందుకు.. గర్భిణులు, బాలింతలు, వద్ధులు, పిల్లలు అని చూడకుండా నిర్దాక్షిణంగా కొట్టి చంపడం బ్రాహ్మణవాద దుశ్చర్యల్లో ఒకటిగా మనం గుర్తుపెట్టుకోవాలి. అస్పృశ్యులను ఊరి బయటకు తరిమి మూతికి ముంత, నడుముకు చీపురు కట్టించి, చెప్పులు చేత పట్టించి ఉట్టి కాళ్లతో నడిపించిన ఘనత బ్రాహ్మణవాదానిదే-ఈ బ్రాహ్మణవాద విధానాలు ఎవరో కూర్చుని రాసినవి కావు. తమ అధిపత్యం కొనసాగించుకోవడానికి వేలఏండ్లలో కొందరు కాలక్రమంలో చేర్చుతూ వచ్చారు. అన్నింటినీ కలిపి 'మనువు' అనేవాడు రాశాడనీ - దాన్నే 'మనుధర్మ శాస్త్ర'మని, 'మనుస్మతి' అనీ ప్రచారం చేశారు.

ఇప్పుడు మనకున్న రాజ్యాంగాన్ని పక్కనపెట్టి, దాని స్థానంలో ఈ మనుస్మతిని నిలబెట్టాలని ప్రస్తుతం అధికారంలో ఉన్న ఆరెస్సెస్- బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ పదేండ్లలో దేశాన్ని వేలఏండ్ల క్రితానికి తోసేసి, సమాజాన్ని వెనక్కి నడిపించే ఈ ప్రభుత్వ కుట్రని ఈ దేశప్రజలు ఛేదించాలి! ఎక్కడికక్కడ తిరస్కరిస్తూ ఉండాలి! హిందూమతమనే కాదు, అసలు ఏ మతంలోనూ ఎవరికి ఒరిగింది ఏమీలేదు. అందువల్ల మతాలను పక్కనపెట్టి, మానవీయ విలువలకు ప్రాధానమిచ్చే ప్రభుత్వాల్ని మనం ఏర్పాటు చేసుకోవాలి. కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో నీచమైన రాజకీయాలు చేసే మూర్ఖుల భరతం పడితే గాని, సమాజ ఆరోగ్యం బాగుపడదు!

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

> శూద్రులకు, విద్యాహక్కు, సంపద హక్కు వంటివి ఏవీ బ్రాహ్మణవాద ఆధిపత్య సమాజంలో ఉండేవి కావు. పారపాటున ఏ శూద్రుడైనా వేద పఠనం చదువుకోవటానికి ప్రయత్నిస్తే నాలుక కోసేవారు. చాటుగా ఏ శూద్రుడైనా వింటే అతని చెవిలో సీసం పోసేవారు. కష్టపడి శూద్రులు ధనార్జన చేసినా, వాటి మీద హక్కు బ్రాహ్మణుడికే ఉండేది. ఈ పద్ధతిని మార్చడానికి నాటి బ్రిటీష్ ప్రభుత్వం బానిస నిషేధ చట్టం తెచ్చింది (1813) శూద్రులకు వారి సంపద మీద వారికి హక్కునిస్తూ అస్తిహక్కు చట్టం (1875) తెచ్చింది. మనుధర్మ శాస్త్ర ప్రకారం - ఎస్సీ,ఎస్టీ, బీసీ రెడ్డి, వెలమ, కమ్మ, కాపు, మిగతా అన్ని కులాల వారు బ్రాహ్మణుడికి బానిసలే!

> మనమిక్కడ బ్రాహ్మణవాదానికి సంబంధించి చర్చిస్తున్నాం కాబట్టి - చెరువు నీళ్లు తాగినందుకు.. గర్భిణులు, బాలింతలు, వద్ధులు, పిల్లలు అని చూడకుండా నిర్దాక్షిణంగా కొట్టి చంపడం బ్రాహ్మణవాద దుశ్చర్యల్లో ఒకటిగా మనం గుర్తుపెట్టుకోవాలి. అస్పృశ్యులను ఊరి బయటకు తరిమి మూతికి ముంత, నడుముకు చీపురు కట్టించి, చెప్పులు చేత పట్టించి ఉట్టి కాళ్లతో నడిపించిన ఘనత బ్రాహ్మణవాదానిదే-ఈ బ్రాహ్మణవాద విధానాలు ఎవరో కూర్చుని రాసినవి కావు. తమ అధిపత్యం కొనసాగించుకోవడానికి వేలఏండ్లలో కొందరు కాలక్రమంలో చేర్చుతూ వచ్చారు. అన్నింటినీ కలిపి 'మనువు' అనేవాడు రాశాడనీ - దాన్నే 'మనుధర్మ శాస్త్ర'మని, 'మనుస్మతి' అనీ ప్రచారం చేశారు.

అసమాన ధైర్యశాలి, అడవితల్లి ముద్దుబిడ్డ... కామ్రేడ్ చంద్రరావు



బి.హైమావతి
9490098023

ఇటీవలే కామ్రేడ్ భీష్మారావు 39వ వర్ధంతి జరిగింది. డిసెంబర్ 13 కామ్రేడ్ చంద్రరావు వర్ధంతి.1985వ సంవత్సరంలో జరిగిన ఈ ఘటనలు ఎందుకో ఇప్పటికీ తడారని జ్ఞాపకాలుగానే ఉన్నాయి.


అప్పుడు నా వయసు 30 సంవత్సరాలు. ఆ ఘటనలో వీరమరణం పొందిన నా జీవిత భాగస్వామి కామ్రేడ్ భీష్మారావు వయసు 36. నెల రోజుల తర్వాత జీడిగుప్ప అడవిలో ఆ ప్రాంతానికి వెళ్లి, దారపల్లి వాగు పక్కన, అమరుల రక్తంతో తడిచిన మట్టిని పట్టుకొని, భావోద్వేగంతో ప్రతిజ్ఞ చేసిన రోజు నాకు మరువలేని జ్ఞాపకం. ఈరోజు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా బాధ్యతల్లో ఉన్న నా ఉద్యమ ప్రస్థానం ఆనాడు చింతూరు ఏజెన్సీ ప్రాంతంలో మొదలైందే.

భద్రాచలం డివిజన్‌లోని ఆదివాసీల పక్షాన నిలబడి ఎర్రజెండా నీడలో వెట్టిచాకిరి, మేకల పుల్లరి, కాంట్రాక్టర్ల దోపిడీ, అటవీ, పోలీసు, రెవెన్యూ అధికారుల దారుణమైన దోపిడీ, నిర్బంధాలు, దాష్టీకాలకు వ్యతిరేకంగా ఆనాడు జరిగిన పోరాటాలను చూస్తుంటే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు గుర్తుకొస్తాడు.

కామ్రేడ్ బిసిఆర్ 18 సంవత్సరాల వయస్సులో దేశంలో జరుగుతున్న స్వాతంత్ర్య పోరాటం చూసి ఉత్తేజితులై ప్రజా పోరాటాల్లో పాల్గొంటూ వచ్చారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజలపై జరుగుతున్న దోపిడీ, అణచివేతలను చూసి చలించిపోయి ఈ ప్రజల కోసం పూర్తికాలం పనిచేయాలని అనుకున్నారు. ఆ రోజుల్లో కమ్యూనిస్టు పార్టీలో పని చేయటం అంటే కత్తి మీద సాములాంటిది. శత్రువుల దాడుల మధ్య పనిచేయవలసి వచ్చేది. వాగులు, వంకలు, సెలయేర్లతో నిండి ఉన్న భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో కనీసం రోడ్డు సౌకర్యం కూడా లేదు.ఎటు వెళ్లాలన్నా కార్యకర్తలు కాలినడకన వెళ్లేవారు. ఒక జత బట్టలతో నాలుగు ఐదు రోజులు గ్రామాల్లోనే గడిపిన సందర్భాలున్నాయి. గ్రామాల్లో బియ్యం కూడా దొరికేవి కావు. కేవలం దుంపలు, అంబలి తాగి ఉండేవారు.

1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించినపుడు కా॥ టివిఆర్ చంద్రం, కా॥ చంద్రరావు పదహారు నెలలపాటు అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు. ఎమర్జెన్సీ అనంతరం కా॥టివిఆర్ రాష్ట్ర కేంద్రం విజయవాడకు వెళ్లారు. ఎమర్జెన్సీ కాలం నుండే పార్టీ కార్యదర్శిగా బిసిఆర్ పనిచేశారు. ఇటువంటి కఠినతరమైన పరిస్థితుల్లో భద్రాచలం నియోజకవర్గంలో 1978 నాటికి బిఎస్ రామయ్య, యలమంచి సీతారామయ్య, మార్త శ్రీరామ్మూర్తి లాంటి అనేకమంది తన సహచరులతో కలిసి భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం గెలుచుకునేంత బలమైన పార్టీని నిర్మించారు.

ఈ పరిస్థితుల్లో భద్రాచలం డివిజన్ టింబర్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ స్థాపించి అధ్యక్ష కార్యదర్శులుగా బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు అనేక మిలిటెంట్ ఉద్యమాలను నడిపారు. ఫారెస్టు, పోలీసువారు భద్రాచలం పేపర్‌బోర్డు యాజ మాన్యం, కాంగ్రెస్‌వారు కలిసి అనేక కేసులలో ఇరికించేవారు. ఆయన నాయకత్వంలో అనేకమంది కార్యకర్తలు ఆకర్షితులయ్యారు. పార్టీలతో నిమిత్తం లేకుండా పేద ప్రజలు ఈ పోరాటాలలో పాల్గొన్నారు. గ్రామాలకు గ్రామాలు వేలాదిగా ప్రజలు పార్టీవైపు ఆకర్షితులయ్యారు. సీపీఐ(ఎం) పెద్ద పార్టీగా అవతరించింది. దీంతో కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టి అనేకసార్లు హత్య ప్రయత్నాలకు పాల్పడింది, దాడులు చేసింది. అప్పటికే మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల అటవీ ప్రాంతంతో కలగలిసి ఉన్న ఈ ప్రాంతంలో పట్టు సాధించాలని చూస్తున్న పీపుల్స్‌వార్ గ్రూపు కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై మార్క్సిస్టు పార్టీని ఉమ్మడి శత్రువుగా చేసుకున్నాయి. దాడులలో ఒకరికొకరు సహకరించుకున్నాయి. 'మార్క్సిస్టు పార్టీని వదిలేసి ఇంకా ఏ పార్టీలోనైనా చేరండి.. లేకపోతే చంపుతాం' అని పీపుల్స్‌వార్ గ్రూప్ నక్సలైట్స్ 1980 నుండి బెదిరింపులు మొదలుపెట్టారు. అన్ని మండలాల్లో దాడులు చేశారు. బిసిఆర్‌ను చంపుతామని కబురు పెట్టడం, బెదిరింపు లేఖలు రాయడం చేశారు. "మీరు మా ప్రాణాలు తీస్తే మా ప్రజలు మిమ్ముల్ని తరిమికొడతారు" అని ప్రజా చైతన్యం పట్ల విశ్వాసంతో వారిని హెచ్చరికలను లెక్కజేయలేదు కామ్రేడ్ చంద్రరావు. 1982లో చంద్రరావు గారి సోదరుల కుటుంబాలపై గోళ్లగట్ట గ్రామంలో దాడి చేసి "మీ తమ్ముడిని అదుపులో పెట్టండి లేదా చంపుతామని" వారిని చేతులు విరగ్గొట్టి బెదిరించి వెళ్లారు. ఇలాగే కుంజా బొజ్జి, శ్యామల వెంకటరెడ్డి, యలమంచి సీతారా మయ్య పులి రామయ్య, చింతూరు వెంకట్రావు, స్వరాజ్యేశ్వ రమ్మ, పాయం సీతమ్మ వంటి అనేకమంది నాయకులకు హెచ్చరికలు చేశారు.



చివరికి 1985 నవంబర్ 5న జీడిగుప్ప గ్రామంలో దారికాసి అప్పటికే నాలుగు రోజులుగా పర్యటనలో ఉన్న పార్టీ నాయకులను దట్టమైన అటవీ ప్రాంతం జీడిగుప్పలో జీపును అడ్డగించి కత్తులు, గొడ్డళ్లతో హతమార్చారు. బత్తుల భీష్మారావు అక్కడికక్కడే ప్రాణాలొదిలారు. బండారు చంద్రరావు చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి డిసెంబర్ 13న హైదరాబాదులోని హాస్పిటల్‌లో మరణించారు.ఎమ్మెల్యే కుంజా బొజ్జి కోలుకున్నారు. వారి మరణాలను చూసిన భద్రాచలం నియోజకవర్గం ప్రజలు పెద్ద ఎత్తున సమీకృతులై హత్యా రాజకీయాలను తిప్పికొట్టారు. విల్లంబులు ధరించి గ్రామాలను కాపాడుకున్నారు. కొన్నేండ్ల పాటు గ్రామాల్లోకి, ప్రజల మధ్యకి రాలేక నక్సల్స్ దాక్కోవాల్సిన పరిస్థితి వచ్చింది.1988లో గిరిజన నాయకుడు పులి రామయ్యను దారుణంగా నరికి చంపారు. 1996లో శ్యామల వెంకటరెడ్డిగారిని హత్య చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలను హత్యలు చేసినా పార్టీని లేకుండా చేయటం వాళ్ల తరం కాలేదు. కార్యకర్తలు, నాయకులతో పాటు చనిపోయిన కుటుంబాలకు చెందిన భార్య బిడ్డలు కూడా కదిలి ఈ ఉద్యమాన్ని కాపాడటానికి నడుం కట్టారు. అందుకే ప్రజలు వెనకడుగు వేయకుండా పార్టీ వెనక నిలబడ్డారు.

అనేక డజన్ల కొద్దీ స్థానిక సంఘాలను నిర్మించడం కామ్రేడ్ బీసీ ప్రత్యేకత. ప్రజా సంఘాలను స్వతంత్రంగా ప్రజాతంత్ర పద్ధతిలో నడిపించేవారు. అంగన్వాడీ సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తొలుత పురుడు పోసుకున్నది భద్రాచలంలోనే. పార్టీ శాఖలను సక్రమంగా నడపడంలోను, మారుమూల గ్రామాలకు కూడా ప్రజాశక్తి పత్రికను అందుబాటులో ఉంచేందుకు కృషి చేసింది. కార్యకర్తల కుటుంబాల సభ్యులతో అత్యంత ప్రేమపూర్వక సాన్నిహిత్య సంబంధాలు నాయకులకు ఉండేవి.

ఇలాంటి దాడులు, ఆందోళనకర పరిస్థితుల్లో కూడా ఎన్నికల రంగంలో పార్టీ విజయ పరంపర కొనసాగించింది. 1978-83లో ముర్ల ఎర్రయ్యరెడ్డి, 1985-89, 1994లలో మూడుసార్లు కా॥కుంజా బొజ్జి, ఆ తర్వాత సున్నం రాజయ్య మూడు సార్లు మొత్తం ఎనిమిది దఫాలుగా ఎన్నికయ్యారు. పోలవరం ముంపు పేరుతో భద్రాచలం నియోజకవర్గం రెండు ముక్కలయ్యేవరకూ పార్టీని ప్రజలు గెలిపించుకున్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా సాధించుకుంటున్న అభివృద్ధి వనరుల్ని ఎమ్మెల్యేల సహాయంతో మరింత ముందుకు తీసుకెళ్లారు. నియోజకవర్గంలో విద్యా, వైద్యం, తాగు నీరు, సాగునీరు, రహదారుల వంటి అనేక ప్రాథమిక సౌకర్యాల కోసం అహర్నిశలూ కృషిచేస్తూ గ్రామాలను ప్రగతిపథంలో నడిపించారు. అమరవీరుల మార్గదర్శకత్వంలో ఆదర్శ ప్రజాప్రతినిధులుగా సేవలందించారు. డా॥మిడియం బాబూరావు భద్రాచలం పార్లమెంటు సభ్యులుగా అటవీ హక్కుల చట్టం రూపకల్పనలో 14వ లోక్‌సభలో కీలకమైన పాత్ర పోషించారు.

నేడు కమ్యూనిస్టులుగా మనం గర్వించదగ్గ విజయాలు ఉన్నాయి. పార్టీ కృషితో ప్రజలకు అనేక ఉపశమనాలు సాధించాము. 2004లో 64 మంది లెఫ్ట్ పార్టీల ఎంపిల మద్దతుతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లెఫ్ట్ ఒత్తిడితో తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, దేశవ్యాప్తంగా రైతుల రుణాల మాఫీ, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం, మధ్యాహ్న భోజన పథకం లాంటి సౌకర్యాలకు నేడు బీజేపీ సర్కార్ నుండి ప్రమాదం ఏర్పడింది. ఈ హక్కులు కాపాడుకుంటూ బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు అంకితమై పనిచేయడమే మన నాయకులకు మనమర్పించే నివాళి.

ఆనాడు వాళ్ల హత్యకు గురైనపుడు.. నాతో సహా నాలాంటి యువతీ యువకులందరూ చేసిన ప్రతిజ్ఞ గుర్తు చేసి ముగిస్తాను.

"జీవన స్రవంతి, విప్లవం, ప్రగతి, ఏ దేశంలో కానీ.... ఏ కాలంలో కానీ... నాయకుల మరణాలతో ఆగిపోయేవి కావు. కార్యక్రమంలో వారి వారసులే సమాజాన్ని విప్లవపదంలో మునుముందుకు గొనిపోతారు. రగులుకున్న ఆ అగ్ని కణాల జీవన పోరాటమే సాక్షిగా మునుముందుకే సాగుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాం"..

(నేడు కామ్రేడ్ బండారు చంద్రరావు 39వ వర్ధంతి)

నవతెలంగాణ

కరీంనగర్

శుక్రవారం | డిసెంబర్ 13, 2024 | www.navatelangana.com

జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్

నవతెలంగాణ - జమ్మికుంట

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగజ్జెల శ్రీకాంత్ అన్నారు. గురువారం జమ్మికుంట జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసి, 18 మందితో కళాశాల కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ విడుదల చేయాలని, ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఫ్రీ బస్‌పాస్‌లు అందజేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్ష ,కార్యదర్శులుగా అంజి, రాకేష్, ఉపాధ్యక్షులు అజయ్, రామ్‌చరణ్, సహాయ కార్యదర్శి శౌర్య తేజ, వివేక్ సభ్యులు చరణ్ పవన్, వినయ్, కలీం, శ్రీహిత్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న శ్రీకాంత్

'యశోద'లో ఆర్టిరియోవెనస్ మాల్ఫార్మేషన్ చికిత్స విజయవంతం

నవతెలంగాణ - కరీంనగర్

: తల, మెడకు సంబంధించిన అరుదైన వ్యాధి ఆర్టిరియోవెనస్ మాల్ఫార్మేషన్ (ఏవీఎం) వ్యాస్కులర్ ట్యూమర్‌కు విజయవంతమైన చికిత్సను సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ వైద్య బృందం అందించి, ఒక పేషెంట్ ప్రాణాలను రక్షించింది. ఈ సందర్భంగా గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని యశోద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ వాస్కులర్, ఎండో వాస్కులర్ సర్జన్ డాక్టర్ దేవేందర్ సింగ్ మాట్లాడుతూ.. జస్బీర్ సింగ్ అనే వ్యక్తి ఈతకొట్టేటప్పుడు గాయపడి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని తెలిపారు. తల, మెడ నుంచి అనియంత్రిత రక్తస్రావం కారణంగా అతని పరిస్థితి తీవ్రమైందన్నారు. హైపోటెన్షన్, షాక్‌తో ఆయనను అత్యవసరంగా యశోద హాస్పిటల్స్‌కు తీసుకొచ్చారని తెలిపారు. అతనికి రక్తమార్పిడి చేసి వెంటనే కాథ్ ల్యాబ్‌లో పరీక్షలు అనంతరం పుట్టుకతోనే ఉన్న అరుదైన వ్యాధి ఆర్టిరియోవెనస్ మాల్ఫార్మేషన్ ఉన్నట్లు నిర్ధారించినట్లు చెప్పారు. 12 గంటల పాటు సర్జరీ నిర్వహించి గాయపడిన కణజాలాలను, ట్యూమర్‌ను పూర్తిగా తొలగించామన్నారు. తల, మెడ ప్రాంతంలో వచ్చే ఆర్టిరియోవెనస్ మాల్ఫార్మేషన్ అత్యంత క్లిష్టమైన వ్యాధులలో ఒకటి అన్నారు. దీనికి సమర్థవంతమైన చికిత్స అందించాలంటే మల్టీ డిసిప్లినరీ సమన్వయం ఆధునిక వైద్య పద్ధతులు అవసరమన్నారు. యశోద హాస్పిటల్స్ ఇలాంటి క్లిష్ట కేసులకు ముందంజలో ఉంటుందని తెలిపారు. ఇలాంటి సమస్యలపై తక్షణ వైద్య సదుపాయాలను అందించడం ప్రాణాలను రక్షించగలదని తెలిపారు. ఈ సమావేశంలో యశోద హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ దేవేందర్ సింగ్

పోలింగ్ స్టేషన్ డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై సమావేశం

నవతెలంగాణ - రామడుగు : మండల పరిషత్ కార్యాలయంలో పోలింగ్ స్టేషన్ డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై అభ్యంతరాలు, ఇతర అంశాలపై మండల స్థాయి రాజకీయ నాయకులతో ఎంపీడీవో సంగి రాజేశ్వరి గురువారం సమావేశం నిర్వహించారు. రామడుగు మండలంలో మొత్తం 222 వార్డులకు 222 పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఏమైనా అభ్యంతరాలుంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. చివరి పోలింగ్ జాబితాను 17వ తేదీ నాడు గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రచురిస్తామని తెలిపారు. ఇప్పటివరకు మండలంలో మొత్తం 40,486 ఓటర్లు నమోదైనట్లు చెప్పారు. ఎంపీఓ శ్రవణ్ కుమార్, పర్యవేక్షకుడు రాజేష్, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, మాజీ ఉపాధ్యక్షుడు పూరెల్ల గోపాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొమ్మరవేణి తిరుపతి, కోలాపురి ప్రభాకర్, ఎలకపల్లి లచ్చయ్య, పంజాల శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో సంగి రాజేశ్వరి

నవతెలంగాణ - వీణవంక

వీణవంక మండల కేంద్రంలో ఎంపీడీఓ ఎం.శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ స్టేషన్ల డ్రాఫ్ట్ పబ్లికేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీవో ఆర్.సురేందర్‌కుమార్, అన్ని పార్టీల అధ్యక్షులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - జమ్మికుంట

గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలపై జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులతో ఎంపీడీవో భీమేష్ సమావేశం నిర్వహించారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో 188 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, కార్యాలయం పర్యవేక్షకులు శైలజరాణి, బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్‌రావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శీలం అశోక్ పాల్గొన్నారు.

దహన మండప నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లో స్వర్గదామంలో దయ్యాల వంశస్థుల తరపున దహన మండప నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. దయ్యాల రాజయ్య (పశుసంవర్ధక శాఖ, కరీంనగర్), దయ్యాల వీరయ్య (విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్) దాతలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బూర్ల విద్యాసాగర్, కార్యదర్శి అంబటి రవీందర్ రాజు, కోశాధికారి పాత విశ్వనాథ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



పత్తి క్వింటాల్‌కు గరిష్ట ధర రూ.7,200

నవతెలంగాణ - జమ్మికుంట : జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు విడి పత్తి గురువారం 175 క్వింటాళ్లు 20 వాహనాలలో రైతులు విక్రయానికి తీసుకొచ్చారు. క్వింటాలుకు గరిష్ట ధర రూ.7,200, మోడల్ - 7,100, కనిష్ట 6,800 పలికింది. కాటన్ బ్యాగ్స్‌లలో 10క్వింటాళ్లు ఐదుగురు రైతులు విక్రయానికి తీసుకురాగా గరిష్ట ధర రూ.6,700, మోడల్ - 6,600, కనిష్ట -6,300 పలికిందని మార్కెట్ సెక్రటరీ ఆర్.మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నూతన డైట్ మెనూ ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - కరీంనగర్

ప్రభుత్వం 40శాతం మేర డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని సంక్షేమ హాస్టల్లో కొత్త డైట్ మెనూ అమలు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి హాస్టల్ వెల్ఫేర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం వసతి గృహాల ప్రత్యేక అధికారులు, వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని వసతి గృహాల్లోని విద్యార్థులందరికీ ఒకే రకమైన ఆహార మెనూను ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ నెల 14న జిల్లాలోని 110 సంక్షేమ హాస్టల్లలో నూతన డైట్ విధానాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలని వెల్ఫేర్ అధికారులకు సూచించారు. ప్రారంభోత్సవం పండుగ వాతావరణంలో జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నూతన మెనూ విధానాన్ని హాస్టల్లో ప్రదర్శించాలని తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. నాణ్యమైన సరుకులు సరఫరా చేయని పక్షంలో కాంట్రాక్ట్ రద్దు చేయాలని అన్నారు. వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, సోలార్ వాటర్ హీటర్లను మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు హాస్టళ్లను తప్పనిసరిగా సందర్శించాలని, విద్యార్థుల హాజరును పరిశీలించాలని అన్నారు. హాస్టళ్లలో మరమ్మతులు అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో డీఈఓ జనార్ధన్‌రావు, ఎస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నాగలేశ్వర్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, వసతి గృహాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

సమగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేల్ వర్తింపజేయాలి

పీఆర్టీయూ తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్

నవతెలంగాణ - కరీంనగర్

సమగ్ర శిక్ష ఉద్యోగులకు పేస్కేల్‌ను వెంటనే ప్రకటించాలని పీఆర్టీయూ తెలంగాణ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి, పీఆర్టీయూ తెలంగాణ కరీంనగర్ జిల్లా శాఖ పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు పే స్కేల్, జీవిత బీమా, హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు ఇతర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి పే స్కేల్ ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్య నిర్వహణలో అంకితభావంతో పాల్గొంటారని తెలిపారు. పీఆర్టీయూ తెలంగాణ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతిరి తిరుపతిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మండల ఆనందం తదితరులు ఉన్నారు. మద్దతును తెలియజేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు గుండా రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గోనె శ్రీనివాస్

42 శాతం రిజర్వేషన్ తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్



మాట్లాడుతున్న జక్కని సంజయ్ కుమార్

నవతెలంగాణ - హుజురాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. గురువారం హుజురాబాద్‌లో స్థానిక బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.7600 కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతానికి వాటా పెంచాలని, ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న హుజురాబాద్‌లో ఒకరోజు నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చిలుకమరి శ్రీనివాస్, నాయకులు సందేళ్ళ వెంకన్న, ఇప్పకాయల సాగర్, పెరుమండ్ల సదానందంగౌడ్, కట్ల రవి ముదిరాజు, కిషోర్ యాదవ్ పాల్గొన్నారు.

మానకొండూర్ పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం



నవతెలంగాణ - మానకొండూర్ : మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్య సిబ్బంది సాధారణ ప్రసవం చేశారు. మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన దుర్గా అనే గర్భిణీకి ఆస్పత్రిలో సాధారణ ప్రసవం చేశారు. ప్రసవనంతరం తల్లిబిడ్డలు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య, డాక్టర్ సల్మాన్, సీహెచ్‌వో రాజునాయక్, సూపర్‌వైజర్ సరోజ, సిబ్బంది ఖలీద్, బతుకమ్మ, యాద, జయమని పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ఉపాధ్యక్షులుగా పులుగు లత

నవతెలంగాణ - హుజురాబాద్



జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షురాలుగా హుజురాబాద్‌కు చెందిన పులుగు లతరెడ్డిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి ప్రణయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు నియామకపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం ఏర్పాటైన సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర కమిటి సభ్యులు విలాసాగరం పృథ్వీరాజ్, ఎం.డి హబీబ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం లత మాట్లాడుతూ.. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, పదవి రావడానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పోగొట్టుకున్న బంగారు ఆభరణాలు అప్పగింత



నవతెలంగాణ - కరీంనగర్ క్రైమ్

ఓ మహిళ తన పోగొట్టున్న 10 తులాల బంగారు ఆభరణాలను పోలీసులు వారికి అప్పటించారు. గురువారంన కరీంనగర్ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ వివరాలు వెల్లడించారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం బొమ్మన గ్రామానికి చెందిన మామిడిపల్లి హేమశ్రీ తన భర్త గణేష్‌తో కలిసి బుధవారం కరీంనగర్‌లోని ఒక పెండ్లికి హాజరైంది. తిరిగి జగిత్యాలకు వెళ్లేందుకు ఫంక్షన్ హాలు నుండి బస్ స్టాండ్‌కు ఆటోలో ప్రయాణించింది. ఆటో దిగి బస్‌స్టాండ్‌లోకి వెళ్లిన మహిళ కొద్దిసేపటికి తన బ్యాగును ఆటోలోనే మరిచిపోయినట్టు గ్రహించింది. అందులో 10 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయని కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ తన క్రైమ్ సిబ్బందిని అప్రమత్తం చేసి రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలు, ఇతర సాంకేతిక ఆధారంగా ఆటోను గుర్తించిన పోలీసులు సంబంధిత ఆటో డ్రైవర్ నుండి బ్యాగును, అందులోని 10 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. బంగారు ఆభరణాలను గురువారం కరీంనగర్ అడిషనల్ డీసీపీ (శాంతిభద్రతలు) ఎ.లక్ష్మీనారాయణ చేతులమీదుగా బాధితురాలికి అందజేశారు. బంగారు ఆభరణాలు గుర్తించి పట్టుకునేందుకు కృషి చేసిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, క్రైమ్ కానిస్టేబుళ్ల కుమార్, సంపత్‌ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి అభినందించి రివార్డులు అందజేశారు.

ముగిసినమండల స్థాయి సీఎం కప్ పోటీలు



నవతెలంగాణ - మానకొండూర్

మండలంలోని దేవంపల్లి గురుకుల పాఠశాలలో మూడు రోజులు జరిగిన మండల స్థాయి సీఎం కప్ పోటీలు గురువారం ముగిశాయి. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 16 నుంచి 21 వరకు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.నర్సయ్య తెలిపారు. క్రీడా పోటీల ముగింపు సందర్భంగా ఎంఈఓ హాజరై జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ మండల స్థాయి క్రీడ పోటీలు గురువారం ముగిసాయి. వాలీబాల్ పోటీలో బాలుర విభాగంలో హుజురాబాద్ మొదటి స్థానం, పెద్ద పాపయ్యపల్లి రెండవ స్థానం, బాలికల విభాగంలో మొదటి స్థానం హుజురాబాద్, రెండవ స్థానం టీడబ్ల్యూఆర్ఎస్ విజయం సాధించాయి. కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఎంపీఓ సతీష్ కుమార్, టోర్నమెంట్ కమిటీ మెంబర్ టి.శ్రీనివాస్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.సారయ్య, పీఈటీలు కె.రేణుక, డి.సత్యనంద్, సిహెచ్.కవిత, టి.భాగ్యలక్ష్మి, ఎస్.అనిల్ కుమార్, కె.స్వరూప, యు.సంధ్య పాల్గొన్నారు.



వీణవంకలో..

నవతెలంగాణ - వీణవంక

వీణవంక మండల కేంద్రంలోని జడ్పీహెచ్ పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు సమావేశం ఎంపీడీవో మెరుగు శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్ క్రీడాకారులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు అశోక్‌రెడ్డి, క్రీడాకారుడు జమీల్ (ముజ్జు), క్రాంతి పాల్గొన్నారు.

నవతెలంగాణ - జమ్మికుంట

పట్టణంలోని జెడ్పీహెచ్ బాలుర పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి క్రీడ పోటీలు ముగిసాయి. గెలిచిన క్రీడాకారులకు ఎంపీడీవో భీమేష్ బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ మంథని హేమలత, ప్రధానోపాధ్యాయుడు సదానందం, ఇన్‌చార్జి శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమలత, రేణుక, ఆఫ్జా శ్రీనివాస్, భగత్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట మాజీ ఎంపీపీ ఏబూసి రామస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుమారుడు ఆర్యన్ కౌశిక్‌ను, కుటుంబ సభ్యులను గురువారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి పరామర్శించారు. మాజీ జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, అరికాల వీరేశలింగం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణరావు, ఏబూషి లింగారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఏబూసి శ్రీనివాస్, ముదిగంటి ప్రకాష్‌రెడ్డి, పోనగంటి శ్రీధర్, బోనగిరి రాజేందర్ ఉన్నారు.

రేకుర్తి ఆస్పత్రిని సందర్శించిన అంతర్జాతీయ ప్రతినిధి



నవతెలంగాణ - కరీంనగర్ : లయన్స్ అంతర్జాతీయ ప్రతినిధి తాష హెడంరిచ్, గ్లోబల్ గ్రాంట్స్ స్పెషలిస్ట్ అమెరికా నుంచి లయన్స్‌క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మదేకర్ ఉదార నేత్ర వైద్యశాలను గురువారం సందర్శించారు. లెన్సో మీటర్ పరికరాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత ఆస్పత్రిలోని పలు విభాగాలను సందర్శించి ఆస్పత్రి పని విధానాన్ని, శుభ్రతను అభినందించారు. ఆస్పత్రికి లయన్స్ అంతర్జాతీయ సంస్థ ద్వారా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ వేణు మూర్తి, చిదుర సురేష్, బొమ్మ పవన్ కుమార్, ప్రకాష్ హెూళ్ల, డాక్టర్ మురళీధర్ రావు, కోల అన్నారెడ్డి, ముక్క శరత్ కృష్ణ, శివకంత్, వినోద్, రాజి రెడ్డి, కోదండరాములు, మొర భద్రేషం పాల్గొన్నారు.

వరల్డ్ కన్స్యూమర్స్ రైట్స్ సంస్థ కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్‌గా కోయల్‌కార్ శ్యాం

నవతెలంగాణ - హుజురాబాద్ : హుజురాబాద్‌కు చెందిన కోయల్‌కార్ శ్యామ్‌ను వరల్డ్ కన్స్యూమర్ రైట్ సంస్థ కరీంనగర్ జిల్లా వైస్ చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంస్థ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ గురువారం హైదరాబాద్ జాతీయ కార్యాలయ ఆవరణంలో పత్రాన్ని అందజేశారు. వినియోగదారుని మేల్కొల్పే దిశగా పనిచేయాలని, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసే విధంగా వివిధ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

తిమ్మాపూర్‌లో షార్ట్ ఫిలీం షూటింగ్



నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ గ్రామంలో 'కట్ట కింది పొలం కౌలుకిస్తే' అనే షార్ట్ ఫిలీం షూటింగ్‌ను బీజేపీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు సొల్లు అజయ్ వర్మ ప్రారంభించారు. దూలం థియేటర్ యూట్యూబ్ చానల్‌లో దూలం తిరుపతిగౌడ్ నిర్మాణ సారధ్యంలో డైరెక్టర్ రాము రామ్మోహన్ ఈ షార్ట్ ఫిలీంను తెరకెక్కిస్తున్నారు. యాక్టర్స్ దూలం తిరుపతిగౌడ్, క్రితిక, శ్రీకోడి శ్రీనివాస్, పురుషోత్తం, జగదీష్, హరీష్, కెమెరామెన్ సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

ఉన్నత చదువుతోనే ఉన్నత స్థాయికి ఎదుగుతారు

వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు పూర్ణిమ



నవతెలంగాణ - జమ్మికుంట : విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివితేనే ఉన్నతమైన జీవితం లభిస్తుందని జమ్మికుంట వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు పూర్ణిమ అన్నారు. గురువారం స్థానిక కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వాసవి వనితా క్లబ్ తరపున పదోతరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పరీక్షల మెటీరియల్ అందించారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు వనిత వాసవి క్లబ్ తరపున చక్కటి పురస్కారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమా, ఉపాధ్యాయులు రమేష్, సంతోష్ కుమార్, అవినాష్, ఐలయ్య స్రవంతి పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HUZURABAD
I.A.No. 1572 of 2024
In
O.S.No. 372 of 2023
BETWEEN:
Sardani Thirupathi S/o Rajaiah, aged about 41 yrs, Occ: Agriculture and Business, R/o Bommakal Village in Saidapur Mandal of Karimnagar District
....Petitioner/Plaintiff
AND
1.Gollapalli Kanukaiah S/o Rajeeru, aged about 51 yrs, Occ: Agriculture,
2.Gollapalli Koteshwar S/o Kanukaiah, aged about 31 yrs, Occ: Govt. Employee,
3.Gollapalli Mallikamma W/o Kanukaiah, aged about 46 yrs, Occ: Household, all are R/o Bommakal Village in Saidapur Mandal of Karimnagar District
... Respondents/Defendants
NOTICE
Gollapalli Koteshwar S/o Kanukaiah, aged about 31yrs, Occ: Govt. Employee,
Defendant/Respondent No.2
To the General public is hereby informed that the above named plaintiff filed the above suit before **THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HUZURABAD** for the relief of That I have filed the above suit for damage of Rs. 10,00,000/- against the defendants who damaged my Srigandham and Malabarvepa Plantation. The said case stands posted on 06-01-2025 Gollapalli Koteshwar S/o Kanukaiah Respondent/ Defendant No.2 for appearance. If any body is having any objection or claim they may appear before the Hon'ble Court on the above said date and file objections if any.
//By the Order of the Court//
Sd/-,
AMBALA RAJU,
Advocate Ts High court and Sultanabad.
(Counsel for the Plaintiff)

IN THE COURT OF THE HON'BLE IV ADDL, JUNIOR CIVIL JUDGE(EXCISE) AT KARIMNAGAR
O.S.No 341 OF 2020
Between:-
Madugula Kista Reddy
...Plaintiff
AND
Madugula Ratnakar Reddy & Others
...Defendants
To.
D3 Madugula Padma W/o Kankanala Manohar Reddy, age, 41 years, Occ: House hold, R/o Chakunta village of Choppadandi mdl,Karimnagar.
Whereas the plaintiff filed the above suit against you for partition and separate possession Summons were sent to you returned un-served.
Therefore take notice that the above suit is **posted on 07-01-2025** for your appearance and counter if any. If you failed to appear in person or through pleader **on 07-01-2025 at 10-30 AM** above said court, the subject matter will be heard and determined in your absence.
// By Order of court //
Sd/-
Erram Raja Reddy
Advocate,
R/o H.No. 10-3-322/2, Mahashakthipura, Vidyanagar, Karimnagar.Cell: 9849219071

IN THE COURT OF THE HON'BLE IV ADDL JUNIOR CIVIL JUDGE (EXCISE) AT KARIM NAGAR
O.S.No. 66 OF 2024
Between:-
1]. Kurikyala Sathaiah
2]. Kurikyala Laxmi
3]. Kurikyala Vijaya
4]. Kurikyala Sai Sukesh
...Petitioners.
AND
1].The Tahasildar,Kothapally (H) Mandal
2]. To Whom so ever it may concern
...Defendants.
To,
To Whom so ever concern.
This is inform all the public in general the plaintiffs have filed the above **suit for declaration of legal heirs of late Suresh.**
That the above said suit is **posted on 24-12-2024 at 10:30 AM.** For your appearance and counter if any before the above said court. If anybody having objections in the above matter may attend in person or through an advocate on the date and time mentioned above. Otherwise the matter will be decide by the Hon'ble court accordingly.
// By order of the court //
Sd/-
M.A. BAIG
Advocate,
FlatNo.104,SrilathaApartment, Vavilalapally, Karimnagar.
Cell: 8125519758

Buldana Urban Co.Op Credit Society Ltd., Buldana. R.No.267 (Multistate), Branch :- Karimnagar
PUBLIC NOTICE
(Final Notice Of Debt Recovery Before Taking Action Under Section 84 Of The Arbitration And Conciliation Act,1996)
Borrower
Notice Taken :- 1. Name :- M/S. KESARI PROJECTS LLP
Address :- 18-8-36E1, Madhura Nagar, Beside Municipal Park, Thirupathi, Chittoor, Andhrapradesh.
Guarantors
2. Name :- Arjun Karwa, Address :- 4-2-74, Shastri road, Karimnagar.
3. Name :- Krishna Karwa, Address :- 4-2-74, Shastri road, Karimnagar.
4. Name :- Kamal Kishore Mundada, Address :- 2-10-1379, Jyothinagar, Karimnagar.
5. Name :- Aditya Partani, Address :- 1-2-19 & 20, flat no. 403, Emerald Park, Gagan Mahal road, Domalguda, Hyderabad.
6. Name :- Ashok Vyas, Address :- 1-5-287, Kaman Road, Karimnagar.
7. Name :- Gurram Swetha Reddy, Address :- Flat no. 302, Nest Appartment, Kapadia Lane, Somajiguda, Nampally, Hyderabad.
8. Name :- Subodh O Kakani, Address :- 681-3 Shivajinagar, At PO. Dharmabad, Dist. Nanded.
9. Name :- Bhagwan Das Karwa, Address :- 4-2-74, Shastri road, Karimnagar.
10. Name:-Nandkishore Mundada, Address :- 2-10-1379, Jyothinagar, Karimnagar.
11. Name :- Venugopal Karwa, Address:- 8-6-360/1/C/A/1, Kesri Krishna Kunj, Alkapui, Karimnagar.
12. Name :- Chandra Prakash Partani, Address :- 1-2-19 & 20, flat no. 403, Emerald Park, Gagan Mahal road, Domalguda, Hyderabad.
13. Name :- Aravind Vyas, Address :- 1-5-287, Kaman Road, Karimnagar.
14. Name :- Gurram Chandrashekar Reddy, Address :- Flat no. 302, Nest Appartment, Kapadia Lane, Somajiguda, Nampally, Hyderabad.
15. Name :- Purushotham Kankani, Address :- Flat No.406, Tirumala Sai Residency, Chandra Colony, Cantonment Bellary, Bellary Cantonment, Hagaribommanahalli Bellary, Karnataka.
16. Name :- Laxmikant Hiralal Bajaj, Address :- 79/7B Near Vasvi School, Behind Durga Milk Dairy, Cantonment Bellary, Bellary Cantonment, Hagaribommanahalli Bellary, Karnataka.
17. Name :- Karangula Savithri, Address :- 2-7-61, Gadi Road, Patel Gally, Kammareddy, Nizamabad.
Notice Given :- Buldana Urban Co.op Credity Society Ltd.Buldana, (Multistate) R.No.267, Br.Karimnagar.
Through-- Branch Manager :- Arjun Kumar Mundada
You are informed by this public notice that, from the branch of the institution to which you will give notice on date- 25/10/2019 having taken a personal loan of Rs. 10,00,00,000/-. You will take notice No. 2 to 17 are surety for the said loan. At the time of taking loan, Notice taken No. 2 to 17 as guarantors and notice taken No. 1. has furnished the necessary documents as a borrower. However, due to non-repayment of the loan amount as per the agreement, the said loan as become overdue and on the date - 30/11/2024 of Rs.12,21,06,969/- recovery with interest is outstanding. Due to the non-delivery of the debt recovery notice to the address provided at the time of taking the loan, this public notice informs you that if you do not pay the full amount of the loan within 15 days from the publication of the said notice, action will be taken against you U/s 84 of the Arbitration And Conciliation Act 1996, It should be noted that all costs and consequences incurred in such a situation will remain our responsibility.
Date :- 11/12/2024
Place :- Karimnagar
Sd/-
Branch Manager
Buldana Urban Co.op Credity Society Ltd.Buldana (Multistate) R.NO.267, Karimnagar.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జగిత్యాల
శుక్రవారం డిసెంబర్ 13, 2024 www.navatelangana.com

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ - మెట్ పల్లి

మెట్‌పల్లి మండలం వేంపేట్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా, పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలోని పలు వార్డులో ఇళ్లలేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తి స్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలన్నారు. ప్రజ పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. అనంతరం యాప్‌లో లబ్ధిదారుల వివరాలను, ల్యాండ్ డాక్యుమెంట్ల వివరాలను కలెక్టరు దగ్గర ఉండి నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ, రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.

పంచాయతీ పోరుకు సిద్ధం

- వార్డుల వారీగా ఓటరు జాబితా తయారు
- జిల్లాలో 380 గ్రామ పంచాయతీలు, 3572 వార్డులు

నవతెలంగాణ-మల్యాల

పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వెలువడిన ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేపట్టారు. పోలింగ్ కేంద్రాల ఎంపిక ప్రక్రియ చేపడుతున్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ అధికారులు విడుదల చేశారు. ఈనెల 13వరకు పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను తెలియజేయాలని అధికారులు సూచించగా, ఆ తర్వాత తుది నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.

గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం గత జనవరి 30తో ముగిసింది. ఫిబ్రవరి1 నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. మొదట ఆరు నెలల పాటు ప్రత్యేక అధికారుల పాలన ఉంటుందని ప్రకటించినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవటంతో మరో ఆరు నెలలుగా పొడిగించారు. దీంతో ప్రత్యేక అధికారుల పాలన మొదలై పది నెలలు దాటింది. ఎన్నికల నిర్వహణకు ఈనెలలో షెడ్యూల్ వెలువడితే జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయని అధికారులు భావిస్తున్నారు.

జిల్లాలో 380 గ్రామ పంచాయతీలు..

జగిత్యాల జిల్లాలో 380 గ్రామ పంచాయతీలు న్నాయి. వాటి పరిధిలో 3572 వార్డులను అధికారులు గుర్తించారు. పంచాయతీల్లో ఎన్నికలను



నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నారు. పోలింగ్ నిర్వహణకు 3572 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు చేపడుతున్నారు. పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. పోలింగ్ కేంద్రాలపై ఈనెల 13 వరకు అభ్యంతరాలుంటే ఫిర్యాదులు చేయాలని పేర్కొన్నారు. అనంతరం పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించనున్నారు. జిల్లాలో మొత్తం 380 గ్రామ పంచాయతీల్లో 3572 వార్డులుగా గుర్తించారు. జిల్లాలోని 20 మండలాల్లో 599487 మంది ఓటర్లను గుర్తించారు. ఇందులో 285791 మంది పురుష ఓటర్లు, 285791 మంది మహిళ ఓటర్లు, 14 మంది ఇతరులున్నారు.

రాజకీయ ప్రతినిధులలో సమాశాలు..

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 మండలాలోని రాజకీయ నాయకులతో ఓటర్ల జబితా వివరాలు, అభ్యంతరాలపై ఎంపీడీవోలు సమావేశం నిర్వహించారు. నేడు జిల్లా కలెక్టరేట్‌లో వివిధ పార్టీల నాయకులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరగనుంది.

ఆశావహుల ఎదురుచూపు..

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధంగా ఉండగా, నోటిఫికేషన్ ఎప్పుడు వస్తోందా..? అని ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. ఈనెల చివరి వారం ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఇప్పటికే ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, సర్పంచ్ పదవుల్లో బరిలో ఉండేందుకు కసరత్తులు చేపడుతున్నారు. గతంలో చాలా పంచాయతీల్లో ఏకగ్రీవ ఎన్నికలు జరుగగా, ఈసారి అంతసులువు కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు నజరాలను ప్రకటించినా ఏకగ్రీవ ఎన్నిక జరిగిన పంచాయతీలకు ఎలాంటి నజరానాలు ఇవ్వకుండా అప్పటి ప్రభుత్వం మొండిచేయి చూపింది. ఇదిలా ఉండగా, గతంలో ఇద్దరు సంతానం కంటే ఎక్కువ ఉన్న వారు అనర్హులుగా ఉండటం. ఈ సారి ఆ నిబంధన ఎత్తివేయటంతో గ్రామాల్లో ఆశావాహులు పెరిగే అవకాశాలు లేకపోలేదు. ఎన్నికల్లో ఎలాగైనా నిలబడి ఎంతైనా ఖర్చు చేసి విజయం సాధించాలన్న పట్టుదలతో చాలా మంది ఇప్పటికే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల నోటిఫికేషన్ కోసం అంతా ఎదురు చూస్తున్నారు.

ఎల్లమ్మ దేవాలయాన్ని ఎండోమెంట్‌లో కలపద్దు

రోడ్డుపై బైఠాయించి వెల్లుల్ల గ్రామస్తులు నిరసన



నిరసన తెలుపుతున్న వెల్లుల్ల గ్రామస్తులు

నవతెలంగాణ - మెట్‌పల్లి

మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకురావడానికి గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎల్లమ్మ దేవాలయాన్ని ఏదావిధిగా కొనసాగించాలని కోరుతూ గురువారం గ్రామస్తులు, భక్తులు పాత బస్ స్టాండ్ వద్ద నిరసనకు దిగారు. ఎండోమెంట్ పరిధిలో నుండి ఎల్లమ్మ దేవాలయానికి విముక్తి కల్పించాలని నినాదాలు చేశారు. 40 సంవత్సరాలుగా భక్తుల అవసరాలకు అనుగుణంగా, దాతల సహకారంతో ఎల్లమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేశామని, ఎల్లమ్మ పేరున భూమి కూడా కొందరు దాతలు ఇచ్చారన్నారు. ఇలా గ్రామస్తులందరు కష్టపడి అభివృద్ధి చేస్తే కొందరు స్వార్థపరులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎల్లమ్మ దేవాలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకురావడం దారుణం అన్నారు. గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది దీంతో సీఐ నిరంజన్ రెడ్డి , డీఎస్ఓ వసంత వారితో మాట్లాడి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసు కెళ్తామని ఆందోళనకారులకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.

క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయి

ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ రవి కిరణ్



క్రీడాకారులకు ప్రశంస పత్రాలు అందజేస్తున్న ఎంపీడీవో, ఎస్సై

నవతెలంగాణ-పెగడపల్లి

క్రీడాలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రవి కిరణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి పోటీలు ముగింపు కార్యక్రమంలో వివిధ వివిధ క్రీడాల్లో ప్రతిభ కనబరిచిన 84 మంది క్రీడాకారులకు ప్రశంసా పత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాలు స్నేహభావాన్ని కల్పిస్తాయని గెలుపు ఓటమి సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సులోచన, హెచ్ఎం లలిత, నాయకులు కడారి తిరుపతి, సంధి మల్లారెడ్డి,చెట్ల కిషన్, శ్యాంసుందర్ రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, ఇరుగురాల భూమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, పీఈటి రమేష్ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

షాక్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం..

వ్యక్తి సజీవ దహనం

నవతెలంగాణ-మల్యాల

షాక్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి వ్యక్తి సజీవ దహనం అయిన ఘటన మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గాతం తిరుపతి (37) తన ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ క్రమంలో మంటలు చెలరేగి సజీవ దహనమయ్యాండు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పి వేశారు. కాగా తిరుపతికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

వయోధికులకు మరిన్ని సేవలు

దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సంచాలకురాలు శైలజ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

రాష్ట్రంలో గడచిన పదేళ్లలో వయోధికుల సంఖ్య అరకోటికి చేరుకుందని రాష్ట్ర దివ్యాంగుల, వయోధికుల సంక్షేమ శాఖ సంచాలకురాలు బి. శైలజ అన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ తొమ్మిదో ఆవిర్భావ దినోత్సవం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా శైలజ హాజరై మాట్లాడారు. కేరళకు వెళ్లి అక్కడ అమలవుతున్న హెల్ప్‌లైన్ సేవలను అధ్యయనం చేసి, రాష్ట్రంలోనూ ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. అనంతరం అసోసియేషన్‌రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింహారావు మాట్లాడుతూ.. వయోధికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. పురుష వయోధికులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి సౌకర్యం, ప్రత్యేక వయోధికుల సంక్షేమశాఖ ఏర్పాటు, వయోధికులకు ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రయివేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు, వయోధికులకు ప్రత్యేక హెల్ప్ లైన్ నిర్వహణ, అన్ని నగరాల్లో, పట్టణాల్లో, గ్రామాల్లో, వయోధికుల డే కేర్ సెంటర్ల ఏర్పాటు, హైదరాబాద్, జిల్లా కేంద్రాల్లో సీనియర్ సిటిజెన్ల భవనాల నిర్మాణాలకు స్థలాలు, నిర్మాణాలకు నిధులు కేటాయించాలన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి



మాట్లాడుతున్న నాయకులు

చంద్రకుమార్ మాట్లాడుతూ.. ప్రతి గురువారం వయోధికులకు ఉచిత న్యాయ సలహా సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఓ.యూ.విశ్రాంత ఆచార్యులు మానస చెన్నప్ప, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.హన్మంతరెడ్డి, ఎండి. యాకూబ్, కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, రాజయ్య చిలుక గంగారాం, అల్లూరి బాపురెడ్డి పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-పెగడపల్లి

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి గురువారం వివిధ వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీ 2వ సాధారణ ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ భాగంగా మండల పరిధిలో (23) గ్రామ పంచాయతీలలో 216 పోలింగ్ స్టేషన్ల వివరాలను ఎంపీడీవో గుర్తించి తెలియజేశారు. ఈ పోలింగ్ బూత్‌లో ఎలాంటి అభిప్రాయాలు ఉన్నా నాయకులు తెలుపాలని, 13వ తేదీన ఫిర్యాదులను పరిశీలించి 16వ తేదీన కలెక్టర్ అప్రూవల్ తీసుకొని 17వ తేదీ తుది జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ వివిధ పార్టీ నాయకులు లోక మల్లారెడ్డి, అంజయ్య, సిహెచ్ కిషన్, శ్యాంసుందర్‌రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, ఇరుగురాళ్ల భూమేశ్వర్, కొత్తూరు బాబు, నక్క గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



బహుమతి అందిస్తున్న అధికారులు

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండలంలోని స్థానిక తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ 2024 క్రీడల నిర్వహణలో భాగంగా మహిళల, పురుషుల విభాగంలో వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్ క్రీడల పోటీల విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ స్వాతి, ఎంఇఓ జయసింహారావు, ఎంపీఓ ప్రవీణ్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రామాలయం కమిటీ ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం అనంతరం నూతన కమిటీ సభ్యులు

నవతెలంగాణ - మెట్‌పల్లి

కోదండ రాముడి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు.గురువారం మెట్‌పల్లి పట్టణంలోని ఎస్సారెస్పీ కోదండ రామాలయ నూతన అధ్యక్షుడిగా కమిటీ సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారం చేశారు. ఎంతో చరిత్ర కలిగిన శ్రీ కోదండ రాముడి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఆలయ అభివృద్ధిలో ఎలాంటి రాజకీయాలకు పాల్పడకుండా నిస్వార్థంగా సమిష్టిగా కృషి చేయాలని కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. కమిటీ సభ్యుల ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నాయకులు ,కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుంది

- జగిత్యాల డీఎస్పీ రఘుచందర్
- నవచేతన సంచార పుస్తకాలయం ప్రారంభం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొంతుందని జగిత్యాల డీఎస్పీ రఘుచంధర్ అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీసు స్టేషన్ వద్ద నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయం ప్రదర్శనను జగిత్యాల పట్టణ సీఐ ఎస్.వేణుగోపాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రఘుం చందర్ మాట్లాడుతూ.. పుస్తకాలు చదవడం వల్ల కొత్త విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు. ప్రపంచంలో జరుగుతున్న జరిగిన విషయాలు, వ్యక్తిత్వ వికాసం, చైతన్యానికి సంబంధించిన అన్నిటికి మూలాధారం పుస్తకమేనని పేర్కొన్నారు. పుస్తకాలు చదవడం ద్వారా ప్రపంచ విజ్ఞానం తెలుసుకోవచ్చు అన్నారు. ప్రజలు సెల్‌ఫోన్ మోజులో పడి పుస్తకాలు చదవడంలో చాలా వెనుకబడి పోతున్నారన్నారు. ఈ సందర్భంగా నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయంలో విజ్ఞానం, వినోదం, సైన్స్, సాహిత్యం, బాలల కథలు, నవలలు, గణితం, ఆధ్యాత్మికం, పర్సనాలిటీ, సాంకేతికత, సామాజిక అంశాలకు చెందిన



పుస్తక ప్రదర్శను ప్రారంభిస్తున్న డీఎస్పీ

పుస్తకాలు పిల్లలకు, పెద్దలకు ప్రతీ ఒక్కరికీ ఎంతగానో విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు ఇందులో లభిస్తాయని రఘుచందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వంశి, నవచేతన విజ్ఞాన సమితి సంచార పుస్తకాలయ ఇన్‌చార్జి సీహెచ్ గోపాలకృష్ణ, అసిస్టెంట్ జి.ప్రభాకర్, డ్రైవర్ యాదయ్య పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటరు లిస్టులో

అనర్హులను తొలగించాలి

ఆర్డీవోకు పీఆర్టీయూ టీఎస్ నాయకులు



వినతి పత్రం అందజేస్తున్న పీఆర్టీయూ నాయకులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ లిస్టులో అనర్హులను తొలగించాలని జగిత్యాల ఆర్డీవో మధుసూధన్‌కు పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శు బోయినపల్లి ఆనందరావు, యాళ్ళ అమర్‌నాథ్‌రెడ్డి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో భాగంగా అర్హులైన ఉపాధ్యాయులు ఓటరుగా నమోదు చేసుకున్నారన్నారు. కానీ ఇందులో అర్హత లేకున్నా కొంతమంది ప్రయివేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు ఫామ్-19 సమర్పించి ఉన్నారని, కావున అర్హత లేని ప్రయివేట్ ఉపాధ్యాయుల ఫామ్ - 19 లను క్షుణ్ణంగా పరిశీలించి వారిని ఓటరు లిస్టులో నమోదు చేయకుండా చూడాలన్నారు.

గురుకుల పాఠశాలలపై నిర్లక్ష్యం సరికాదు

- ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కమిటీ అధ్యక్షుడు దూమాల గంగారం

నవతెలంగాణ-సారంగపూర్

గురుకుల పాఠశాలలపై ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరి సరికాదని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ అధ్యక్షుడు దూమాల గంగారం అన్నారు. కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు బుధవారం అస్వస్థకు గురైన నేపథ్యంలో సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ. బాలికల గురుకుల విద్యాలయాన్ని గురువారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేజీబీవీలో నీటి వసతులు సరిగా లేవని, విద్యార్థినులు పూర్తి స్థాయిలో వసతులు లేక తీవ్రమైన చలిలో చన్నీటితో స్నానాలు చేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని విద్యార్థి నులు వాపోయారన్నారు. ప్రిన్సిపాల్, ఎంఈఓలు చలికాలం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న బెడ్ షీట్స్, బ్లాంకెట్స్ ఇవ్వలేదన్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, డీఈవోల దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్‌మాదిగ, బీర్పూర్ మండల ప్రధాన కార్యదర్శి నారపాక ప్రభాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చాతరాసి లక్ష్మిరాజం పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను

పకడ్బందీగా నిర్వహించాలి

మున్సిపల్ కమిషనర్ మోహన్



సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్

నవతెలంగాణ - మెట్‌పల్లి

మెట్‌పల్లి మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.గురువారం మున్సిపల్ పరిధిలోని మూడవ నాలుగవ వార్డులలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలించారు. ఇల్లు లేని నిరుపేదలు సమర్పించిన దరఖాస్తు ఆధారంగా మున్సిపల్ సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల సర్వే పగడ్బందీగా చేపట్టడం జరుగుతుందన్నారు. పథకం కింద పూర్తిస్థాయి అర్హత ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇళ్ళను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని సిబ్బందినీ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అక్షయ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ , మెప్మా టీఎంసీ సోమిడి శివ, వార్డు ఆఫీసర్స్ గజేందర్,నవీన్,ప్రగతిప్రజలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-రాయికల్

ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఈనెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పలు క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శారీరక ధృఢత్వానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. చిన్నప్పటి నుంచి క్రీడల్లో మెలకువలు నేర్చుకొని, విద్యతోపాటుగా క్రీడా రంగంలో అభివృద్ధి సాధించాలని విజేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్, ఎంఈఓ శ్రీపతి రాఘవులు, మున్సిపల్ మేనేజర్ బి.వెంకటి,11వ వార్డు కౌన్సిలర్ మ్యాకల అనురాధ,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



బహుమతులు ప్రదానం చేస్తున్న చైర్మెన్

ఘనంగా వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలు



జాతరలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర (ధర్మారం) స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ డెలిగేట్ సుజిత్‌రావు, మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కూన గోవర్ధన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షుడు కొడిమ్యాల దీపక్ రాజ్, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, మండల సేవాదళ్ అధ్యక్షుడు గూడ సొల్లు ముత్యం రెడ్డి,మండల ఫిషర్మాన్ అధ్యక్షుడు మగ్గిడి నందం, మండల యూత్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్బా రాహుల్, బైండ్ల శ్రీకాంత్, బస సాయన్న, వెంకటేష్, రంజిత్, వల్గొట్ నరేష్, గడసాంద పరమేష్, కనుక దినేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


ఆందోళన వ్యక్తం చేస్తున్న ఎస్సీ కార్పొరేషన్ లబ్దిదారులు

ఎస్సీ కార్పొరేషన్ మోసం..

- లబ్దిదారులకు తక్కువ నెలల సూడి గేదెలు ఇచ్చే ప్రయత్నం
- ఈనే వరకు పోషించలేమని రైతుల ఆందోళన

ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ కింద డైరీ ఫామ్ కోసం ఎంపికైన లబ్దిదారులను హర్యానాకు తీసుకెళ్లి, నిబంధనలకు విరుద్ధంగా తక్కువ నెలలు సూడి ఉన్న గేదెలను అందించేందుకు అధికారులు చేసిన ప్రయత్నం తీవ్ర విమర్శలకు దారి తీసింది. కేవలం రెండు నెలలు సూడి ఉన్న ఆవులను తీసుకుంటే ఈనే వరకూ పోషించలేమని, తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని లబ్దిదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- నవతెలంగాణ, చందుర్తి

2020-21 సంవత్సరంలో చందుర్తి మండలంలోని మర్రిగడ్డ, నర్సింగపూర్ గ్రామానికి చెందిన రైతులు ఎస్సి కార్పొరేషన్ యూనిట్ కింద డైరీ ఫామ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.దీనికిగాను ఎంపికైనా మర్రిగడ్డ గ్రామానికి చెందిన గసికంటి రాజు, నర్సింగపూర్ గ్రామానికి చెంది స్వామి,బండపల్లి కి చెందిన తిరుపతితో పాటు వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం, ఎదుగాట్ల, హన్మజిపేట గ్రామాలకు చెందిన 24 మంది లబ్దిదారులకు ఆవుల పంపిణీ కోసం ఈ నెల 8న, హర్యానా రాష్ట్రంలోని రోహతక్ ఖురాన డైరీకి సంబంధిత అధికారులు తీసుకెళ్లారు. దీంతో లబ్దిదారులకు సూడితో ఉన్న ఆవులను ఇవ్వం మీరు ఇచ్చే డబ్బులకు ఈ గేదెలు ఇవ్వడం కుదరదు. రెండు నెలల సూడితో ఉన్న ఆవులను ఇస్తామని చెప్పడంతో తమకు ఆ ఆవులను అన్ని రోజులు పోషించడం కుదరదని తిరుగు ప్రయాణం అయ్యారు.

సూడితో ఉన్న గేదెలు ఇవ్వాలి

కార్పొరేషన్ కింద ఎంపికైన లబ్దిదారులకు ఎనిమిది నెలల సుడితో ఉన్న గేదెలు ఇవ్వాలి కానీ రెండు నెలల సూడితో ఉన్న గేదెలు ఇవ్వరాదు. దీంతో లబ్దిదారులపై అదనపు భారం పడే అవకాశం ఉంది.

వెటర్నరీ అధికారులు మోసం చేశారు..

తమను హర్యానా తీసుకెళ్లి వెటర్నరీ అధికారులు 24మంది లబ్దిదారులను మోసం చేసారని లబ్దిదారులు తిరుపతి, రాజు, స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు అక్కడి డైరీఫామ్‌తో ఒప్పందం చేసుకొని రెండు నెలల గేదెలు పంపిణీ చేస్తే అవి ఈనడానికి సమయం పడుతుందన్నారు. దీంతో తాము నష్టపోతామని అధికారులు చొరవ చూపి సూడితో ఉన్న గేదెలను ఇవ్వాలని కోరుతున్నారు.

ఆర్టీసీ డ్రైవర్ బీసి కనకయ్య మృతి

నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు



నవతెలంగాణ - చిగురుమామిడి :

మండల కేంద్రానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బీసి కనకయ్య అనారోగ్యంతో బుధవారం సాయంత్రం తన నివాసంలో మృతి చెందారు. ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.కనకయ్యకు సీపీఐ నాయకులు నివాళులు అర్పించి...ఆయన భౌతిక కాయంపై ఎర్ర జెండాను కప్పి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. చిగురుమామిడి, హుస్నాబాద్ మండల కార్యదర్శులు నాగెల్లి లక్ష్మారెడ్డి, గడిపే మల్లేషం మాట్లాడుతూ.. కనకయ్య పార్టీ బలోపేతం కోసం శ్రమించారని, బడుగు బలహీన వర్గాల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు తెలియజేస్తూ...సమస్యల పరిష్కారానికి కృషి చేసేవాడని గుర్తుచేసుకున్నారు. కనకయ్య మృతి పార్టీకి తీరని లోటని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్ర కోల రాజయ్య, సిపిఐ సీనియర్ నాయకులు గడ్డం రామిరెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ తేరాల సత్యనారాయణ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అల్లెపు జంపయ్య, ప్రజాపక్షం రిపోర్టర్ రాజమౌళి, రావుల మోహన్, రొడ్డ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి ఎస్ఐగా అంజయ్య బాధ్యతలు

ఐదు నెలలుగా స్టేషన్‌కు హౌస్ ఆఫీసర్ లేక అవస్థలు

నవతెలంగాణ - చందుర్తి



ఐదు నెలలుగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు హౌస్ ఆఫీసర్ లేక సమస్యలపై వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ఎస్ఐ లేకపోవడంతో సీఐపై అదనపు భారం పడింది. వేములవాడలో పని చేసిన గురువారం చందుర్తి ఎస్ఐగా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో శాంతి భద్రతల రక్షణ కోసం పని చేస్తానన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి, పేకాట, బహిరంగంగా మద్యపానం వంటివాటిపై తీవ్రంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. అంజయ్య 2003లో చందుర్తి మండలంలో స్పెషల్ బ్రాంచ్‌లో పని చేశాడు. మళ్లీ ఇదే స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. దీంతో ఈ ప్రాంతంపై తనకు అనుభవం ఉందని ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు.

రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూషం రమేష్



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

సిరిసిల్ల పట్టణం బివై నగర్, సుందరయ్య నగర్ ఇంద్రనగర్, పద్మనగర్‌లో నిరుపేదలకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన నివేషణ స్థలాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ హక్కు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అమృతలాల్ శుక్లా కార్మిక భవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్లలో దాదాపు 45ఏండ్ల కిందట నిరుపేదలకు బివై నగర్, సుందరయ్య నగర్, పద్మ నగర్,ఇందిరానగర్, రాజీవ్ నగర్ ప్రాంతాలలో ప్రభుత్వం నివేషణ స్థలాల పట్టాలు ఇచ్చారన్నారు. ఈ స్థలాలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలని ఎన్నో ఏండ్ల నుండి పోరాటాలు చేస్తున్నారని, గత ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ స్థలాలకు రిజిస్ట్రేషన్ హక్కులు కల్పించాలన్నారు. ఈ దిశగా మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎగబట్టి ఎల్లారెడ్డి, పట్టణ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్, నాయకులు నక్క దేవాదాస్, ఉడుత రవి, కోల శ్రీనివాస్, సందుపట్ల పోచమల్లు పాల్గొన్నారు.

14న కామన్ డైట్ ప్రారంభోత్సవానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- పిల్లల తల్లిదండ్రులను కార్యక్రమానికి ఆహ్వానించాలి
- పౌష్టికరమైన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ
- కామన్ డైట్ మెనూ అమలుపై అధికారులతో సమీక్ష



నవతెలంగాణ - సిరిసిల్ల

డిసెంబర్ 14న కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమ ప్రారంభోత్సవంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ మాట్లాడుతూ విద్యార్థులకు కామన్ డైట్ ప్లాన్ డిసెంబర్ 14నుంచి అమలులోకి వస్తుందని, కామన్ డైట్ ప్లాన్‌పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించి ప్రారంభోత్సవ కార్యక్రమం చేయాలని కలెక్టర్ సూచించారు. డిసెంబర్ 14న కామన్ డైట్ ప్రారంభోత్సవం జరుగుతుందని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని, హాస్టల్స్‌లో కామన్ డైట్ వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి హాస్టల్‌లో ఒకే రకమైన ఆహారం విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. కిచెన్, డైనింగ్ ఏరియా నిర్వహణ మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ 14న ఉదయం 11గంటలకు వీఐపీ రెసిడెన్షియల్ పాఠశాలలకు చేరుకుంటారని, 11నుంచి 12గంటల వరకు పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని, 12నుంచి 12.30గంటల వరకు పిల్లలతో ఇంటరాక్షన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అనంతరం కామన్ డైట్‌ప్లాన్ సంబంధించిన హాండ్ బుక్ ముఖ్య అతిథి ఆవిష్కరించి ప్రసంగిస్తారని, అనంతరం 1 గంటలకు ముఖ్య అతిథి, పిల్లలు పిల్లలు తల్లి దండ్రులతో పాటు భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. శనివారం కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున ఆరోజు నాన్ వెజ్ ఆదివారం మెనూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మెటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచినట్లు, పాఠశాలలో చదివి విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందనే సందేశం ముఖ్య అతిథి మాట్లాడేలా చూడాలని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం గురించి తల్లిదండ్రులకు కామన్ డైట్ లాంచ్ సందర్భంగా తెలియజేయాలన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒకే డైట్ ప్లాన్ అమలు అవుతుందని, పిల్లలకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాఠశాలలకు సరుకులు ఏ విధంగా వస్తున్నాయి. కిచెన్‌లో ఏ విధంగా భద్రపరచాలి, విద్యార్థులకు రుచికరమైన ఆహారం తీసుకోవాల్సిన చర్యలు అంశాలపై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కిచెన్, డైనింగ్ ఏరియాలను శుభ్రం చేయాలని, ఆ ప్రాంతాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఈవో జగన్మోహన్ రెడ్డి, రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్‌సీవోలు, ప్రిన్సిపాల్, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని


రాష్ట్ర స్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ - తంగళ్ళపల్లి

మ్యాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో మోడల్ స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపికయింది.ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలలో భాగంగా తెలంగాణ మాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో సిరసిల్లలోని నిర్వహించిన జిల్లా స్థాయి ప్రతిభా పరీక్షలో మండలంలోని మండేపల్లి మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థిని ఎం.అక్షయ పదవ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఈనెల 18న హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలు అక్షయ పాల్గొననున్నట్లు ఒక ప్రకటనలో ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజా నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ విట్టల్,ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఏఎస్పీ చంద్రయ్య
- పరీక్షల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ
- మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ ,ఏఎస్పి చంద్రయ్య

నవతెలంగాణ - సిరిసిల్ల

ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని కేంద్రాల్లో గ్రూప్ -2 నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఏఎస్పీ చంద్రయ్య ఆదేశించారు. గ్రూప్ -2 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అబ్జర్వర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపర్ ఇండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, లోకల్ రూట్ ఆఫీసర్లకు గురువారం శిక్షణ ఇచ్చారు. పరీక్ష కేంద్రంలో నిర్వర్తించాల్సిన విధులపై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, టీజీ పీఎస్సీ ఆదేశాల మేరకు జిల్లాలో 15 డిసెంబర్ 2024 ఆదివారం ఉదయం 10నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3నుంచి 5.30 వరకు, 16-12-2024 సోమవారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. పరీక్షకు మొత్తం 7163 మంది పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని స్పష్టం చేశారు.

జిల్లాలో 26 కేంద్రాలు..


ఉదయం 09.30 గంటల తరువాత, మధ్యాహ్నం 02.30 గంటల తరువాత అభ్యర్థులకు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం అబ్జర్వర్స్ 26, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 26 చీఫ్ సూపర్ ఇండెంట్స్ 26 ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పరిశుభ్రత పనులు చేయించాలని, సెస్ అధికారులు కరెంట్ సరఫరాలో లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

ఒక రోజు ముందే చూసుకోవాలి

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరీక్ష కేంద్ర చిరునామా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు పరీక్ష రోజు నిర్దేశించిన సమయాన్ని కంటే ముందే చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులు మినహా ఏమీ వెంట తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపర్డెంట్లు , ఆర్సీఓ, జేఎన్టీయూ అగ్రహారం కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



మండల కేంద్రంలోని డబుల్ బెడ్రూం కాలనీలో నివసిస్తున్న కడమంచి పాపయ్య కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. సొంత ఇల్లులేని పాపయ్య స్థానిక గిద్దచెరువులో గుడిసె వేసుకొని పాములు పట్టడమే కాకుండా, శ్మశాన వాటికలో కాటి కాపరిగా పని చేస్తూ పాములు పట్టుకుంటూ తమ భార్య పిల్లలతో జీవించేవాడు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలోని ఇండ్లలో, ఇంటి పరిసరాలలో పాములు వస్తే పాపయ్యకు సమాచారం ఇవ్వగానే వెంటనే వచ్చి ఎలాంటి పామునైనా పట్టేవాడు. ఇల్లు లేని పాపయ్య కుటుంబానికి గత ప్రభుత్వం కేసీఆర్ కాలనీలో డబుల్ బెడ్రూం ఇవ్వగా అందులో నివాసం ఉంటున్నాడు. కొన్ని రోజుల కిందట రోడ్డుపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరగడంతో అప్పటి నుంచి అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ పాముల పాపయ్య మృతిచెందాడు. పాపయ్య మృతితో పాములను పట్టేవారు కరువయ్యారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి రిమాండ్



నవతెలంగాణ - గంభీరావుపేట :

తాళం వేసిన ఇండ్లలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని రిమాండ్ కు తరలించిన ఘటన గంబీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ. శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన కందుకూల సుమలత శ్రీకాంత్ దంపతులు ఇంటికి తాళం వేయడంతో బుదవారం గుర్తు తెలియని వ్యక్తులు ప్రవేశించి అందిన కాడికి దోచుకెళ్లారని గంభీరావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అదే గ్రామానికి చెందిన కందుకూల దస్తగిరి(22) గా గుర్తించి అట్టి వ్యక్తిని అరెస్ట్ చేసి గురువారం రిమాండ్ కి తరలించినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

సీఎం కప్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు



నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

మండలం కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ 2024 మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు గురువారం బొప్పాపూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఎండివో జి.సత్తయ్య, తహసీల్దార్ రాంచందర్, ఎంఈవో కృష్ణహరి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్‌లు బహుమతులు ప్రధానం చేశారు. కోకో మహిళా విభాగంలో మొదటి బహుమతిని అల్మాస్‌పూర్ జట్టు గెలుపొందింది. రెండవ స్థానంలో వెంకటాపూర్ జట్టు గెలుపొందింది. అదేవిధంగా కోకో పురుషుల విభాగంలో మొదటి స్థానం బొప్పాపూర్ జట్టు, రెండవ స్థానం బాకుర్‌పల్లె జట్టు దక్కించుకుంది. అలాగే కబడ్డీ మహిళా విభాగములో మొదటి స్థానం అల్మాస్‌పూర్ జట్టు, రెండవ స్థానం బొప్పాపూర్ జట్టు, కబడ్డీ పురుషుల విభాగంలో మొదటి స్థానం అల్మాస్‌పూర్ జట్టు, రెండవ స్థానం గొల్లపల్లి జట్టు అందుకున్నారు. వాలీబాల్ మహిళ విభాగంలో మొదటి స్థానం బొప్పాపూర్ జట్టు, రెండవ స్థానం అల్మాస్‌పూర్ జట్టు, వాలీబాల్ పురుషుల విభాగంలో మొదటి స్థానం బొప్పాపూర్ జట్టు, రెండవ స్థానం హరిదాస్‌నగర్ జట్టు దక్కించుకున్నారు. గెలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొంటారని ఎంఈవో కృష్ణహరి తెలిపారు.

చదరంగ క్రీడతో గ్రహణ శక్తి..


అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-కరీంనగర్

ప్రపంచంలో చదరంగ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని విశ్వఖ్యాతిని పొందవచ్చని, గ్రహణశక్తి, సామాజిక పరస్పర చర్యను మెరుగు పరుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్మదాపురంలో జరిగిన 68వ ఎస్జీఎఫ్ జాతీయ స్థాయి పాఠశాల అండర్-17 చదరంగ పోటీల్లో రజత పతకం సాధించిన వావిలాలపల్లి అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సుప్రీత్‌ను అల్ఫోర్స్ చైర్మెన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిల్లో పాల్గొనడానికి అవకాశాలు కల్పిస్తూ చేయూతస్తున్నామని చెప్పారు.

తగ్గని ఉల్లి, వెల్లుల్లి



- వెల్లుల్లి కిలో ధర రూ.400
- ఉల్లి ధర రూ.50పైమాటే

నవతెలంగాణ- జగిత్యాల

టింట్లో దాదాపు అన్ని కూరల్లో వాడే ఉల్లిగడ్డ ధర తగ్గడంలేదు. కిలో రూ.20లు ఉండాల్సిన ఉల్లి.. కొన్ని నెలలుగా రిటైల్ మార్కెట్‌లో రూ.50-60లకు విక్రయిస్తున్నారు. సాధారణంగా వర్షాకాలం ఎక్కువ ధర ఉంటుంది. శీతాకాలంలో ధర తగ్గుతుందని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే మిగులుతోంది. ఇక వెల్లుల్లి (ఎల్లిగడ్డ) సంగతి చెప్పనక్కర్లేదు. సామాన్యుడు కొనుగోలు చేయలేని స్థాయికి పెరిగిపోయింది. కిలోకు రూ.100-150 ఉండాల్సి ఉండగా.. ప్రస్తుతం మార్కెట్‌లో రూ.400 పలుకుతోంది.

తగ్గని ఉల్లి ధర..

కొన్ని నెలలుగా ఉల్లి ధర తగ్గడం లేదు. రిటైల్ మార్కెట్‌లో కిలో ఉల్లి రూ.50పైమాటే. సాధారణంగా వర్షాకాలం ఎక్కువ ధర ఉండే ఉల్లి ప్రస్తుతం శీతాకాలంలోనూ ధర తగ్గుముఖం పట్టడం లేదు. ధర తగ్గాక కొనుగోలు చేద్దామను కుంటున్న వారికి నిరాశే మిగులుతోంది. గత్యంతరం లేక తక్కువ మోతాదులో ఉల్లిని కొనుగోలు చేస్తున్నారు. నవంబరు నెలలో సాధారణంగా కిలో ఉల్లి ధర రూ.15నుంచి 20గా ఉంటుంది. అయితే ప్రస్తుతం రెండింతలు పెరిగింది. గడిచిన ఆరునెలలుగా ఉల్లి ధర పెరుగుతూనే ఉంది. సాదారణ పౌరుడు కొనలేని పరిస్థితి ఏర్పడింది.

వెల్లుల్లిది అదే దారి..

వెల్లుల్లి సంగతి చెప్పనక్కర్లేదు. సామాన్యుడు కొనలేని స్థాయికి ధర పెరిగిపోయింది. ప్రస్తుతం మార్కెట్‌లో వెల్లుల్లి కిలోకు రూ.400పలుకుతోంది. పావుకేజీ రూ.100ఉంది. స్థానికంగా పండించక పోవడం, దిగుమతిపై ఆధారపడటమే ధరలు తగ్గకపోవటానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడంతో ధరలు అమాంతం పెరగడానికి కారణమవుతోందని వ్యాపారులు చెబుతున్నారు. మరికొద్ది రోజులు ధరలు ఇలాగే నిలకడగా ఉండే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
శుక్రవారం | డిసెంబర్ 13, 2024 | www.navatelangana.com

అధికారులకు క్వార్టర్స్ కేటాయింపుకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-నస్పూర్



శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న అధికారులకు జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ కమిటీ సభ్యులైన ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, డీజీఎం పర్సనల్ పి అరవింద రావు, డీజీఎం సివిల్ ఆనంద్ కుమార్, ఎస్టేట్స్ ఆఫీసర్ మహేష్, డీవైపీఎం దేవేందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ అరుంధతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్‌లో 29 క్వాటర్లకు గాను 13 క్వాటర్లను అధికారులు తీసుకోవడం జరిగింది.

పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సమావేశం

నవతెలంగాణ-కాసిపేట



మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 2వ సాధారణ ఎన్నికలు 2024 భాగంగా గురువారం గ్రామపంచాయతీల వారీగా డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితా అభ్యంతరాలపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, ఎంపీఓ షేక్ సఫ్దర్ అలీ, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ తిడుపతి, ఆయా పార్టీల నాయకులు రత్నం ప్రదీప్, సూరం సంపత్ కుమార్, నాయకులు రాంటింకి వాసుదేవ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొప్పు సుమన్
- జై భీమ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానం



నవతెలంగాణ-లక్సెట్టిపేట

మండలంలోని యువజనుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని అల్ ఇండియా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షు బొప్పు సుమన్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయిన సందర్భంగా ఆయనను జై భీమ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల ఎమ్మెల్యే పీఎస్ఆర్‌తో సహా తనను ఎన్నుకొన్నందుకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందెల సురేష్, జై భీమ్ సైనిక్ దల్ మండల అధ్యక్షుడు అలుగునూరి నరేష్, జై భీమ్ యుత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కోడి సుధాకర్, ప్రధాన కార్యదర్శి కోడి అజయ్, బొల్లం వంశీ, గుమ్మడి దినకర్, కోడి అశోక్, సూర జానీ, తీగల రాకేశ్, కోడి విలాస్, కోడి శ్రవణ్, జంగిలి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎస్‌బీఐ పేరుతో వచ్చే ఫేక్ మెసేజ్‌ను నమ్మొద్దు

నవతెలంగాణ-జన్నారం

ఎస్‌బీఐ పేరుతో వచ్చే ఫేక్ మెసేజ్‌లను ప్రజలు నమ్మొద్దని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జన్నారం శాఖ మేనేజర్ మహేశ్ సూచించారు. ఎస్‌బీఐ రివార్డుల పేరుతో స్థానిక గ్రూపుల్లో ఏపీకే వస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ ఏపీకేను తెరవడం వల్ల ఫోన్ నుంచి విలువైన సమాచారం హ్యాక్ అయ్యే ప్రమాదం ఉందన్నారు. అలాంటి లింకులు ఎవరూ తెరవ వద్దని, పూర్తి సమాచారం కోసం తమను సంప్రదించాలని కోరారు. ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెసేజ్‌లు ఓటీపీలు ఎవరికి చెప్పకూడదన్నారు.

కాపువాడలో ఫైలేరియా సర్వే

నవతెలంగాణ-తాండూర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరు టీమ్‌లుగా విభజించి తాండూర్ గ్రామంలోని కాపువాడ ఎన్టీఆర్ కాలనీలో బోదకాలు వ్యాధి నిర్మూలనకు బుధవారం రాత్రి ఫైలేరియా సర్వే చేసి 306 రక్త నమూనాలను సేకరించినట్లు వైద్యాధికారి ఝూన్సీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదివ్య, సూపర్‌వైజర్‌లు తారా బాయి, రమాదేవి, దవులత్, హకీమ్ పాల్గొన్నారు.

జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన హెచ్ఎంఎస్ నాయకులు



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ జీఎం సూర్యనారాయణను హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ శ్రీరాంపూర్ కమిటీతో కలిసి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా కమిటీని, అన్ని గనుల పిట్ కార్యదర్శులను శ్రీరాంపూర్ జీఎంకు పరిచయం చేశారు. అదేవిధంగా శ్రీరాంపూర్‌లో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను జీఎం దృష్టికి తీసుకువెళ్లగా జీఎం వెంటనే స్పందించి తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ తిప్పారపు సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి అనిల్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి జీవశాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గురువారం ఎంఈఓ విజయ్ కుమార్ బహుమతుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పెట్టడం వల్ల వారిలో దాగి ఉన్న సృజనాత్మకత బయటకు వస్తుందన్నారు. ఈ టాలెంట్ టెస్టులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ నస్పూర్

ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం.. బొగ్గు లారీలపై పని చేస్తున్న మండ వైకుంఠం(70) బుధవారం రాత్రి ఆర్కే-7 గని సమీపంలో పనులు నిర్వహిస్తుండగా రామక్రిష్ణపూర్‌కు చెందిన రమేష్ ఇందారం గనికి వెళ్ళే క్రమంలో ద్విచక్ర వాహనంతో వైకుంఠంను ఢీకొట్టాడు. అతన్ని మంచిర్యాల ప్రభుత్వ అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య విజయ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవీందర్

నవతెలంగాణ-తాండూర్

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక గాంధీ వనం వద్ద నిర్వహించిన సమావేశంలో ఎన్నికయ్యారు. తనపై నమ్మకంతో పదవిని అప్పగించిన సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య

నవతెలంగాణ-కాసిపేట



విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య సూచించారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను, తెలంగాణ మోడల్ స్కూల్‌తో పాటు మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో టీచర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ విధుల్లో ఉండగా, టీచర్స్‌లో నలుగురు విధుల్లో ఉండగా మిగితా వారు సమ్మెలో ఉన్నట్లు సిబ్బంది డీఈఓకు తెలిపారు. లీవ్‌లో ఉంటే తప్పకుండా లీవ్ లెటర్ ఉండాలని, లేదంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దింతో పాటు కస్తూర్బా పాఠశాలలో వంట నిర్వహణ గదులను, వంట సామాగ్రిని పరిశీలించారు. ఆహార నాణ్యతను తెలుసుకున్నారు. చెడిపోయిన పదార్ధాలు ఏవీ వాడకూడదని సిబ్బందికి సూచించారు. అనంతరం మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌ను తనిఖీ చేశారు. స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని తిని నాణ్యతను పరిశీలించారు. తప్పకుండా మెనూ ప్రకారం భోజనం అందించాలని, నాణ్యత పాటించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం పాటిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డీఈఓ వెంట ఎంఈఓ ముక్తవరం వెంకటేశ్వర స్వామి ఉన్నారు.

కాసిపేట-2 ఇన్‌క్లైన్ గనిపై సమావేశం



నవతెలంగాణ-కాసిపేట

మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇన్‌క్లైన్ గనిపై గురువారం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వమించారు. కమిటీ సభ్యులు డీజీఎంలు వై వెంకటరమణ, ఆర్వీఎస్ఆర్కే ప్రసాద్, రాజన్న, డీవైపీఎం ఎండీ ఆసీఫ్ ఆధ్వర్యంలో మొదటి, రెండవ, మూడవ షిఫ్టలో ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, లక్ష్యాలను సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ, ఫైనాన్స్ విషయాలపై చర్చించారు. కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు, కంపెనీ ముందున్న సవాళ్లను, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి చేయాల్సిన పనులపై చర్చించారు. గని ఉద్యోగస్తులు కంపెనీకి సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని, నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం వలన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, తమ పనితనాన్ని మెరుగుపరచుకోవడం వలన లక్ష్య సాధన సులువు అవుతుందన్నారు. అనంతరం సింగరేణి సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి ఉత్పాదకతను పెంపొందించడానికి ఉద్యోగస్తుల నుండి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఉత్తమ సలహాలు చెప్పిన ఉద్యోగులకు మొదటి, రెండవ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సీఎంఓ ఏఐ అధ్యక్షుడు రమేష్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఏరియా వర్క్ షాప్ ఎస్ఈ కృష్ణారెడ్డి, ఎస్ఓ టూ జీఎం విజయ ప్రసాద్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ, పిట్ సెక్రటరీ శ్రీనివాస్, సంక్షేమాధికారి భార్గవ్ కార్మికులు పాల్గొన్నారు.

అడవులపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-జన్నారం



కార్బన్‌డయాక్సైడ్‌ను పొంది స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించే అడవులు మనిషి మనుగడకు దోహదం చేస్తాయని, అడవుల రక్షణపై అవగాహన ఉండాలని జన్నారం డిప్యూటి రేంజ్ అధికారి తిరుపతి పేర్కొన్నారు. గురువారం జన్నారం రేంజ్ పరిధిలో వివేకానంద పాఠశాల విద్యార్థులకు అడవులపై అవగహన కల్పించారు. ఈ సందర్భంగా బటర్‌ఫ్లై గార్డెన్, గ్రాస్‌ల్యాండ్, పార్కు, అధ్యాయన కేంద్రాలను పరిశీలించి, గేట్ నంబర్-1 నుంచి రెండు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి అడవులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అడవులను రక్షిస్తే భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందన్నారు. ప్రత ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. చెట్లు ఉండడం వల్లనే వాతావరణం సమతుల్యతగా ఉంటుందన్నారు. అడవులను, వన్యప్రాణుల రక్షణపై మీ ఇళ్లలో తెలియజేయాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే మొక్కలను విరివిగా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారి లాల్‌బాయి, ప్రిన్సిపల్ సతీశ్‌గౌడ్ పాల్గొన్నారు.

అవసరాల మేరకు ఇసుక తరలించాలి

- తహసీల్దార్ వనజారెడ్డి

నవతెలంగాణ-జైపూర్



మండల పరిధిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల అవసరం మేరకు ఇసుక తరలించుకోవాలని స్థానిక తహసీల్దార్ వనజారెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీధర్, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ విద్యాసాగర్, ఎంపీఓ శ్రీపతి బాపురావుతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో కాంట్రాక్టు, ట్రాక్టర్ యజమానులతో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలో డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్, ఎన్ఆర్ఈజీఎస్ పథకాల ద్వార చేపట్టిన పనులకు ఇసుక అవసరాలు తీర్చుకోవడం కోసం కలెక్టర్ ఆదేశాలను అనుసరించాలని తెలిపారు. సంబంధిత శాఖ ఏఈ సూచనల మేరకు ముందస్తుగా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని మండల కమిటీలో ఉన్నా తహసీల్దార్, ఎంపీడీఓ, ఎస్ఐ, మండల ఇంజనీర్లు ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ నిర్ణయంతో ఇసుక అవసరాలు తీర్చుకోవాలని సూచించారు. మండల కమిటీ ద్వార అనుమతి పొందిన మూడు రోజుల వ్యవధితో అవసరమైన ఇసుక తరలించుకోవాలని తెలిపారు. అభివృద్ధి పనుల సాకుతో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే సహించేది లేదని, అక్రమ రవాణాకు ఎవరు సహకరించరాదని హెచ్చరించారు.

విద్యార్థులు కరాటేలో రాణించాలి



నవతెలంగాణ-లక్సెట్టిపేట

మారుతున్న సామాజిక పరిస్థితుల్లో విద్యార్థులు కరాటేలో రాణించాలని డ్రాగన్ స్వార్డ్ కుంగ్‌ఫూ అకాడమీ గ్రాండ్ మాస్టర్ రాజమల్లు అన్నారు. గురువారం పట్టణంలోని గురు నానక్ ఫంక్షన్ హాల్లో వివిధ విభాగాల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో అమ్మాయిలు ఉద్యోగం లేదా వివిధ పనుల రీత్యా ఒంటరిగా వేరే ఊళ్ళల్లో ఉండి పనిచేయాల్సి వస్తుందని, అందుకే అమ్మాయిలకు పోకిరీల నుండి మార్షల్ ఆర్ట్స్ మాత్రమే రక్షణగా ఉండి, కాపాడుతుందన్నారు. అనంతరం వివిధ భాగాల్లో మెడల్స్ వచ్చిన విద్యార్థులను అయన అభినందించారు. రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో కటాస్ విభాగంలో డి రాజ్ కుమార్, డి శివకుమార్, జి అనిరుద్, డి రిషిత్ వర్మ, కె మాన్ విత్, పి ఆశ్రిత్, ఎండీ అనాస్, జి మణిదీప్, ఎస్ నిఖిల్, బి అశ్విత్‌లు గోల్డ్ మెడల్స్ సాధించారు. అదే విభాగంలో డి రిత్విక్ కుమార్ వెండి పతకం సాధించాడు. కాంశ్య పతకాలు సాధించిన వారిలో డి మేఘన, బి వరుణ్, ఎ సిరిలియశ్రీ, ఎ. వినలియశ్రీలు ఉన్నారు. ఫైటింగ్ విభాగంలో డి రాజ్ కుమార్, వెండి పతకం సాధించాడు. ఎ హర్షవర్ధన్, జి అనిరుద్ కాంస్య పతకాలను సాధించారు. వెపన్స్ భాగంలో ఎ హర్షవర్ధన్ బంగారు పతకం సాధించాడు.

స్నేహపూర్వక వాతావరణంలో ఆటల పోటీలు కొనసాగాలి

- భీమారం తహసీల్దార్ సదానందం



నవతెలంగాణ-జైపూర్

మండల స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ -2024 ఆటల పోటీలు స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగాలని భీమారం తహసీల్దార్ సదానందం సూచించారు. మండల ప్రత్యేక అధికారి కల్పన, ఎంపీడీఓ మదుసూధన్, ఎస్ఐ స్వేత, ఎంపీఓ సతీష్‌రెడ్డిలతో కలిసి గురువారం ఆటల పోటీలు ప్రారంభించారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న పోటీల ద్వార జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కోకో, కబడ్డి, అథ్లెటిక్స్‌తో పాటు వాలిబాల్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో 21 జట్లు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని క్రీడా ప్రతిభ కనబర్చిన వారితో జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆటల పోటీల ప్రారంభోత్సవంలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు చేకుర్తి సరోజన సత్యనారాయణరెడ్డితో పాటు స్థానిక వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ పాల్గొన్నారు.

సుందిళ్ల బ్యారేజ్ రోడ్డులో సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-జైపూర్

మండలంలోని కిష్టాపూర్ శివారులో గోదావరి నదిపై నిర్మించిన సుందిళ్ల (పార్వతి) బ్యారేజ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. బ్యారేజ్‌తో పాటు కిష్టాపూర్ జంక్షన్ రోడ్డు వద్ద 3 సీసీ కెమెరాలు గురువారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలం నుంచి సుందిళ్ల బ్యారేజ్ మీదుగా గోదావరిఖని వైపు రాకపోకలు కొనసాగించే వాహణాలపై నిఘా కొనసాగుతుందని తెలిపారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

నవతెలంగాణ-జన్నారం

రాఘవేంద్ర విద్యాసంస్థల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పొంగల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని వరద బాధితుల కాలనీలో దుప్పట్లు పంపిణీ చేశారు. మండల మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్ సూచనల మేరకు రాఘవేంద్ర విద్యా సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు నిరుపేదలైన వరద బాధితుల కాలనీలో నివాసముండే వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కరిమల కళాశాల ప్రిన్సిపల్ ఏ లక్ష్మణ్ పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి క్రీడా పోటీలు

నవతెలంగాణ-కాసిపేట

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గురువారం సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పలువురు అధికారులు, నాయకులు పరిచయం చేసుకున్నారు. అనంతరం పోటీలను నిర్వహించి క్రీడాకారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సాంబశివరావు, ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ భోజన్న, ఎంపీఓ షేక్ సఫ్దర్ అలీ, ఎంఈఓ ముక్తవరం వెంకటేశ్వర స్వామి, నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్, కాంప్లెక్స్ హెచ్ఎం సాంబమూర్తి పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా అట్కపురం రమేశ్

నవతెలంగాణ-కాసిపేట



తెలంగాణ ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని దేవాపూర్‌కు చెందిన ఆట్కపురం రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ్ భాస్కర్ జిల్లా అధ్యక్షుడిగా అట్కపురం రమేశ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తానని, నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడికి, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల స్థలం పరిశీలన

నవతెలంగాణ-కాసిపేట

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ స్థలాన్ని అధికారులు పరిశీలించారు. దీంతో పాటు ముత్యంపల్లిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ మునేందర్, ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, తహసీల్దార్ భోజన్న, ఎంపీఓ షేక్ సఫ్దర్ ఆలీ, కాంగ్రెస్ నాయకులు రత్నం ప్రదీప్, మైదం రమేష్, ముత్యాల రాజమౌళి, హౌసింగ్ ఏఈ ఆలీ పాల్గొన్నారు.

సబ్సీడీ వరి విత్తనాలు పంపిణీకి సిద్ధం

నవతెలంగాణ-జైపూర్

భీమారం మండల రైతుల సౌకర్యార్థం యాసంగి పంటలకు సంబంధంచి వరి సన్నరకం విత్తనాలు సబ్సిడీతో పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు స్థానిక వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ తెలిపారు. జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం ద్వార 50 శాతం సబ్సిడీతో కేఎన్ఎం-1638 సర్టిఫైడ్ సన్నరకం వరి విత్తనాలు అవసరమైన రైతులకు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ రకం వరి విత్తనం 125 రోజుల వ్యవధితో పంట చేతికి అందుతుందని తెలిపిన ఆయన 15 కిలోల విత్తనం బ్యాగు రూ.303 లతో రైతులకు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఆసక్తి గల రైతులు తమకు చెందిన పట్టాదార్ పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీలతో స్థానిక రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.

వైద్య రంగానికి పెద్దపీట

- యాసంగిలో ప్రతి ఎకరాకు గోదావరి జలాలు అందించే బాధ్యత నాదే : ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- లింగాలఘనపురంలో 108 అంబులెన్స్ ప్రారంభం



నవతెలంగాణ-లింగాలఘనపురం

పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. యాసంగిలో ప్రతి ఎకరాకి గోదావరి జలాలను అందించే బాధ్యత తనదేనని, దానికి సంబంధించిన పూడికతీత పనులు జరుగుతున్నాయని తెలిపారు. గురువారం జనగామ జిల్లా లింగాల ఘనపురంలోని పీహెచ్‌సీకి మంజూరైన నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అవసరమైనప్పుడు అంబులెన్స్ సేవలు వినియోగమవుతాయని తెలిపారు. నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిష్ణాతులైన వైద్యులను నియమించారని తెలిపారు. ప్రతి పీహెచ్‌సీలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రజలకు కావలసిన మందులు ప్రత్యేకించి మెయిల్, ఫిమేల్ వార్డులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడానికి త్వరలో వంద పడకల ఆస్పత్రిని నిర్మించబోతున్నట్టు చెప్పారు. ఆర్టీసీ ఆధీనంలో ఉన్న నాలుగు ఎకరాల భూమిని ఆస్పత్రికి కేటాయించాలని సీఎంను కోరగా మంజూరు చేసినట్టు తెలిపారు. వంద పడకల ఆస్పత్రి అందుబాటులోకి వస్తే నియోజకవర్గంలోని పేద ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మొత్తం తొమ్మిది ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని త్వరలో మరో మూడు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, మార్కెట్ వైస్ చైర్మెన్ గుడి వంశీధర్ రెడ్డి, జీడికల్ దేవస్థానం చైర్మెన్ మూర్తి, డైరెక్టర్ శ్రీలత రాజారవీందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జిల్లా వైద్య అధికారులు, తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ జలంధర్ రెడ్డి, ఎంపీఓ రాఘురామకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హిమాయత్‌సాగర్ చెరువు కబ్జాలపై హైడ్రా ఫోకస్

- చెరువులోని ఫంక్షన్ హాల్‌ను పరిశీలించిన కమిషనర్ రంగనాథ్



నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లాలోని జంట జలాశయమైన హిమాయత్‌సాగర్ చెరువుపై హైడ్రా ఫోకస్ పెట్టింది. గురువారం హిమాయత్‌సాగర్ చెరువు ప్రాంతాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. హిమాయత్ సాగర్ చెరువు స్థలంలో ఓ వ్యక్తి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేశారు. శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ గ్రామ పరిధిలోని హిమాయత్‌సాగర్ చెరువు స్థలంలో అక్రమంగా మట్టి పోసి పార్కింగ్ ఏర్పాటు చేశారు. ఈ విషయాలపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దాంతో హైడ్రా కమిషనర్ కబ్జాకు గురైన స్థలంతోపాటు ఫంక్షన్‌హాల్ నిర్మించిన స్థలాన్ని పరిశీలించారు. వీటిపై పూర్తి నివేదిక అందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో గండిపేట్, శంషాబాద్ మండలాల రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

22న 'కాకతీ కదన భేరి'

- పోస్టర్ ఆవిష్కరించిన సీపీఎస్ యూనియన్ : రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు స్థితప్రజ్ఞ, కల్వల్ శ్రీకాంత్



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 22న వరంగల్‌లో జరగనున్న 'కాకతీ కదన భేరి' కార్యక్రమం పోస్టర్‌ను యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు స్థితప్రజ్ఞ, కల్వల్ శ్రీకాంత్.. రంగంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఆవిష్కరించారు. అనంతరం సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ.. 1 ఏప్రిల్ 2025 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ, ఉపాధ్యాయులతో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఈ ఏకీకృత పెన్షన్ విధానం.. కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చిందే తప్ప, ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జీవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమూర్తి, బుచ్చన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లికార్జున్, అఫ్జల్, కొండ శ్రీనివాస్, లక్ష్మమూర్తి, రవీందర్ రెడ్డి, దిల్షాన్, శివ కోటి, రాజేందర్, నర్సమ్మ, సరళ రాణి, అశ్విని, రాజు తదితరులు పాల్గొన్నారు.

లగచర్ల రైతులకు బేడీలు దుర్మార్గం

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తుందనడానికి ఉదహరణ ఇవాళ రైతుకు బేడీలు వేయడమేనని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. లగచర్ల రైతులను జైళ్లో పెట్టడమే కాకుండా గుండెనొప్పితో బాధపడుతున్న రైతును ఆస్పత్రికి బేడీలు వేసుకుని తీసుకెళ్లడం అన్యాయమని తెలిపారు. రైతులు ఏమైనా ఉగ్రవాదులా అని ప్రశ్నించారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రైతు రాజ్యం తెస్తామన్న రేవంత్ రెడ్డి.. ఇవాల్టి ఘటనతో రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు సీఎం రేవంత్ రెడ్డి నాటకం ఆడుతున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఖమ్మం జిల్లా రైతులకు బేడీలు వేసి జైలులో పెట్టిందనీ, ఆ ప్రభుత్వానికీ, కాంగ్రెస్ సర్కారుకు తేడా లేదని పేర్కొన్నారు. దీనిపై మానవ హక్కుల సంఘాలు స్పందించాలని కోరారు.

వికారాబాద్‌లో మాజీ మహిళా మంత్రుల అరెస్టు

ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థినుల పరామర్శకు వెళ్తుండగా అడ్డుకున్న పోలీసులు

- చంగముల్ పీఎస్‌కు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్
- పోలీస్ స్టేషన్‌లోకి మీడియాను అనుమతించని పోలీసులు
- నవాబుపేట పీఎస్‌కు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్
- అవసరమైతే మీడియాను కూడా అరెస్ట్ చేస్తారేమో..? : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- అరెస్టులకు భయపడేది లేదని స్పష్టీకరణ





నవతెలంగాణ-పూడూర్, వికారాబాద్ కలెక్టరేట్, తాండూర్

వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన గురుకుల బాలికల హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మహిళా మంత్రులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం గిరిజన హాస్టల్‌లో 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. వీరిని పరామర్శించడానికి గురువారం బీఆర్ఎస్ నేతలు వెళ్లగా.. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లిలో (హైదరాబాద్-తాండూర్ రహదారిపై) మర్రి చెన్నారెడ్డి విగ్రహం దగ్గర పోలీసులు అడ్డుకున్నారు. హాస్టల్ దగ్గరకు వెళ్లడానికి అనుమతి లేదని నిరాకరించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తమను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైటాయించారు. దాంతో పోలీసులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌ను అరెస్టు చేసి చంగముల్ పీఎస్‌కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మెతుకు ఆనంద్‌తోపాటు మరికొందరిని నవాబుపేట పీఎస్‌కు తరలించారు.

చంగముల్ పీఎస్ వద్ద హైడ్రామా..

అరెస్ట్ చేసిన సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్‌ను పూడూరు మండలం చంగముల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. వీరిని తీసుకొస్తున్నారన్న విషయం స్థానిక పోలీసులకు తెలియడంతో పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారందరినీ బయటకు పంపించి, పెద్ద ఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి గేట్లు మూసివేశారు. మాజీ మహిళా మంత్రులు పీఎస్‌కు రాగానే అక్కడున్న పత్రికా విలేకరులు ఫొటోలు తీస్తుండగా పోలీసులు మీడియాకు అనుమతి లేదంటూ అడ్డుకున్నారు. దాంతో విలేకరులు పోలీసులను నిలదీశారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టును కవర్ చేయాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పడంతో అక్కడే ఉన్న సబితా ఇంద్రారెడ్డి స్పందిస్తూ.. 'అవసరమైతే మీడియాను కూడా అరెస్టు చేస్తారేమో.. జాగ్రత్తగా ఉండండి' అని చెప్తూ పీఎస్ లోపలికి వెళ్లిపోయారు. కొద్దిసేపు పోలీస్ స్టేషన్‌లో వారిని కూర్చోబెట్టి వదిలేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు మాట్లాడుతూ.. తాము హాస్టల్ దగ్గరకు వెళ్తే మీ బండారం బయటపడుతుందని భయపడుతున్నారా.. అంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఈమధ్య గురుకులాల్లో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడం వెనక ప్రభుత్వ వైఫల్యం ఉందన్నారు. విద్యార్థినులకు హాస్టల్‌లోనే వైద్యం చేయడం ఏంటనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను ప్రశ్నించారు. కలెక్టర్ దీనికి సమాధానం చెప్పాలన్నారు. పిల్లల విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం తమకు లేదని తెలిపారు. ఫుడ్ పాయిజన్‌కు బీఆర్ఎస్ పార్టీ, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కారణం అంటూ నింద మోపడం సిగ్గుచేటన్నారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్తున్న మమ్మల్ని పోలీసులు అనవసరంగా అడ్డుకొని ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

తాండూర్ కోర్టులో బీఆర్ఎస్ లీగల్ సెల్ పిటిషన్

ఫుడ్ పాయిజన్ ఘటనకు కారణమైన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకులు తాండూరు న్యాయస్థానాన్ని కోరారు. ఈ ఘటనపై లీగల్ సెల్ నాయకులు కె.గోపాల్, నరుకుల నరేందర్‌గౌడ్ తాండూర్ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాధలను న్యాయమూర్తికి వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్యం అందించాలని పిటిషన్‌లో కోరినట్టు న్యాయవాదులు తెలిపారు.

తప్పులను కప్పిపుచ్చుకోవడానికే రాష్ట్రం అప్పుల పాలైందని కాంగ్రెస్ ప్రచారం

ఆర్‌బిఐ రిపోర్టు సీఎం రేవంత్‌కు చెంపపెట్టు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు



నవతెలంగాణ-సిద్దిపేట

తాము ఇచ్చిన హామీలను అమలు చేయలేక, రాష్ట్రం అప్పుల పాలైందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తున్నదని, తెలంగాణ దివాళా తీసిన రాష్ట్రం కాదని, దివ్యంగా వెలుగుతున్న రాష్ట్రమని ఆర్‌బీఐ రిపోర్టు తేల్చి చెప్పిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురువారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అబద్దాల పునాదులపై ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అవే అబద్ధాలను ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నదన్నారు. నిజాన్ని అబద్ధంగా మార్చేందుకు కాంగ్రెస్ గ్లోబల్స్ ప్రచారం చేసిందన్నారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదికతో పదేండ్ల తెలంగాణ అభివృద్ధి, ఆర్థిక వృద్ధిపై కాంగ్రెస్ మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నది దుష్ప్రచారమేనని తేలిపోయిందన్నారు. కేసీఆర్ సంపదను సృష్టించి పేదలకు పంచారన్నారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ ప్రతి రంగాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించారని ఆర్బీఐ విడుదల చేసిన హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్-2024 నివేదికలోని గణాంకాలు కండ్లకు కట్టినట్టు చెప్తున్నాయని తెలిపారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో జీఎస్డీపీ, తలసరి ఆదాయం, విద్యుత్తు, సాగు విస్తీర్ణం, వ్యవసాయం, అటవీ విస్తీర్ణం, మూలధన వ్యయం, ఉపాధి అవకాశాలు ఇలా అన్నింటా తెలంగాణ రికార్డు సృష్టించిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తెలంగాణ అప్పుల కుప్ప అని రాష్ట్ర పరపతిని, పరువును దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ మొత్తం అప్పులు రూ. 7 లక్షల కోట్లకు చేరాయన్న రేవంత్ ప్రభుత్వ ప్రకటన వాస్తవదూరమని రుజువైందన్నారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ. 72,658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,22,499.20 కోట్లకు చేరినట్టు ఆర్బీఐ వెల్లడించిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిమే ఈ అప్పు చేసినట్టు తెలిపారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రం పరిస్థితి ఎట్లా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ఆర్బీఐ కళ్ళు తెరిపించేలా చెప్పిందన్నారు.

దేవాలయాలను కట్టడానికి రూ. 2,800 కోట్లు, రైతు బంధుకు రూ. 72,972 కోట్లు, రైతు బీమా రూ. 6,800 కోట్లు, రైతు రుణమాఫీ రూ. 29 వేల కోట్లు, ఉచిత కరెంట్‌కు రూ. 61వేల కోట్లు, గొర్రెల పంపిణీకి రూ. 5 వేల కోట్లు, ఆసరా పింఛన్లకు రూ. 61 వేల కోట్లు కేటాయించినట్టు చెప్పారు. అలాగే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం, పటిష్టమైన భద్రత కోసం కమాండ్ కంట్రోల్ సెంటర్, జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ, కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, వెయ్యికి పైగా గురుకులాలు బీఆర్ఎస్ పాలనలోనే ఏర్పడ్డాయన్నారు. ఇకనైనా కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్రంపై దుష్ప్రచారాలు మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయకులు రాజనర్సు, సంపత్ రెడ్డి, మోయిజ్, గుండు భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమగ్ర శిక్షా ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు ఉంటుందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. గురువారం ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకూ పేస్కేల్ వర్తింపజేయాలనీ, ఆరోగ్యబీమా రూ.10 లక్షల సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. రిటైరైన ఉద్యోగులకు రూ.25 లక్షలు బెనిఫిట్స్ కింద ఇవ్వాలనీ, ప్రభుత్వ విద్యా శాఖ నియామకాల్లో వారికి వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీటీఐలకు 12 నెలల వేతనం ఇవ్వాలని కోరారు. సమగ్ర శిక్షా ఉద్యోగులతో గత ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి సర్కారు అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఇప్పటి వరకూ వారి సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమని పేర్కొన్నారు. సమస్య జఠిలం కాక ముందే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. ఈ సమ్మెకు రాష్ట్రంలోని యావత్ కార్మికవర్గం అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

కొట్టినందుకు చింతిస్తున్నా..

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు ఆలోచించాలి. నా ఇంట్లోకి దూసుకొచ్చే వారు మీడియా వారా? ఇంకా వేరే ఎవరైనానా అనే విషయం నాకు తెలియదు. మీడియాను అడ్డు పెట్టుకుని నాపై దాడి చేయాలని ఎవరైనా అనుకోవచ్చు. చీకట్లో జరిగిన ఘర్షణ కావడంతో నేను కొట్టిన దెబ్బ అతడికి తగిలింది. ఆ మీడియా ప్రతినిధి తనకు తమ్ముడిలాంటి వాడు. అతని కుటుంబ సభ్యుల గురించి నేను చాలా ఆలోచించాను. కానీ నా బాధ గురించి ఎవరూ ఆలోచించలేదు. నేను సినిమాల్లో నటిస్తాను తప్ప నిజ జీవితంలో నటించను. ఎప్పుడూ నీతిగా, ధర్మంగా, నిజాయితీగా బతకాలి అన్నదే నా ఆలోచన. గేటు బయట నేను మీడియా వారిపై అసభ్యంగా ప్రవర్తించి ఉంటే, కొట్టి ఉంటే కచ్చితంగా నాపై 50 లేదా 100 కేసులు పెట్టుకోవచ్చు. లేకపోతే నేనే వెళ్లి పోలీసులకు లొంగిపోయేవాడిని. కానీ జర్నలిస్టులు నా కాంపౌండ్‌లోకి వచ్చి నా ప్రశాంతతను చెడగొట్టారు. మేము ప్రస్తుతం ఉన్న విషయాల గురించి కుర్చుని మాట్లాడుకుంటాం. ఏదో ఒక రోజు మా మధ్య ఉన్న విభేదాలు అన్నీ తొలగిపోతాయని నమ్మకంగా ఉన్నాను. జర్నలిస్ట్‌ను కొట్టడం తప్పే అయినా నేను ఆ పని ఏ పరిస్థితుల్లో చేశానో కాస్త అర్థం చేసుకోండి. మీడియా ప్రతినిధిని కొట్టినందుకు చింతిస్తున్నాను. నేను కొట్టింది వాస్తవమే, అప్పుడున్న పరిస్థితుల గురించి అంతా ఆలోచించాలి.మీ ఇంట్లో ఎవరైనా దూరితే... మీ ఏకాగ్రతను భగ్నం చేస్తే అంగీకరిస్తారా? న్యాయాధిపతులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, వ్యాపారస్తులు, మీడియా ప్రతినిధులు దీనిపై ఆలోచించాలి. మీకు టీవీలు ఉన్నాయి.. మాకు టీవీలు (చానళ్లు) లేవు.. రేపు నేను కూడా టీవీ పెట్టొచ్చు.. అది కాదు గొప్ప.. కానీ మీడియా ప్రతినిధి మనసును గాయపర్చినందుకు చింతిస్తున్నాను. పోలీసులు అంటే నాకు ఇష్టం. మా విశ్వవిద్యాలయం నుంచి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యారు. వారికి మా విద్యాసంస్థల నుంచి న్యాయం, ధర్మం నేర్పించాను. మా విద్యాసంస్థల నుంచి వెళ్లి ఉద్యోగం చేస్తున్న వారు న్యాయంగా ఉన్నారు కానీ ఇక్కడ మాత్రం పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. నేను చేసింది న్యాయమా? అన్యాయమా? ప్రజలే ఆలోచించాలి. నేను ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాను. కానీ అన్నీ మరిచిపోయి నేను కొట్టిన విషయమే మాట్లాడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి మోహన్‌బాబుపై పహాడీషరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఆయనపై తొలుత బీఎన్ఎస్ 118(1) సెక్షన్ కింద కేసు నమోదైంది. తాజాగా లీగల్ ఒపీనియన్ తీసుకున్న పోలీసులు 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

డబ్బులు తీసుకున్నట్టు ఆరోపణలు బాధాకరం

శిల్పి, చిత్రకారుడు ఎంవీ రమణా రెడ్డి



నవతెలంగాణ-సిద్ధిపేట

నూతన తెలంగాణ తల్లి విగ్రహం నిర్మాణానికి ఈ నాటికీ ఒక్క రూపాయి కూడా అడ్వాన్స్ తీసుకోలేదని, ప్రభుత్వ కాంట్రాక్టు పనులకు అడ్వాన్స్‌లు కూడా ఉండవనే విషయం సిధారెడ్డికి తెలియదా అని, డబ్బులు తీసుకున్నట్టు ఆరోపణలు బాధాకరమని శిల్పి, చిత్రకారుడు ఎంవీ రమణా రెడ్డి అన్నారు. సిద్ధిపేటలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈ రకమైన ప్రెస్‌మీట్ పెట్టాల్సిరావడం చాలా బాధాకరమని, ఆత్మగౌరవంతో బతికే కళాకారునిగా, కళనే నమ్ముకొని, కళకోసం పరితపించి, ఈ ప్రాంత గౌరవాన్ని, ఖ్యాతిని ప్రపంచానికి చాటి, రాజకీయాలకు అతీతంగా తనవంతు పాత్ర పోషిస్తూ ముందుకు వెళ్తున్నానన్నారు. తెలంగాణ ఉద్యమంలో తనవంతు క్రియాశీలక పాత్ర పోషిస్తూ, ఎన్నో ఆర్ట్ క్యాంపులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినట్టు తెలిపారు. ఎన్నో పోస్టర్లు, డిజైన్లు, లోగోలు వేసానని, తొలి ఆర్ట్ క్యాంపు సిద్దిపేటలోనే మొదలైందని అన్నారు. చిన్ననాటి నుంచి తనను దగ్గరగా చూసి కూడా నందిని సిధారెడ్డి నూతన తెలంగాణ తల్లి రూపశిల్పులపై అభాండాలు మోపడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తాను ప్రభుత్వ సంస్థలకు చేసిన నాలుగైదు పనుల్లో నేటికీ బిల్లులు విడుదల కాలేదన్నారు. ఉన్నత పదవుల్లో ఉన్న వారు ఈ ప్రాంతానికి చెందిన నాయకులు ఏ ఒక్కరూ సహాయం చేయలేదని, పైగా కోట్లు తిన్నారనడం సిగ్గుచేటన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు తెలంగాణ తొలి శకటాన్ని (బోనాలు) డిజైన్ చేసిన దానికిగాను నేటికీ ఒక్క రూపాయి కూడా రాలేదని, గ్రామజ్యోతి లోగో డిజైన్‌కు నేటికీ ఒక్క రూపాయి కూడా రాలేదని, సిధారెడ్డి చైర్మన్‌గా వ్యవహరించిన తెలంగాణ సాహిత్య అకాడమీ లోగోకు కూడా ఒక పెద్దమనిషికి రూ.50వేలు ఇస్తేగాని బిల్లు రాలేదని తెలిపారు. తప్పుడు ప్రచారాలను మానుకోవాలని కోరారు. ఈ సమావేశంలో న్యాయవాదులు జనార్దన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మను కాంగ్రెస్ అవహేళన చేస్తోంది

- తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిన బతుకమ్మ పండుగను కాంగ్రెస్ అవహేళన చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ నేతలు సంజీవ్ నాయక్, పల్లయ్య కురువతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మపై కనీస అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు నోరుజారుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ చీరలు అడిగినందుకు పండుగేలేదనే విధంగా ఆ పార్టీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కించపరిచే మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు బతుకమ్మ ఆడుతూ ప్రచారం చేసి అధికారంలోకి వచ్చారనీ, నేడు అదే పండుగ పట్ల అనుచితంగా మాట్లాడడం వారికే చెల్లిందని విమర్శించారు. గద్దెనెక్కేందుకు అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్, నేడు వాటిని అమలు చేయలేక, సమస్యలు సృష్టిస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నోందని విమర్శించారు. స్వరాష్ట్ర ఉద్యమ స్ఫూర్తితో ఆవిష్కరించుకున్న తెలంగాణ తల్లిని మార్చి ద్రోహం చేశారని వ్యాఖ్యానించారు. హస్తం గుర్తు చూపెడుతున్న విగ్రహం తెలంగాణ తల్లి ఎలా అవుతుందని ప్రశ్నించారు. బతుకమ్మను కించపర్చిన కాంగ్రెస్ తెలంగాణ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

పిచ్చకుంట్ల పదాన్ని తొలగించాలి

- బీసీ కమిషన్‌కు వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తమ సామాజిక తరగతిలో ఉన్న కొన్ని పదాలను తొలగించాలని దొమ్మర, వంశరాజ్, తమ్మలి కుల సంఘాల ప్రతినిధులు రాష్ట్ర బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లోఆ చైర్మెన్‌ను ఆయా సంఘాల నేతలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దొమ్మర సామాజిక తరగతికి చెందిన వారు తమ కులం పేరును గడ వంశీగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. వంశరాజ్ కులం వారు తమ కులం పేరులో నుంచి పిచ్చగుంట్ల అనే పదాన్ని తొలగించాలని కోరారు.తమ్మలి కులం నుంచి నాన్ బ్రాహ్మిణ్, శూద్రా కుల పదాలను తొలగించాలని కోరారు. ఈ పదాలతో తాము సమాజంలో అనేక అవమానాలను ఎదుర్కొంటున్నామనిఆరే రాములు , మురళి కృష్ణ , వట పత్ర సాయి ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం స్వీకరించిన వారిలో కమిషన్ చైర్మెన్ నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్ , తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జి సతీష్ కుమార్, రిసెర్చ్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విధుల నుంచి తొలగింపు ఆలోచన విరమించాలి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆందోళన చేస్తున్న ఆశావర్కర్లను విధుల నుంచి తొలగించాలన్న ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకవేళ ప్రభుత్వం గనుక ఆశా వర్కర్లను విధుల నుంచి తొలగిస్తే మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ, తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆశావర్కర్లు కోరుతున్నారని తెలిపారు. అయితే ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లను విధుల నుంచి తొలగించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తమ వద్ద నిర్దిష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు.

చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి



నవతెలంగాణ-రాజేంద్రనగర్

వాతావరణం మార్పులకనుగుణంగా పంటలకు సోకే చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు డాక్టర్ జి.చిన్నారెడ్డి శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో 'రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్‌ప్లాంట్ పాథాలజీ అండ్ ఇన్నోవేటివ్ అప్రో చెస్ ఇన్ ప్లాంట్ డిసీజ్ మేనేజ్‌మెంట్' అంశంపై రెండు రోజులపాటు జరగనున్న జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. ఈ సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఫైటో పాథలాజికల్ సొసైటీ, దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ ఫాథాలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సదస్సులో చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన కృత్రిమ మేధ, మిషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలను సస్యరక్షణలో వినియోగించుకోవాలని సూచించారు. ఆహార, పోషణ, భద్రత కల్పించడంలోనూ వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ వంతు కృషి చేయాలన్నారు. ప్లాంట్ పాథాలజిస్టులే మొక్కల డాక్టర్లని కొనియాడారు.

కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. పంటకోత అనంతర నష్టాలను తగ్గించడంపై ప్లాంట్ పాథాలజీ శాస్త్రవేత్తలు దృష్టి నిలపాలని సూచించారు. మల్టీ డిసిప్లినరీ అప్రోచ్ ప్రస్తుత అవసరమని చెప్పారు. పర్యావరణ సమతుల్యతలు పాటించాలన్నారు. అలాగే తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ గోపాల్, గుంటూరులోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మి ప్రసంగించారు. ఈ రెండు రోజుల సదస్సు ముఖ్య ఉద్దేశాలను, చేపట్టనున్న ప్రధాన చర్చల గురించిన నివేదికను ఇండియన్ ఫైటో ప్లాంట్ ఫాథాలాజికల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ విద్యాసాగర్ వివరించారు. డాక్టర్ జి.రాజేష్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 150 మంది ప్లాంట్ పాథాలజీ విభాగం శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అడ్డంకులనే అవకాశాలుగా..



పెండ్లికాని తల్లి జీవితం ఈ సమాజంలో ఎలా ఉంటుందో ఊహించగలం. కానీ ఆమె మాత్రం అడ్డంకులనే తన అవకాశాలుగా మార్చుకుంది. జీవితాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళుతోంది. ఒకప్పుడు పూట గడవడం కోసం ఏడు కిలో మీటర్లు కొండలు, గుట్టలు ఎక్కి సాహసం చేసింది. ఇప్పుడు తనలాంటి మహిళలెందరికో ఆదర్శంగా నిలిచింది. ఆమే యాంగ్‌మిలా జిమిక్... ఓ ఆహార సంస్థను స్థాపించి తాను బతుకుతూ కొందరిని బతుకునిస్తున్న ఆమె స్ఫూర్తిదాయక పరిచయం...



మణిపూర్‌లోని ఉఖ్రుల్ జిల్లాలో పుట్టిన యాంగ్‌మిలా తన సొంత గ్రామమైన ఫారూంగ్ నుండి ఉఖ్రుల్ పట్టణానికి వెళ్లడానికి ప్రతిరోజూ ఉదయం 7 కి.మీ ట్రెక్కింగ్ చేసేది. అంతేనా బుట్ట నిండా కూరగాయలు నింపుకొని వీపుపై మోసుకెళ్లేది. వాటిని అమ్ముకుని అంత దూరం ట్రెక్కింగ్ చేసుకుంటూ ఇంటికి తిరిగి వచ్చేది. మధ్యాహ్న భోజనం పూర్తి చేసి కూరగాయల పుట్టతో మళ్లీ ట్రెక్కింగ్ మొదలుపెట్టేది. వాస్తవానికి ఈ నాగ మహిళ ఏరి కోరి ఎంచుకున్న జీవితం కాదు ఇది. పరిస్థితులు ఆమెతో కూరగాయలు అమ్మేలా చేశాయి. ఆమె 1991లో 21 ఏండ్ల వయసులో మగబిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కూరగాయలు అమ్మడం ప్రారంభించింది.



అయితే ఆమెకు వివాహం జరగలేదు.

మీద పడ్డ బాధ్యతలతో...

యాంక్‌మిలాకు తనను గర్భవతిని చేసిన వ్యక్తితో కలిసి జీవించడం ఇష్టం లేదు. అయితే తన కడుపున పుట్టిన బిడ్డను, ఆనారోగ్యంతో బాధపడుతున్న తండ్రిని చూసుకోవాల్సిన బాధ్యత మాత్రం ఆమెపై పడింది. మీదపడ్డ బాధ్యతలతో 2002 వరకు కష్టతరమైన ప్రయాణాలను కొనసాగించాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆమె జీవితలో కొన్ని మార్పులు వచ్చాయి. 'నేను మొదట సెకండ్ హాండ్ బట్టలు అమ్మడం ప్రారంభించాను. కొన్నేండ్ల తర్వాత జీవనోపాధి కోసం కోళ్ళ పెంపకం ప్రయత్నించాను. 2016లో ఓ ఎన్‌జీఓ ద్వారా శిక్షణ పొంది ఫుడ్ ప్రాసెసింగ్ వ్యాపారాన్ని ప్రారంభించాను. అప్పుడు నా జీవితంలో ఆర్థిక స్థిరత్వం ఏర్పడింది' అని ఆమె పంచుకుంది.

ఆహార ఉత్పత్తులతో...

ఐదు వందల రూపాయల పెట్టుబడితో స్టార్టప్‌ని ప్రారంభించిన ఆ ఒంటరి తల్లి మొదట్లో క్యాండీలపై దృష్టి పెట్టింది. జామకాయ, మామిడి, అడవి ఆలివ్, యాపిల్, అంజీర్, పీచు మొదలైన వాటిని ప్రాసెస్ చేసి వాటిని క్యాండీలుగా తయారు చేసేది. స్థానికులకు ఆమె ఉత్పత్తులు ఎంతో నచ్చాయి. దాంతో మంచి డిమాండ్ ఏర్పడింది. ఆ ఉత్సాహంతో ఆమె స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) నిర్వహించిన వర్క్‌షాప్‌కు హాజరయింది. మిర్చి, వెల్లుల్లి, పెరిల్లా గింజలు, చేదు వంకాయలు, వెదురు రెమ్మలు, నక్కలు వంటి ఇతర వస్తువులతో సేంద్రీయ ఊరగాయలను తయారు చేయడం ప్రారంభించింది. కెవికె వ్యవసాయ పరిశోధనలు చేసి, రైతులు వారి వ్యవసాయ పద్ధతులు, ఉత్పాదకతను మెరుగు పరుచుకునేందుకు సహకరిస్తుంది. ఇందు కోసం స్థానిక సంఘాలతో అనుసంధా నించబడిన వ్యవసాయ విజ్ఞాన కేంద్రాలు అవి. ఇవి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్‌లో భాగంగా పనిచేస్తాయి.

మాన్యువల్‌గానే జరుగుతుంది

'నేను నా స్టార్టప్‌కి షిరిన్ ప్రాడక్ట్స్' అని పేరు పెట్టాను. షిరిన్ అనేది తంగ్‌ఖుల్ నాగా పదం. అంటే 'ధనవంతులు, పేదలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందడానికి అవకాశం ఇవ్వబడుతుంది' అని అర్థం. గూస్బెర్రీ మిఠాయి దాని మొదటి ఉత్పత్తి' అని యాంగ్‌మిలా చెప్పారు. తన ఉత్పత్తుల తయారీ కోసం ఆమె తన గ్రామమైన ఉఖ్రుల్‌లోని వ్యూలాండ్‌లో ఒక వర్క్ షెడ్‌ను ఏర్పాటు చేసుకుంది. అక్కడ పని ఎక్కువ శాతం మాన్యువల్‌గానే జరుగుతుంది. అయితే కొన్ని ఇతర పనుల కోసం రేకు సీలర్, హాట్ ఎయిర్ గన్ లేదా బ్లోవర్, గ్రైండర్ వంటి యంత్రాలను కూడా ఉపయోగిస్తారు. ఆమెకు తన గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల రైతులు కూడా ఆమెకు తాజా కూరగాయలు, పండ్లను అందిస్తారు.

యువతకు ఉపాధినిస్తూ...

'ఆమె స్కూల్ డ్రాపౌట్. అంతేకాదు ఆమెతో పనిచేసే వారందరు కూడా స్కూల్ డ్రాపౌట్సే. వీరంతా ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశాలు చాలా తక్కువ. అందుకే ఆమె నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వాలని కోరుకుంటుంది. తద్వారా వారు తమ సొంత వ్యాపారాలను ప్రారంభించి జీవితంలో ఆర్థికంగా స్థిరపడేలా చేయగలుగుతున్నారు' అని స్థానిక యువజన నాయకుడైన మషంగ్మీ జింగ్‌ఖాయ్ ఆమె గురించి స్ఫూర్తిదాయకంగా చెబుతున్నారు.

మార్కెట్ విస్తరించింది

కొంతకాలం కిందట ఆమె స్టార్టప్ జర్మనీకి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ నుండి 1.2 లక్షల రూపాయల గ్రాంట్‌ను అందుకుంది. ఇది ఆర్‌బీఐ పరిధిలో ఉన్న రుణ వేదిక రంగ్ దే నుండి రెండు లక్షల రూపాయల రుణాన్ని కూడా తీసుకుంది. షిరిన్ ప్రాడక్ట్స్ ఈ రోజు నాగా హిల్స్‌లోనే కాకుండా మణిపూర్ రాజధాని ఇంఫాల్, అస్సాం, నాగాలాండ్, న్యూ ఢిల్లీలో కూడా మార్కెట్‌ను ఏర్పాటు చేసుకుంది. ఇది ఫేస్‌బుక్‌తో పాటు ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా తన ఉత్పత్తులను విక్రయిస్తుంది.

ఇంటింటికీ తిరిగి

'ప్రారంభంలో మేము కేవలం ఒక కార్మికుడితో ఇంటింటికి తిరిగి అమ్మకాలు చేసేవాళ్లం. నేను కూడా ఇంటికి తిరిగి అమ్ముకునేదాన్ని. అలాంటిది ఇప్పుడు నా దగ్గర ఆరుగురు పర్మినెంట్ కార్మికులతో పాటు మరో ఆరుగురు తాత్కాలిక కార్మికులు ఉన్నారు. వారందరూ నా దగ్గర శిక్షణ పొందిన యువకులే. యువతకు ఉపాధి కల్పించగలిగినప్పుడు నా సంతోషం మాటల్లో చెప్పలేనిది. అది నాకు చాలా సంతృప్తిని ఇస్తుంది' అని యాంగ్‌మిలా పంచుకుంది. ఆమె కొడుకు షాంగ్రీఫావో, ఫారెస్ట్రీలో ఎమ్మెస్సీ పూర్తి చేసి ఇప్పుడు తల్లి ప్రారంభించిన వ్యాపార వెంచర్‌లో సహాయం చేస్తున్నాడు.

మమ్మల్ని బతికించడం కోసం...

'ఒంటరి తల్లిగా ఆమె ఎలాంటి కష్టాలు అనుభవించి ఉంటుందో ఎవరైనా ఊహించవచ్చు. జీవనోపాధి కోసం 12 ఏండ్ల పాటు ఉఖ్రుల్‌కు రోజుకు రెండుసార్లు ట్రెక్కింగ్‌లు చేసేది. ఇదంతా మమ్మల్ని బతికించుకోవడం కోసమే" అని ఆమె కొడుకు చెబుతున్నాడు. ఆరేండ్ల వయసులో అతన్ని తాత నాగాలాండ్‌లోని దిమాపూర్‌కు తీసుకెళ్లాడు. 'ఇది మా తాత నిర్ణయం. అయితే నేను తన నుండి దూరంగా వెళ్తున్నందుకు మా అమ్మ చాలా బాధగా ఉంది. కానీ ఆమె నా భవిష్యత్తు, విద్య గురించి కూడా ఆందోళన చెందింది. అందుకే నన్ను పంపించింది' అని షాంగ్రీఫావో తన కష్ట సమయాలను గుర్తు చేసుకుంటూ చెప్పాడు.

దమ్మున్న స్త్రీ ఆమె

సుమారు 10 ఏండ్ల కిందట మింగ్‌మిలా కొడుకు ఉఖ్రుల్‌కు తిరిగి వచ్చాడు. అప్పటి నుండి తన తల్లితో కలిసి జీవిస్తున్నాడు. 'నేను నా తల్లిని చూసి గర్వపడుతున్నాను. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి భయపడని దమ్మున్న స్త్రీ ఆమె' అని ఆమె కొడుకు పంచుకుంటున్నాడు. తన కృషికి గుర్తుగా యాంగ్‌మిలా విజయ లక్ష్మి దాస్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవార్డుతో పాటు అస్సాం మహిళా పారిశ్రామికవేత్తల అవార్డు కూడా అందుకున్నారు. ఆమె వ్యవస్థాపక స్ఫూర్తికి, గ్రామీణ మణిపూర్‌లో ప్రభావాన్ని సృష్టించినందుకు ఆమెకు ఎన్నో గౌరవాలు లభించాయి. అంతేకాదు ఆహార భద్రత, పరిశుభ్రత గురించి ప్రసంగాలు చేసేందుకు స్థానిక ప్రభుత్వ అధికారులు ఆమెను ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా ఆమెను ఆహ్వానిస్తుంటారు. ■

జమిలీకి క్యాబినెట్ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

కూడా సంప్రదించేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్టు తెలుస్తోంది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' ప్రణాళికతో ముందుకెళ్తున్న ప్రభుత్వం లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఉన్నతస్థాయి కమిటీ చేసిన సిఫారసులకు సెప్టెంబరులోనే కేంద్ర మంత్రి వర్గం ఆమోదించింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటీ దేశవ్యాప్తంగా అభిప్రాయాలను సేకరించిన తరువాత 11 సిఫారసులు చేసింది. కాగా జమిలీ రాజ్యాంగ విరుద్ధమని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

కమిటీ చేసిన 11 సిఫార్సులు

1. ప్రతి సంవత్సరం తరచూ ఎన్నికలు నిర్వహించడం ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ, సమాజంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ భారాన్ని తగ్గించడానికి ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలి.
2. మొదటి దశలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఖరారు చేస్తారు. అనంతరం, 100 రోజుల్లోపు మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.
3. సార్వత్రిక ఎన్నికల తరువాత లోక్‌సభ సమావేశమయ్యే తేదీని 'నిర్ణీత తేదీ'గా ప్రకటిస్తూ రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేయవచ్చు.
4. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు అనుగుణంగా కొత్తగా ఏర్పడే రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి తగ్గుతుంది.
5. ఈ సంస్కరణలను పర్యవేక్షించడానికి, విజయవంతంగా అమలు చేసేలా చూడటానికి ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ సిఫారసు చేస్తుంది.
6. పంచాయతీలు, మున్సిపాలిటీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా ఆర్టికల్ 324ఏ సవరణను ప్రవేశపెట్టాలని, అన్ని ఎన్నికలకు ఏకీకృత ఓటరు జాబితా, ఫొటో ఐడీ కార్డును రూపొందించేందుకు ఆర్టికల్ 325కు సవరణ చేయాలని కమిటీ ప్రతిపాదించింది.
7. ఒకవేళ హంగ్ ఏర్పడితే లేదా అవిశ్వాస తీర్మానం ఏర్పడితే కొత్తగా ఎన్నికలు జరుగుతాయి. కానీ కొత్తగా ఎన్నికైన సభ కాలపరిమితి వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది.
8. తొలిదశలో లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. రాష్ట్రంలో, లోక్‌సభ ఎన్నికలకు వంద రోజుల్లోనే రెండో దశలో మున్సిపల్, పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి.
9. హంగ్ సభ లేదా అవిశ్వాస తీర్మానం విషయంలో కొత్తగా ఎన్నికలు నిర్వహిస్తారు. కొత్తగా ఎన్నికైన లోక్‌సభ ఐదేండ్లు కొనసాగదు. గతంలో ఏర్పడిన సభకు సంబంధించి మిగిలిన పదవీకాలాన్ని మాత్రమే కొనసాగిస్తుంది.
10. సమర్థవంతమైన ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీవీప్యాట్ వంటి నిత్యావసర పరికరాల కొనుగోలుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఎన్నికల కమిషన్‌కు సూచించారు.
11. అన్ని ఎన్నికలకు ఏకీకృత ఓటరు జాబితా, ఓటరు ఐడి కార్డు వ్యవస్థను కమిటీ ప్రతిపాదిస్తుంది, దీనికి రాష్ట్రాల ఆమోదానికి లోబడి రాజ్యాంగ సవరణ అవసరం.

సీఎం క్రూర మనస్తత్వానికి నిదర్శనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లగచర్ల గిరిజన రైతులకు బేడీలేయటం అమానవీయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సీఎం రేవంత్ క్రూర మనస్తత్వానికి నిదర్శమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని నందినగర్‌లోగల తన నివాసం వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జైల్లో ఉన్న హీర్యా నాయక్‌కు బుధవారం గుండెపోటొస్తే వైద్యాన్ని అందించకుండా ప్రభుత్వం అలసత్వాన్ని ప్రదర్శించిందని వాపోయారు. ఆ విషయాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు చెప్పకుండా, బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్తపడ్డారని విమర్శించారు. గురువారం ఉదయం ఆయనకు మరోసారి గుండెపోటు వస్తే సంగారెడ్డికి, ఆ తర్వాత తమ పార్టీ ఒత్తిడి మేరకు హైదరాబాద్‌కు తరలించారని తెలిపారు. ఈ ఘటనను సుమోటాగా స్వీకరించి, విచారణ చేపట్టాలని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని కేటీఆర్ ఈ సందర్భంగా కోరారు. ఈ అంశంలో జోక్యం చేసుకుని, తగిన విచారణకు ఆదేశించాలని రాష్ట్ర గవర్నర్‌కు ఆయన విజ్ఞప్తి చేశారు. జైల్లో ఉన్న రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా దెబ్బతిన్నదనీ, తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్‌రెడ్డి సైతం అనారోగ్యంతో బాధపడుతున్నారని వివరించారు.

ప్రార్థనా స్థలాలపై సర్వేలు ఆపండి

(మొదటిపేజీ తరువాయి)

వర్తిస్తాయి. ప్రార్థనా స్థలాల చట్టాన్ని సవాలు చేస్తూ దేశంలోని కనీసం పది కోర్టుల్లో వ్యాజ్యాలు పెండింగులో ఉన్నాయని కోర్టు దృష్టికి వచ్చింది. 1991వ సంవత్సరపు ప్రార్థనా స్థలాల చట్టం రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు రిట్ పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలో జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన త్రిసభ్య బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 'ఈ వ్యవహారాన్ని పరిశీలించాల్సి ఉంది. చట్టంలోని సెక్షన్ 3, సెక్షన్ 4ను పరిశీలించాలని మేము అంటుంటే ఇతర కోర్టులు ఎలా జోక్యం చేసుకుంటాయి? ఈ కేసు మా ఎదుట పెండింగులో ఉండగా, దానిని మేము పరిశీలిస్తున్న సమయంలో ఏ ఇతర కోర్టు అయినా దానిని చేపట్టడం సమంజసం, న్యాయసమ్మతం అవుతుందా?' అని ప్రధాన న్యాయమూర్తి ప్రశ్నించారు. చట్టం పరిధిని తాము పరిశీలిస్తున్నామని, ఈ దశలో సర్వే నిర్వహించడం సహా ఎలాంటి తుది ఆదేశాలు జారీ చేయరాదని ఆయన స్పష్టం చేశారు. తదుపరి విచారణ తేదీ వరకూ మధ్యంతర లేదా తుది ఆదేశాలు జారీ చేయవద్దని నిర్దేశించారు. కొన్ని సూత్రాలను నిర్దేశిస్తూ ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు అమలులో ఉన్నప్పుడు సివిల్ కోర్టులు సుప్రీంకోర్టుతో పోటీ పడకూడదని విచారణ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ విశ్వనాధన్ వ్యాఖ్యానించారు. కాగా వివిధ కోర్టుల్లో పెండింగులో ఉన్న 18 కేసుల విచారణ సుప్రీంకోర్టు ఆదేశాలతో నిలిచిపోతుంది. ఈ వ్యవహారంపై నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేంద్రం అభిప్రాయం తీసుకోకుండా ఎలాంటి నిర్ణయానికి రాలేమని తెలిపింది. 1947 ఆగస్ట్ 15వ తేదీ తర్వాత ప్రార్థనా స్థలాల మత స్వభావంలో మార్పులు చేయడాన్ని 1991వ సంవత్సరపు చట్టం నిషేధిస్తోంది. మొఘలుల పాలనలో అనేక హిందూ దేవాలయాలను ధ్వంసం చేసి మసీదులు నిర్మించారని హిందూత్వ వాదులు ఆరోపించారు. ఆయా ప్రదేశాలను తిరిగి హిందూ సంస్థలకు అప్పగించాలంటూ పలు కోర్టుల్లో వారు పిటిషన్లు దాఖలు చేశారు.

దేశాన్ని అమ్మనీయం

(మొదటిపేజీ తరువాయి)

జగదాంబికా పాల్ తెలిపారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ ఎంపీ కె.సి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎటువంటి నిబంధన లేకుండానే జీరో అవర్‌లో కేంద్ర మంత్రి పియూష్ గోయల్ జోక్యం చేసుకుని కాంగ్రెస్ నేతలను విమర్శించారని, వాటిని రికార్డుల్లో ఉంచారని గుర్తు చేశారు. కానీ ప్రతిపక్ష సభ్యురాలు నిబంధన ప్రకారమే మాట్లాడితే, ఆ వ్యాఖ్యలను తొలగిస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. పక్షపాత ధోరణి పనికి రాదని, అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించడం తగదని విమర్శించారు. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశికాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్‌తో కలిసి కాంగ్రెస్ పని చేస్తున్నదని అన్నారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు రాజ్యసభలోనూ ఇదే తంతు కొనసాగింది. అధికార, ప్రతిపక్షాల ఆందోళనల నడుమ సభ వాయిదా పడింది. తొలుత ప్రారంభమైన సభలో కేంద్ర మంత్రి, సభా నాయకుడు జేపీ నడ్డా మాట్లాడుతూ ప్రతిపక్షాలపై విమర్శలు చేశారు. సభకు తరచూ అంతరాయం ఏర్పడుతోందని, అందుకు ప్రతిపక్షమే కారణమని అన్నారు. నడ్డా మాట్లాడిన తరువాత ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మాట్లాడేందుకు ప్రయత్నించారు. కానీ అవకాశం ఇవ్వకుండా మధ్యాహ్నం 2 గంటలకు సభను వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సభలో కూడా గందరగోళం నెలకొనడంతో సభను శుక్రవారానికి వాయిదా వేశారు.

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రివిలేజ్ నోటీస్

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రతిపక్ష ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు తాము అనర్హులమన్న ఆయన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుకు వ్యతిరేకంగా ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చారు. ప్రతిపక్షాలకు చెందిన సుమారు 60 మంది ఎంపీలు సభా హక్కుల తీర్మానానికి మద్దతు తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులను విమర్శించారు. ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్‌పై ప్రతిపక్షాల విమర్శలను ఆయన వ్యతిరేకిం చారు. ఈ సందర్భంగా 'మీరు కుర్చీని గౌరవించలేకపోతే, ఈ సభలో సభ్యులుగా ఉండే హక్కు మీకు లేదు' అని ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి అన్నారు. దీనిపై టీఎంసీ ఎంపీ సాగరికా ఘోష్ స్పందించారు. ప్రతిపక్ష ఎంపీలు రాజ్యసభలో ఉండేందుకు అనర్హులన్న కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై ప్రివిలేజ్ మోషన్ నోటీసు ఇచ్చామన్నారు. ఈ తీర్మానంపై 60 మంది ప్రతిపక్ష ఎంపీలు సంతకం చేసినట్టు ఆమె తెలిపారు. మరోవైపు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సభను సజావుగా నడపడానికి కృషి చేయడం లేదని సాగరికా ఘోష్ విమర్శించారు. దీనికి బదులు ప్రతిపక్షాలను పదేపదే అవమానించడాన్ని ఆయన ఎంచుకున్నారని ఆరోపించారు. 'ప్రతిపక్ష సభ్యులను రిజిజు అవమానించారు. పార్లమెంటు లోపల, బయట వ్యక్తిగత పదాలు ఉపయోగించారు. ఆయన ఉన్నత పదవికి ఇది తగనిది. తన పదవిని ఆయన పూర్తిగా దుర్వినియోగం చేయడమే' అని ఆమె అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా 54 మంది జర్నలిస్టులు మృతి

(మొదటిపేజీ తరువాయి)

య్యాయని తెలిపింది. గాజాలో 16 మంది, లెబనాన్‌లో ఇద్దరు మృతి చెందినట్టు పేర్కొంది. పాలస్తీనా జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన దేశంగా, గత ఐదేండ్లలో (డిసెంబర్ 1 వరకు) ఇతర దేశాల కంటే ఎక్కువ మరణాల సంఖ్య నమోదైందని ఆర్‌ఎస్‌ఎఫ్ తన వార్షిక నివేదికలో పేర్కొంది. "జర్నలిస్టులపై ఇజ్రాయిల్ సైన్యం చేసిన యుద్ధ నేరాల"పై ఆ సంస్థ అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ (ఐసీసీ)లో నాలుగు ఫిర్యాదులను దాఖలు చేసింది. అక్టోబరు 2023లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి గాజాలో మొత్తం 145 మందికిపైగా జర్నలిస్టులు మరణించారని, వారిలో 35 మంది విధుల నిర్వహణలో మరణించారని ఆర్‌ఎస్‌ఎఫ్ తెలిపింది. 2024లో ప్రపంచవ్యాప్తంగా 104 మంది జర్నలిస్టులు మరణించారని, వారిలో సగానికిపైగా గాజాలో ఉన్నారని ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐ.ఎఫ్.జె) మంగళ వారం ప్రచురించిన ప్రత్యేక నివేదికలో పేర్కొంది. మృతులను లెక్కించడంలో ఉపయోగించే రెండు వేర్వేరు పద్ధతుల కారణంగా ఐ.ఎఫ్.జె, ఆర్‌ఎస్‌ఎఫ్ మధ్య గణాంకాలు విభిన్నంగా ఉంటాయి. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా జర్నలిస్టులకు హాని చేస్తుందనే నివేదికను ఖండిం చింది. అయితే సైనిక వైమానిక దాడుల్లో కొందరు మరణించారని అంగీకరించింది. ఆర్‌ఎస్‌ఎఫ్ గణాంకాల ప్రకారం, డిసెంబర్ 1 నాటికి ప్రపంచవ్యాప్తంగా 550 మంది జర్నలిస్టులు అరెస్టు చేశారు. గత ఏడాది 513 మందిని అరెస్టు చేశారు.

రైతుకు బేడీలు

(మొదటిపేజీ తరువాయి)

హీర్యా నాయక్‌కు ఈసీజీ, 2 డీ ఏకో పరీక్షలు చేశారు. గత నెల 11న వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్‌పై దాడి కేసులో రిమాండ్‌లో ఉన్న ఖైదీ హీర్యా నాయక్ గతంలోనే తనకి గుండె సమస్య ఉన్నట్టు వెల్లడించారు. మూడు నెలల కిందే ఇంటి వద్ద ఆస్పత్రికి వెళ్లగా స్టంట్ వేయాలని వైద్యులు చెప్పారని, తన ఆర్థిక పరిస్థితుల వల్ల సర్జరీ చేయించుకోలేదని తెలిపారు.

రైతుకు సంకెళ్లు సరికాదు : చింత ప్రభాకర్, సంగారెడ్డి ఎమ్మెల్యే

లగచర్ల రైతుకు గుండెపోటు వచ్చి చావు బతుకుల్లో ఉంటే సంకెళ్లు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లడం దారుణమని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంఘటన తెలవగానే ఆయన ఆస్పత్రికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన అంటే రైతులను జైల్లో పెట్టడం, సంకెళ్లు వేయడమా అని ప్రశ్నించారు.

అసెంబ్లీ సమావేశాల్లోనే వేతనాల పెంపు ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

రూ.5కు, గర్భిణీలు, బాలింతలకు రూ.2.40 పైసల నుంచి రూ.10కి పెంచి ఇవ్వాలన్నారు. డబుల్ సిలిండర్ అన్ని కేంద్రాలకు ఇవ్వాలని, 2017 నుంచి టీఏ, డీఏ, ఇంక్రిమెంట్, ఇన్‌చార్జి అలవెన్స్ బకాయిలు మొత్తం చెల్లించాలని కోరారు. అంగన్వాడీలకు నష్టం కలిగించే విధానాలను ప్రభుత్వం వేగంగా అమలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

కె.సునీత మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు సెలవులు నిర్ణయించి.. ప్రతి నెలా 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కోరారు. రెండో పీఆర్సీ ప్రకారం 5 శాతం ఐఆర్ వర్తింపజేస్తూ పేస్కేల్, కనీస వేతనాలు నిర్ణయించాలన్నారు.

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీల ప్రకారం అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్‌కు రూ.18వేలకు వేతనాలు వెంటనే పెంచాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారానికి 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె నిర్వహించినట్టు గుర్తు చేశారు. ఆ 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే, మంత్రి సీతక్క ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్‌ను టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష పెంచి.. పెన్షన్, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోను వెంటనే జారీ చేయాలన్నారు. మినీ నుంచి మెయిన్ అయిన 4000 మంది అంగన్వాడీ టీచర్లకు ఏడు నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు. ఈ ధర్నాలో యూనియన్ ఆఫీస్ బేరర్స్ జి.పద్మ, శారద, కోటీశ్వరి, ఎం.పద్మ, డి.సునీత, లలిత, రజిత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్మికుల సమస్యల్ని త్వరలో పరిష్కరిస్తాం

సీఐటీయూ యూనియన్ నేతలకు మంత్రి సీతక్క హామీ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని అంగన్‌వాడీ కార్మికుల సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తామని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) నేతలకు హామీనిచ్చారు. గురువారం ఇందిరాపార్కు ధర్నా అనంతరం యూనియన్ ప్రతినిధులతో మంత్రి సీతక్క, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి, ఐసీడీఎస్ అధికారులు చర్చలు జరిపారు. అందులో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.ఈశ్వర్‌రావు, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, ఆఫీస్‌బేరర్లు ఎం.పద్మ, శారద, కోటేశ్వరి, జి.పద్మ డి.సునీత, లలిత, రజిత, స్వర్ణ, బాబాయ్, శశికళ, ఏమేలమ్మ, సమ్మక్క, స్నేహ, తదితరులు పాల్గొన్నారు. 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీఐటీయూ నేతలు మంత్రికి అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ విరమణ ప్రయోజనాలు, అప్‌గ్రేడ్ అయిన మినీ అంగన్వాడి కేంద్రాల సిబ్బందిలకు జీతాల పెంపు, సకాలంలో జీతాలు వంటి అంశాలను పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం ప్రభుత్వ దృష్టిలో ఉందంటూ సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్కకు వారు ధన్యవాదాలు తెలిపారు.

రహదారుల అభివృద్ధికి సహకరించండి

(మొదటిపేజీ తరువాయి)

దేవాలయం, నల్లగొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వేలను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరి, కష్ణా నదులపై గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న పది చోట్లా పాంటూన్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని, నల్లగొండ జిల్లాల్లో ఎన్.హెచ్-65 పక్కన 67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ట్రాన్స్‌పోర్ట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రామసహాయం రఘురాంరెడ్డి, సురేశ్ షెట్కార్, మల్లు రవి, కడియం కావ్య, ఎం. అనిల్ కుమార్ యాదవ్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



ప్రాజెక్టుల పూర్తికి సహకరించండి
సింగరేణికి కోల్ బ్లాక్‌లు కేటాయించండి : కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి సీఎం వినతి

తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కేంద్రం మద్దతు ఇచ్చేందుకు కృషి చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్), హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2తో పాటు హైదరాబాద్, వరంగల్‌ల్లో సీవరేజీ, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ ప్లాన్, సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపు సహా పలు అంశాలపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. కిషన్‌రెడ్డిని గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రూ.1,63,559.31 కోట్ల విలువైన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం నుంచి కావాల్సిన చేయూతపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. ట్రిబుల్ ఆర్‌ను నిర్మిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ 2022లోనే ప్రకటించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగం భూ సేకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, త్రైపాక్షిక ఒప్పందం పూర్తయినా ఇప్పటి వరకు ఎన్‌హెచ్‌ఏఐ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగానికి ఇంకా అనుమతి ఇవ్వని విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌తో పాటు రేడియల్ రోడ్లు పూర్తయితే ఫార్మా పరిశ్రమలతో పాటు ఇండస్ట్రియల్ హబ్‌లు, లాజిస్టిక్ పార్క్‌, రిక్రియేషన్ పార్కులు వంటివి అభివద్ధి అవుతాయని సీఎం అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ రెండు వైపులా పూర్తికి ఈ రహదారికి సంబంధించి వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అనుమతులన్నీ ఇప్పించేందుకు కృషి చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.34,367.62 కోట్లు అని కేంద్ర మంత్రికి తెలిపారు. ఓఆర్‌ఆర్- ఆర్‌ఆర్‌ఆర్‌ల అనుసంధానానికి రేడియల్ రోడ్లు నిర్మించాలని సంకల్పించామని సీఎం తెలిపారు. పది గ్రీన్‌ఫీల్డ్ రోడ్లతో పాటు ఓఆర్‌ఆర్ అనుసంధానించే మెట్రో కారిడార్ రేడియల్ రోడ్లకు రూ.45 వేల కోట్లు వ్యయమవుతుందని కేంద్ర మంత్రికి వివరించారు.

మెట్రో ఫేజ్ 2లో భాగంగా నాగోల్ నుంచి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, రాయదుర్గం నుంచి కోకాపేట్ నియోపొలిస్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట, మియాపూర్-పటాన్‌చెరు, ఎల్బీ నగర్-హయత్ నగర్ మధ్య మొత్తం 76.4 కి.మీ నిర్మించనున్న మెట్రో రైలు నిర్మాణానికి రూ.24,269 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 50:50 వాటాతో మెట్రో ఫేజ్‌ను 2 చేపట్టేందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఇప్పటికే కోరిన విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. ఆ భూముల బదలాయింపుతో పాటు గాంధీ సరోవర్ నిర్మాణం, మూసీ సీవరేజీ ప్రాజెక్టులు, 11 హెరిటేజ్ వంతెనల నిర్మాణంతో పాటు ఇతర పనులకు రూ.14,100 కోట్లు వ్యయమవుతాయని అంచనా వేశామని, నిధుల మంజూరుతో పాటు అనుమతులకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు.

మూసీ పునరుజ్జీవంలో భాగంగా గోదావరి నీటిని మూసీకి తరలించేందుకు, గోదావరి నుంచి నగరానికి 15 టీఎంసీలను హైదరాబాద్ తాగునీటి అవసరాలకు తరలించేందుకు రూ.7,440 కోట్లతో ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. ఆ మొత్తం విడుదలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప 27 మున్సిపాలిటీల్లో 7,444 కి.మీ.మేర సీవరేజీ నెట్‌వర్క్ పనులకు రూ.17,212.69 కోట్లతో సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్ రూపొందించామని, అమత్ 2 లేదా ప్రత్యేక ప్రాజెక్టు కింద దానిని చేపట్టేందుకు సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అలాగే తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్‌లో అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ ప్లాన్‌ను రూపకల్పన చేశామని, రూ.4,170 కోట్ల వ్యయమయ్యే ఈ ప్లాన్‌ను అమత్ 2 లేదా ప్రత్యేక పథకం కింద చేపట్టాలని సీఎం కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సంస్థ అయిన సింగరేణి ప్రత్యక్షంగా 43 వేల మందికి, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పించడంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాలకు బొగ్గు సరఫరా చేస్తోందని కేంద్ర మంత్రికి దష్టికి సీఎం తీసుకెళ్లారు. దీర్ఘకాలం పాటు సింగరేణి సంస్థ మనుగడ కొనసాగించేందుకు గానూ గోదావరి లోయ పరిధిలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. సెమీకండక్టర్ల ప్రాజెక్టులకు హైదరాబాద్ అనువుగా ఉందని, నిపుణులైన కార్మికులు, మౌలిక వసతుల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను పరిగణనలోకి తీసుకొని తెలంగాణను సెమీకండక్టర్ మిషన్‌లో చేర్చాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులకు అనుమతులు, నిధుల విడుదలతో ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు.. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు సురేశ్ షెట్కార్, బలరాం నాయక్, రఘురాంరెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎం. అనిల్ కుమార్ యాదవ్, జి. వంశీకష్ణ, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.

కేంద్రీయ విద్యాలయాలు కేటాయించండి

- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి



తెలంగాణకు కేంద్రీయ విద్యాలయాలు కేటాయించాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఇటీవల రాష్ట్రానికి ఏడు నవోదయ విద్యాలయాలు కేటాయించినందుకు కేంద్రమంత్రికి సీఎం కతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో రాష్ట్రానికి ఒక్క కేంద్రీయ విద్యాలయం కూడా కేటాయించలేదని, కేంద్రీయ విద్యాలయాలతో పాటు నవోదయ పాఠశాలలు లేని జిల్లాలకు వాటిని కేటాయించాలని కేంద్ర మంత్రిని కోరారు. డీమ్డ్ యూనివర్సిటీల ప్రకటనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తప్పనిసరి అని, కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే డీమ్డ్ యూనివర్సిటీలను గుర్తిస్తున్నట్లు సీఎం కేంద్ర మంత్రి దష్టికి తీసుకెళ్లారు. డీమ్డ్ యూనివర్సిటీ గుర్తింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌ఓసీ తీసుకునేలా చూడాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

చదరంగ రారాజు గుకేశ్ దొమ్మరాజు

18 ఏండ్ల కుర్రాడు గుకేశ్ దొమ్మరాజు చదరంగంలో చరిత్ర సృష్టించాడు. 11 ఏండ్ల క్రితం భారత్ చేజారిన ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ కిరీటాన్ని తిరిగి స్వదేశానికి తీసుకొచ్చాడు. చెస్ మాంత్రికుడు, చైనా గ్రాండ్‌మాస్టర్ డింగ్ లిరెన్‌పై గుకేశ్ దొమ్మరాజు చారిత్రక విజయం సాధించాడు. 14 గేముల క్లాసికల్ చెస్ పోటీ అనంతరం 7.5-6.5తో డింగ్ లిరెన్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. ప్రపంచ చెస్ చరిత్రలో అత్యంత పిన్న వయసులో వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన రికార్డును నెలకొల్పాడు.

- 18 ఏండ్లకే వరల్డ్ చెస్ కిరీటం సొంతం
- డింగ్ లిరెన్‌పై గుకేశ్ చారిత్రక విజయం

ప్రపంచ చెస్ చాంపియన్ షిప్ 2025



సింగపూర్ : దొమ్మరాజు గుకేశ్ చదరంగం చరిత్రలో నిలిచియే విజయాన్ని సాధించాడు. గురువారం సింగపూర్‌లో జరిగిన ఫిడె ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ 14వ గేమ్‌లో డింగ్ లిరెన్‌పై గుకేశ్ దొమ్మరాజు అద్భుత విజయం సాధించాడు. ఆఖరు క్లాసికల్ గేమ్‌లో నల్ల పావులతో ఎత్తులు వేసిన గుకేశ్.. అద్భుత రీతిలో విజయాన్ని అందుకున్నాడు. 58 ఎత్తుల్లో ముగిసిన 14వ గేమ్.. 54వ ఎత్తు వరకు డ్రా దిశగా సాగింది. కానీ 55వ ఎత్తులో డింగ్ లిరెన్ వేసిన ఆర్‌ఎఫ్2 ఎత్తు గుకేశ్‌ను విజయానికి చేరువ చేసింది. ఆ తర్వాత డింగ్ లిరెన్‌ను కట్టి పడేసిన గుకేశ్.. మరో రెండు ఎత్తుల్లోనే ఆటను ముగించాడు. 14 గేముల్లో గుకేశ్ మూడింట విజయాలు సాధించగా, డింగ్ లిరెన్ రెండింట గెలుపొందాడు. మిగతా 9 గేములు డ్రాగా ముగిశాయి. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత భారత్ నుంచి ప్రపంచ చెస్ చాంపియన్‌గా అవతరించిన రెండో గ్రాండ్‌మాస్టర్‌గా గుకేశ్ దొమ్మరాజు నిలిచాడు.

గుకేశ్ అద్భుతం

18 ఏండ్ల గుకేశ్ దొమ్మరాజు ఫిడె క్యాండిడేట్స్ 2024 టోర్నమెంట్‌లో సైతం ఫేవరేట్ కాదు. అయినా, ప్రపంచ మేటి గ్రాండ్‌మాస్టర్స్‌ను ఓడించి క్యాండిడేట్స్ విజేతగా నిలిచాడు. ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లోనూ గుకేశ్ ఫేవరేట్ కాదు. డింగ్ లిరెన్ చదరంగంలో తిరుగులేని చక్రవర్తి. మాగ్నస్ కార్ల్‌సన్ తర్వాత డింగ్ లిరెన్ చెస్‌పై తన ఆధిపత్యాన్ని చెలాయించాడు. దీంతో సహజంగానే సింగపూర్‌లో డింగ్ లిరెన్ టైటిల్ నిలుపుకోవటం లాంఛనమే అనుకున్నారు. అందుకు తగినట్టుగానే తొలి గేమ్‌లోనే లిరెన్ విజయం సాధించాడు. గుకేశ్‌ను తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాడు. కానీ గుకేశ్ వెనక్కి తగ్గలేదు. మానసిక ఒత్తిడి నిపుణుడు ప్యాడీ అప్టన్ సహకారంతో గొప్పగా పుంజుకున్నాడు. 11వ గేమ్‌లో తెల్ల పావులతో గుకేశ్ నెగ్గగా.. 12వ గేమ్‌లో లిరెన్ ఎదురులేని విజయంతో పుంజుకున్నాడు. తెల్ల పావులతో 13వ గేమ్‌ను డ్రా చేసుకున్న గుకేశ్‌కు చివరి గేమ్‌లో అవకాశాలు లేవనే అనుకున్నారు. క్లాసికల్ గేమ్‌లో గుకేశ్ దిట్ట. 14వ గేమ్ సైతం డ్రాగా ముగిస్తే రేసు టై బ్రేకర్‌కు వెళ్తుంది. 14వ గేమ్ ఆరంభం నుంచి డ్రా దిశగా సాగింది. కానీ 55వ ఎత్తులో డింగ్ లిరెన్ ఊహించని పొరపాటు చేశాడు. దీంతో అప్పటివరకు నల్ల పావులతో డ్రాతో సరిపెట్టుకునేందుకు సిద్ధమవుతున్న గుకేశ్ అవకాశాన్ని అందిపుచ్చుకున్నాడు. మరో రెండు ఎత్తుల్లోనే ఆటను ముగించాడు. చివరి గేమ్‌లో అనుకోని విజయంతో 7.5-6.5తో డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్‌ను ఓడించాడు. ఫిడె ప్రపంచ చెస్ చాంపియన్‌గా అవతరించాడు.

ఆ రోజే అనుకున్నాను!

'2013లో చెన్నైలో విశ్వనాథన్ ఆనంద్, మాగ్నస్ కార్ల్‌సన్ చెస్ చాంపియన్‌షిప్ పోటీని ప్రత్యక్షంగా తిలకించాను. భారత్ నుంచి ప్రపంచ చెస్ టైటిల్ చేజారటం చూశాక.. ఎప్పటికైనా ఆ కిరీటాన్ని తిరిగి భారత్‌కు సాధించాలనే స్వప్నం నాలో బలంగా నాటుకుంది. సింగపూర్‌లో తొలి గేమ్‌లో నా పక్కన భారత జాతీయ జెండా ఉండటం గొప్ప గర్వంగా అనిపించింది. నా తల్లిదండ్రులు, నా టీమ్ ఈ విజయానికి బాటలు వేశారు. డింగ్ లిరెన్ గొప్ప చదరంగ మాంత్రికుడు. అతడు ఆ పొరపాటు చేస్తాడని ఊహించలేదు. ఒక్కసారి అతడు చేసిన పొరపాటు అర్థం చేసుకున్నాక నా భావోద్వేగాలు అదుపులో లేవు. ఎంతో సంతోష పడ్డాను. ప్రపంచ చెస్ చాంపియన్‌గా నిలువటం మాటల్లో చెప్పలేని అనుభూతి' అని గుకేశ్ దొమ్మరాజు అన్నాడు.

తెలుగు టైటాన్స్‌కు నిరాశ

27-33తో దబంగ్ ఢిల్లీ చేతిలో ఓటమి
ప్రొ కబడ్డీ లీగ్ సీజన్ 11



పుణె : ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ తొమ్మిదో పరాజయం చవిచూసింది. ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా సాగుతున్న తరుణంలో తెలుగు టైటాన్స్ వరుస పరాజయాలతో నిరాశపరిచింది. గురువారం పుణెలోని బాలెవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన పీకెఎల్ లీగ్ దశ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్‌పై 33-27తో దబంగ్ ఢిల్లీ మెరుపు విజయం సాధించింది. ప్రథమార్థంలో 17-13తో నాలుగు పాయింట్ల ముందంజలో నిలిచిన తెలుగు టైటాన్స్ ద్వితీయార్థంలో తేలిపోయింది. స్టార్ రెయిడర్ పవన్ సెహ్రావత్ గాయం నుంచి కోలుకుని రీ ఎంట్రీ ఇచ్చినా తెలుగు టైటాన్స్‌కు ఓటమి తప్పలేదు. విజయ్ మాలిక్ (10) మరో సూపర్ టెన్ ప్రదర్శనతో మెరువగా.. ఆశీష్ నర్వాల్ (8) రాణించాడు. కానీ పవన్ సెహ్రావత్ 3 పాయింట్లు మాత్రమే సాధించాడు. దబంగ్ ఢిల్లీ తరఫున నవీన్ కుమార్ (11 పాయింట్లు), ఆషు మాలిక్ (9 పాయింట్లు) రాణించారు. పీకెఎల్ 11వ సీజన్‌లో తెలుగు టైటాన్స్ 19 మ్యాచుల్లో 10 విజయాలతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి పడిపోయింది.

నవచిత్రం

సరికొత్త స్క్రీన్‌ప్లేతో 'ఫియర్'



హీరోయిన్ వేదిక లీడ్ రోల్‌లో నటించిన సినిమా 'ఫియర్'.
ఈ సినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్స్ డా.వంకి పెంచలయ్య, ఏఆర్ అభి నిర్మించారు. సుజాత రెడ్డి కో ప్రొడ్యూసర్.
సస్పెన్స్ థ్రిల్లర్ కథతో దర్శకురాలు డా. హరిత గోగినేని ఈ మూవీని రూపొందించారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో కనిపించనున్నారు. విడుదలకు ముందే ఈ సినిమా వివిధ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక ఫిలిం ఫెస్టివల్స్‌లో 70కి పైగా అవార్డులను గెల్చుకుని, కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది.
ఈ సినిమా ఈ నెల 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ ఏఆర్ అభి మాట్లాడుతూ, హీరోయిన్ వేదిక మా మూవీకి ఎంతో సపోర్ట్ చేశారు. నాలుగు భాషల్లో హీరోలతో టీజర్ రిలీజ్ చేయించారు. నా వైఫ్ హరిత స్క్రిప్ట్ మీద పూర్తి నమ్మకంతో మూవీ చేసింది. మా సినిమా టీజర్, పాటలు చూడండి. మీకు నచ్చితే థియేటర్స్‌కు వెళ్లి చూడండి. గురువారం నుంచి పెయిడ్ ప్రీమియర్స్ వేస్తున్నాం. మేము అనుకున్న దానికంటే చాలా ఎక్కువగా 70% బుకింగ్స్ ఉన్నాయి. చాలా హ్యాపీగా ఉంది' అని చెప్పారు. డైరెక్టర్ డా. హరిత గోగినేని మాట్లాడుతూ, 'ఇది స్క్రీన్ ప్లే ఓరియెంటెడ్ మూవీ. సరికొత్త స్క్రీన్ ప్లే ఉంది కాబట్టే 70 ఇంటర్నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. ఫీమేల్ డైరెక్టర్స్ మనకు చాలా తక్కువ. మీ ఇంట్లో అమ్మాయి తీసిన సినిమా అనుకుని ఈ సినిమాని చూసి ఆదరించండి' అని తెలిపారు.

యూత్‌ఫుల్ లవ్‌స్టోరీ


అనిల్ ఆర్యా, విహారికా చౌదరి

అనిల్ ఆర్యా, విహారికా చౌదరి హీరో, హీరోయిన్లుగా శ్రీ కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన మూవీ 'వారధి'. రాధాకృష్ణ ఆర్ట్స్ బ్యానర్ పై పెయ్యాల భారతి, ఎం.డి.యూనస్ నిర్మిస్తున్నారు.
తాజాగా ఈ మూవీ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెన్సర్ సభ్యులు ఈ సినిమాకు యు/ఎ సర్టిఫికెట్ జారీ చేసి, చిత్ర యూనిట్‌ను అభినందించారు.
ఈ సందర్భంగా దర్శకుడు శ్రీ కృష్ణ మాట్లాడుతూ, 'ఇదొక యూత్‌ఫుల్ లవ్‌స్టోరీ. ఈ కథలో లవ్, రొమాన్స్, థ్రిల్లర్ ఉండటంతో అందరిని ఆకట్టుకుంటుంది. ప్రేక్షకులందరికీ నచ్చే కథను అందిస్తున్నామనే నమ్మకం ఉంది. సాంకేతిక నిపుణుల కృషి, కథా కథనాల ప్రత్యేకత, నటీనటుల అభినయం చిత్రానికి ప్రధాన బలంగా నిలుస్తాయి. సరికొత్త కథనంతో కొత్త అనుభూతిని అందించే ప్రయత్నం చేశాం. ఈ సినిమా ఈ తరానికి స్పెషల్ ట్రీట్‌గా నిలవడం ఖాయం. ఈ చిత్రాన్ని త్వరలోనే విడుదల చేస్తాం' అని తెలిపారు.
ఈ చిత్రానికి సమర్పణ: వెబ్జీయార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, కథ - దర్శకత్వం: శ్రీ కృష్ణ, నిర్మాతలు: పెయ్యాల భారతి, ఎం.డి.యూనస్, రచయిత: నాగేంద్ర పలగాని, సినిమాటోగ్రఫీ: శక్తి .జె కె, సంగీత దర్శకుడు: షారుఖ్ షేక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: బి.ఎస్. చందు.


వెంకటేష్

ఫ్యాన్స్‌కి బర్త్‌డే సర్‌ప్రైజ్

వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. ఇది వారి సక్సెస్ ఫుల్ కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ప్రతిష్టాత్మకంగా దీన్ని నిర్మిస్తున్నారు.
నేడు (శుక్రవారం) వెంకటేష్ బర్త్ డే సందర్భంగా ఆయనకు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ మేకర్స్ మూవీ నుంచి స్పెషల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. వెంకటేష్ డైనమిక్, స్టైలిష్ అవతార్‌లో కనిపించిన ఈ బ్రాండ్ న్యూ పోస్టర్ అదిరిపోయిందంటూ ఆయన అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని చిత్రయూనిట్ తెలిపింది.
వెంకటేష్ బర్త్ డే సందర్భంగా 'సంక్రాంతికి వస్తున్నాం' సెకండ్ సింగిల్ ప్రోమోని అభిమానులకు కానుకగా చిత్ర బృందం ఇవ్వనుంది.
ఈ చిత్రం ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటీవలే రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ 'గోదారి గట్టు..' సాంగ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ ట్రైయాంగిల్ క్రైమ్ కథలో వెంకటేష్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. జనవరి 14న సంక్రాంతి కానుకగా ఈ సినిమా వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది.
ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, వీటీ గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఏ.ఎస్.ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి. ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి.వెంకట్.

ఇది నా విక్టరీ కాదు.. ఇండియా విక్టరీ : అల్లు అర్జున్


అల్లు అర్జున్

'నాపై ఇంత ప్రేమ చూపిస్తున్న భారతీయులందరికీ నా కృతజ్ఞతలు. గ్లోబల్‌గా ఉన్న సినీ ప్రేమికులందరూ ఇండియా సినిమాను ఇంతగా ఆదరిస్తున్నందుకు వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు. ఇది నా విక్టరీ కాదు. ఇండియా విక్టరీ' అని అల్లు అర్జున్ అన్నారు.
అల్లుఅర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందిన 'పుష్ప2 : ది రూల్' చిత్రం ఈనెల 5వ తేదీ విడుదలైంది. కేవలం 6 రోజుల్లోనే వెయ్యి కోట్ల రూపాయలకు పైగా కలెక్ట్ చేసి, దేశ సినిమా చరిత్రలోనే సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ నేపథ్యంలో గురువారం 'థ్యాంక్యూ ఇండియా'ని ఢిల్లీలో మేకర్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లుఅర్జున్ మాట్లాడుతూ, 'ఈ సినిమాను మరింత ప్రేమతో, అత్యధిక వసూళ్లతో ఆదరిస్తున్న హిందీ సినీ ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. ఈ సినిమా సక్సెస్‌కు ప్రధాన కారణం.. ఇండియన్ బాక్సాఫీస్‌ను రూల్ చేస్తున్న దర్శకుడు బండ్రెడ్డి సుకుమార్‌దే. ఆయన విజన్, ఆయన కష్టానికి ప్రతిఫలం ఈ చిత్రం. ఈ చిత్రం రూ.1000 కోట్లు కలెక్ట్ చేయడం, భవిష్యత్‌లో మరింత వసూళ్లు సాధించడం ఒక ఎత్తయితే, నెంబర్స్ అనేవి వాళ్ల ప్రేమకు నిదర్శనం. అయితే ఈ నెంబర్స్ టెంపరరీ. ఎందుకంటే భవిష్యత్‌లో మరో సూపర్‌హిట్ సినిమా ఈ నెంబర్స్‌ను క్రాస్ చేస్తుంది. కానీ ఆడియన్స్ ఇచ్చే లవ్ మాత్రం శాశ్వతం. వాళ్లు నా పై చూపిస్తున్న వైల్డ్ ప్రేమకు జీవితాంతం ఋణపడి ఉంటాను' అన్నారు.

డ్రింక్సు.. డ్రింక్సు.. డ్రింక్సు..


ధర్మ

ధర్మ, ఐశ్వర్య శర్మ జంటగా నటిస్తున్న సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ట్యాగ్ లైన్.
ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు.
కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు.
ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో గురువారం ఈ సినిమా నుంచి 'డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..' అంటూ సాగే లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'లక్ష్మీ వైన్సు, దుర్గ వైన్సు, సాయి బాబ వైన్సు, శ్రీనివాస వైన్సు, బాలాజీ వైన్సు, భార్గవి వైన్సు, శ్రీకృష్ణ వైన్సు, శివగణేశ వైన్సు, దేవుళ్లే చెబుతుంటే వెల్ కమ్సు, మీరెందుకు పెడతారు టోల్ గేట్సు, డ్రింక్సు, డ్రింక్సు, డ్రింక్సు..స్వర్గానికి మనకు లింక్సు..' అంటూ సాగే ఈ సాంగ్‌ను శ్రీ వసంత్ మంచి బీట్‌తో కంపోజ్ చేయగా, చంద్రబోస్ క్యాచీ లిరిక్స్ అందించారు. రాహుల్ సిప్లిగంజ్ ఎనర్జిటిక్‌గా పాడారు.

ఓ అసామాన్యుడి వీర విప్లవ కథ..


చింతపల్లి రామారావు

విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన 'విడుదల -1' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా ఇదే కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'విడుదల-2'. ఈనెల 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.
ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్న నిర్మాత, శ్రీ వేదాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు మాట్లాడుతూ, 'ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రంలోని పాటలకు, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. పరిపాలకుల అహంకారానికి అణచివేయబడిన సామాన్యుల నుంచి ఉద్భవించిన ఒక అసామాన్యుడి వీర విప్లవ గాథే ఈ సినిమా. ఇది తమిళ చిత్రం కాదు. తెలుగు రాష్ట్రాల్లోని సమస్యలు, ఇక్కడ జరిగిన సంఘటనలు ఆధారంగా తీసిన చిత్రమిది. నక్సలైట్ పెరుమాళ్ పాత్రలో విజయ్ సేతుపతి నటన, పాత్రలోని ఎమోషన్, ఆయన పండించిన విధానం అద్భుతం. ఏడు సార్లు నేషనల్ అవార్డు అందుకున్న వెట్రిమారన్ దర్శకత్వ ప్రతిభ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇక ఈ చిత్రానికి ఇళయరాజా ప్రళయం లాంటి సంగీతాన్ని అందించారు. ఫైట్ మాస్టర్ పీటర్ హెయిన్స్ ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని పోరాటాలు సమకూర్చారు. మంజు వారియర్ సహజ నటన ఈ చిత్రానికి ప్లస్ అవుతుంది. ఈనెల 20న తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని సాధిస్తుందనే నమ్మకం ఉంది' అని అన్నారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.